

22405
22405

209

75

22405
13-9.98




8-8

5/1

SELF ASSESSMENT REPORT

(Feb. 1981 - Jan. 1986)

శ్రీమతే రామానుజాయనమః.

పిళ్ళైలోకాచారియర్ సాధించిన

ముముక్షుప్పడి - రహస్యత్రయము,

దీనికి

పెరియ జీయరు సాధించిన

వ్యాఖ్యానమును.

ఇది

శ్రీవాల్మీకిరామాయణము ఆంధ్రవ్యాఖ్యానము

ఇత్యాదిగ్రంథముల సంపాదకుడగు

గట్టుపల్లి. శేషాచార్యులచే

తెనుగులో వ్రాయబడి

చెన్నపురి:

శశిలేఖా ముద్రాక్షరశాలలో

ముద్రింపబడి ప్రకటింపబడినది.

1917.

దీనిధర రు. 1-0-0. వి. పి. పి. సహా రు. 1-3-0.



శ్రీమణవాళమహామునులు.

పీఠిక.

కొన్ని సం॥ల నుండి ఆంధ్ర దేశములో నానారకముల గ్రంథమాలలు యేర్పడి పనిచేయుట అందరకును విశదమే కదా. ఈ మార్గములో ఆర్యనీతిమత గ్రంథమాలను నేర్పరచి ముందు అడుగువేసినది మా శశిలేఖా కార్యస్థానముగనే ఉన్నది. 25 సం॥ల నాడు యీ శశిలేఖ ముద్రాక్షరశాల యేర్పడినది. ఆ కాలములో తెనుగు వార్తాపత్రికల సంఖ్య స్వల్పముగనే ఉండెను. కనుక శశిలేఖ అను వార్తాపత్రికను నేర్పరచి కొంత పని చేసితిని. వారమునకు రెండు పత్రికలుగనే ఉండినందున, నాకు గల వ్యవధిని వినియోగించి మునుముందుగ (౧) శ్రీవాల్మీకి రామాయణము ఆరుకాండలకు విశేషార్థసహితముగ ఆంధ్రములో వ్యాఖ్యానము వ్రాసి ముద్రించితిని. పిదప, (౨) వాల్మీకిరత్నములు, (౩) ఆంధ్రమహాభారత రత్నములు, (౪) శ్రీరామకృష్ణ పరమహంస జీవితము, ఉపదేశవాక్యములు, (౫) శ్రీరామానుజభాష్యమును అనుసరించి భగవద్గీత యిత్యాది గ్రంథములు ముద్రింపబడెను. శ్రీవాల్మీకిరామాయణమును వలెనే శ్రీభారతమును సహా ఆంధ్రవ్యాఖ్యానముతో ముద్రించుటకు యత్నించి (౬) సభాపర్వము (౭) విరాటపర్వము ఆంధ్రతాత్పర్యముతోడ ముద్రింపబడినవి. ద్రవ్యసహాయము లభించనందున యీ గొప్పపని కొనసాగకపోయినది. కొన్ని సం॥ల నుండి విచిత్ర శతావధాని విద్వన్మణి యిత్యాది బిరుదులచే విరాజిల్లుచుండు శ్రీమాన్ పండిట్ టి. లక్ష్మణాచార్యులవారు చెన్నపురిలో మహానుభాష్యములను అనుసరించి శ్రీభగవద్గీతను ఉపన్యసించిరి. ఈ యుపన్యాసములనుండి కొన్ని ముఖ్యమైన అంశములను వ్రాసియుంచుకొని (౮) ఒక భగవద్గీత గ్రంథము ముద్రింపబడెను. ఈ వేయి ప్రతులు దాదాపుగ రెండు సం॥లలో ఖర్చు అయినందున మహాజనులకిది విశేషముగ ఉపకరించుచున్నదని విశదమైనది. ఇది రెండవసారి ముద్రింపబడెను. మరియు, శ్రీ పండితులవారు శ్రీభాగవతమును నలువది కాలక్షేపములుగ ఉపన్యసించిరి. ఈ యుపన్యాసముల సంక్షేపము (౯) భాగవతసారము అను గ్రంథ

ముగ నేర్పాటు చేయబడినది. తదుపరి శ్రీకులశేఖర ఆళ్వారు సాధించిన (౧౦) ముకుందమాలను కాలక్షేపములద్వారా ఉపన్యసించిరి. ఈయుప న్యాసములనుండి కొన్ని అంశములు వ్రాసియుంచుకొని,యీనలువది శ్లోకములు, వీనికి ప్రతిపదార్థము, తాత్పర్యము, శ్రీపండితులవారి ఉపన్యాస సంగ్రహమును జేర్చి ఒకచిన్నపుస్తకము యేర్పరచబడినది. ఈగ్రంథము వేయు ప్రతులు అతిత్వరగ ఖర్చు అయినందున యిది రెండవసారి ముద్రింపబడినది. అటుపై, శ్రీపండితులవారు, ఆళ్వారుల ఆచార్యుల జీవ చరిత్రములను కాలక్షేపములుగ, తెంగల వడగల గురుపరంపర, యతిరాజవైభవము, దివ్యసూరిచరితము, యిత్యాది గ్రంథములలో నుండు అనేకవిషయములు తెలిపిరి. ఈ కాలక్షేపములలో తెలుపబడిన ముఖ్యమైన అంశములను వ్రాసియుంచుకొని (౧౧) ఆళ్వారుల ఆచార్యుల చరిత్రము అను గ్రంథము ముద్రింపబడినది. ఈ కడపటి గ్రంథము ముద్రింపబడిన పిదప, ఆళ్వారులకు పూర్వాచార్యులకు ఆపద్ధనముగ ఉండిన (౧౨) రహస్యత్రయమును తేటతెనుగులో పరివర్తనచేసి చిన్న గ్రంథముగ నేర్పరచుట అనుకూలముగ నుండునని మాఆస్తికము లనేకులు తెలిపినందున, ఉ.భ. శ్రీమాన్. విద్వాన్. వడకరై. రామానుజ అయ్యంగారువారి గొప్ప సహాయము ద్వారా, ద్రావిడభాషలోనుండు సూత్రములను, వ్యాఖ్యానమును, మితజ్ఞులకుసహా బోధపడురీతిగ తెనుగుభాషలో వ్రాసి ముద్రించుటకు సాహసించితిని. ఇది మహాగొప్పగ్రంథము. సకలవేదాంతసారము. ద్రావిడ భాషాపరిచయములేని ముముక్షువులకు (దృష్టిమాంద్యము గలవారికి సులోచనములవలె) అష్టాక్షర మహావిద్యా రహస్యమును బోధపరచుటకు యీ గ్రంథము గొప్పగ సాహాయ్యము చేయునని నమ్మెదను.

ఇట్లు

1917 సం॥ జూలై నెల }
చెన్నపురి. }

బుధజనవిధేయుడు,

గట్టుపల్లి. శేషాచార్యులు.

శ్రీ

శ్రీమతే రామానుజాయ నమః.

పారాయణము ఆద్యంతములలో అనుసంధించవలసిన

తనియనులు.

శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్,
యతీంద్రప్రవణం వందే రమ్యజామాతరం మునిమ్ ॥ ౧.

లక్ష్మీనాథసమారంభాం నాథయామునమధ్యమామ్,
అస్మదాచార్యపర్యంతాం వందే గురుపరంపరామ్ ॥ ౨.

యోనిత్యమచ్యుత పదాంబుజ యుగ్మరుక్మ వ్యామోహిత స్తదితరాణితృణాయమేనే ।
అస్మద్గురోర్భగవతోస్య దయైకసింధో రామానుజస్యచరణౌ శరణం ప్రపద్యే ॥ ౩.

మాతాపితా యువతయ స్తనయా విభూతి స్సర్వంయదేవ నియమేన మదన్వయానామ్ ।
ఆద్యస్యనఃకులపతేర్వకుళాభిరామమ్ శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామిమూర్ధ్నా ॥ ౪.

భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్ ।
భక్తాంఘ్రిరేణు పరకాలయతీంద్రమిశ్రాన్ శ్రీమత్పరాంకుశమునింప్రణతోస్మినిత్యమ్ ॥ ౫.

లోకగురుం గురుభి స్సహపూర్వైః కూరకులోత్తమదాసముదారమ్ ।
శ్రీనగపత్యభిరామవరేశౌ దీప్రశయానగురుఞ్చభజేహమ్ ॥ ౬.

లోకాచార్యాయగురవే కృష్ణపాదస్యసూనవే ।
సంసారభోగిసందష్ట జీవజీవాతవే నమః ॥ ౭.

నమశ్శ్రీశైలనాథాయ కుంతీనగరజన్మనే ।
ప్రసాదలబ్ధపరమ ప్రాప్యకైంకర్యశాలినే ॥ ౮.

లోకాచార్యకృపాపాత్రంకౌణ్డిన్యకులభూషణమ్ ।
సమస్తాత్మగుణావాసంవందేకూరకులోత్తమమ్ ॥ ౯.

లోకాచార్యపదాంభోజరాజహంసాయితాన్తరమ్ ।
జ్ఞానవైరాగ్యజలధింవందేసౌమ్యవరంగురుమ్ ॥ ౧౦.

శ్రీజిహ్వావదధీశదాస మమలమశేషశాస్త్రవిదమ్ ।
సుందరవరగురుకరుణాకందలితజ్ఞానమందిరంకలయే ॥ ౧౧.

పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

శ్రీమతే రామానుజాయ నమః.

అవతారిక.

శ్రియఃపతియై శ్రీవైకుంఠనికేతనుఁడై నిత్యముక్తానుభావ్యుఁడైన సర్వేశ్వరుఁడు నిత్యసూరులవలె అతని అనుభవించి, నిత్యకైంకర్యముయొక్క రసముగలవారై, ఉజ్జీవించుటకు ప్రాప్తికలిగియుండియు, ఆగొప్పభాగ్యము పోఁగొట్టుకొని, అసత్తులవలె పడియుండు సంసారిచేతనులయొక్క దీనస్థితినిజూచి వ్యాకులముగలవాఁడై, ఈజీవులు కరణకళేబరములు పోఁగొట్టుకొని రెక్కలులేని పక్షులవలె ఉండుస్థితిలో, వారికి వాని యిప్పించి, వానిమూలముగ వ్యభిచరించక (అనగా, అన్యథా వాని ఉపయోగించక) తనను ఆశ్రయించి ఉజ్జీవించుటకు ఉపయోగముగ, అపౌరుషేయమై నిత్య నిర్దోషమై స్వతఃప్రమాణమైన వేదమును, తదుపబృంహణములైన స్మృతీతిహాసపురాణములను, యేర్పరచియిచ్చియు, ఆశాస్త్రాభ్యాసమునకు యోగ్యతలు కావలసియుండుటచేత, ఆమార్గముగ జ్ఞానము కలిగి చేతనులు ఉజ్జీవించుటకు సాధ్యపడదని ఆలోచించి, సకలశాస్త్ర తాత్పర్యములను విశదముగ బోధపడునటుల చేయవలయునని, స్వరూపోపాయ పురుషార్థ యాథాత్మ్య ప్రతిపాదకమైన రహస్యత్రయమును తానే ఆచార్యుఁడుగ ఉండి ప్రకాశింపచేసెను. ఆరహస్యత్రయములో (తిరుమంత్రమును) బదరికాశ్రమములో తన అంశలో జన్మించిన నరునివిషయముగను, (ద్వయమును) విష్ణులోకములో స్వమహిషియగు పిరాట్టివిషయముగను, (చరమశ్లోకమును) భారతయుద్ధములో ఆశ్రితుఁడగు అర్జునుని విషయముగను ప్రకాశింపచేసెను. కనుకనే, లక్ష్మీనాథసమారంభాం అని గురుపరంపర ఆదిలో ఈశ్వరుని అనుసంధించుట. పిదప, యీ రహస్యత్రయము శబ్దములు సులభముగనుండినను, అర్థము ఉపదేశముద్వారా గ్రహించవలసి యుండుటచేతను, దాని గ్రహించియే అందరు ఉజ్జీవించవలసి యుండుటచేతను, దానిలోని ఉపదేశ పరంపరగ లభించిన అర్థవిశేషములు అందరకును బోధపడునటుల పిళ్ళైలోకాచార్యర్ పరమకృపచేత యీప్రబంధము యేర్పరచిరి. రహస్యత్రయము విషయమున వీరు మూఁడు గ్రంథములు యేర్పరచినను, దానిలో (యాదృచ్ఛికపడి) అతి సంగ్రహముగను, (పరందపడి) మిగుల విస్తారముగను, (శ్రియఃపతిపడి) పైరెండు దోషములు లేకపోయినను సంస్కృత జటిలముగనునుండుటచేతను, స్త్రీలకు మితజ్ఞులకు అభ్యసించుటకు సాధ్యపడక ఉండుటచేతను, యీ మూఁడు దోషములు లేనటుల యీ గ్రంథమును యేర్పరచిరి. మరియు, పూర్వప్రబంధములలో చెప్పబడని అర్థవిశేషములు దీనిలో ఉండుటచేత, యిది అందరికిని మిగుల ఆదరణీయమై ఉన్నది.

శ్రీమతే రామానుజాయ నమః.

పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్.

ముముక్షుప్పడి - వ్యాఖ్యానము.

తిరుమంత్ర ప్రకరణం.

మూలము—ముముక్షువులు గ్రహించవలసిన రహస్యములు మూడు.

అవతారిక—అధికారినిర్దేశము, అతనికి తెలియవలసిన విషయము చెప్పబడినది.

వ్యాఖ్యానము—ముముక్షువు అనగా మోక్షములో కోరిక గలవాడు. ముచ్ల్ మోక్షణే అను ధాతువు. సంసారమును వదలుటలో కోరికగలవాడే ముముక్షువు. ఆత్మానుభవమును కోరినవానికిని ముముక్షుత్వము ఉండినను యిచట వానివిషయము చెప్పబడలేదు. వానికి రహస్యత్రయజ్ఞానముమీద కోరికలేదుకదా. కనుక, భగవత్ప్రాప్తినే కోరి సంసారమును విడుచుటకు యిచ్ఛకలిగినవాడే ముముక్షువని వీరు చెప్పుచున్నారు. ఇట్టి అధికారికి స్వరూపోపాయపురుషార్థములు అవశ్యము తెలియవలసియుండును. ఆ సంగతిని యీగ్రంథము యథార్థముగ ప్రతిపాదించుటచేత రహస్యత్రయము తెలిసికొనవలసినదేను.

శ్లో॥ స్వజ్ఞానం ప్రాపకజ్ఞానం ప్రాప్యజ్ఞాన మ్ముముక్షుభిః।
జ్ఞానత్రయ ముపాదేయ మేతదన్య న్నకించన॥

అర్థము.—ముముక్షువుకు స్వవిషయజ్ఞానము ప్రాపకజ్ఞానము ప్రాప్యజ్ఞానము అను మూడు జ్ఞానములు విశదపడవలయును. తదితరవిషయములు అనవసరము.

రహస్యములు మూడు - అనగా, తిరుమంత్రము ద్వయము చరమశ్లోకము అనునవియే యీ మూడు రహస్యములు. సకల వేదాంతసారార్థమును ప్రతిపాదించుటచేతను, పరమగూఢముగ నుండుటచేతను వీని రహస్యములని చెప్పిరి.

౨. మూ—ఈమూటిలో మొదటి రహస్యము తిరుమంత్రము.

3. మూ—ఈ తిరుమంత్రముయొక్క గౌరవమునకు తగినటుల దీని

---

౨. వ్యాఖ్యానము—పిమ్మట ఈరహస్యత్రయములో మొదటి రహస్యము యేది అని విచారించుటలో 'దీనిలో' అని చెప్పుచున్నారు. అనగా, ఆరహస్యత్రయములోను యీ అధికారికి మొదుట తెలియవలసిన రహస్యము ఇతని స్వరూపజ్ఞానము. ఇతడు యీ విషయములను విడువవలయును, యీ విషయములను గ్రహించవలయును అని విభజించి చెప్పునదే యీ తిరుమంత్రము. చేతనుని స్వరూపము అనన్యార్హశేషత్వము, అనన్యశరణత్వము అనన్యభోగ్యత్వము అనుమేను. ఈమూడు విషయములు గ్రహించినవారికె తదితర రెండు రహస్యములలో చెప్పబడిన ఉపాయములలో కోరిక గలుగును. మరియు, ప్రణవమునకు మంత్రశేషము వివరణమైనటులను, మంత్రశేషమునకు ద్వయము వివరణమైనటులను, ద్వయమునకు చరమశ్లోకము వివరముగనున్నది. అందుచేతనే ఇది మొదటి రహస్యమని చెప్పబడినది. దీని మంత్రమనుటకు కారణము. 'మంతారంత్రాయతే ఇతి మంత్రః' అనునటుల, అక్షరశక్తిచేతను అర్థబోధనచేతను దీని అనుసంధించువారికి రక్షకముగనుండుటచేతనేను. జపహోమాదులచేత కార్యములు సాధించుకొనుటకు కోరిన ఉపాసకులకు శబ్దశక్తిచేత రక్షకము. ఈశ్వరుడె ఉపాయమని తలచు ప్రపన్నులకు అర్థబోధనచేతనే రక్షకము. ఇందుకు దృష్టాంతము యీ భట్టరు శ్లోకముగ నున్నది.

శ్లో॥ దేహాసక్తాత్మబుద్ధి ర్యది భవతిపదం సాధువిద్యాత్తృతీయం
స్వాతన్త్ర్యాంధోయదిస్యాత్ప్రథమమితరశేషత్వధీశ్చేద్ద్వితీయమ్
ఆత్మత్రాణోన్ముఖశ్చేన్నమ ఇతిచపదంబాంధవాభాసలోల
శ్శబ్దం నారాయణాఖ్యం విషయ చపలధీ శ్చేచ్చతుర్థీంప్రపన్నః॥

అర్థము—దాని అనుసంధించువారికి దేహాత్మాభిమానము స్వాతంత్ర్యము అన్యశేషత్వము స్వరక్షణేస్వాన్వయము అబంధుసంగము విషయప్రావణ్యము అనునవి చేరకుండ యీ మంత్రము చేయును.

---

3. అవతారిక—ఇందుకు పిమ్మట, ఈమంత్రముయొక్క వైభవమును విస్తరముగ ప్రతిపాదించుటకు కోరి మొదుట దీనియొక్క అనుసంధాన క్రమము తెలుపుచు దీని వైభవమును విశదపరచుచున్నారు.

వ్యాఖ్యానము—తిరుమంత్రముయొక్క అని. తిరుమంత్రముయొక్క గౌరవము,

ప్రేమతో ఆదరించి అనుసంధించవలయును.

౪. మూ—ఈమంత్రములోను, దీనిలో అణగియుండు వస్తువులోను, మంత్రమును ఉపదేశించు ఆచార్యునివిషయములోను ప్రేమ సంపూర్ణముగ ఉండినటులైతే యిది బాగుగ ఫలించును.

శ్లో॥ ఋజో యజూంషి సామాని తథైవాథర్వణానిచ ।
సర్వ మష్టాక్షరాన్తస్థం యచ్చాన్యదపి వాఙ్మయమ్ ॥

అనునటుల, సకలవేదసంగ్రహముగను, తెలిసికొనవలసిన సకలార్థప్రతిపాదకమై,

శ్లో॥ మంత్రాణాం పరమోమంత్రో గుహ్యానాం గుహ్యముత్తమమ్ ।
పవిత్రంచ పవిత్రాణాం మూలమంత్రస్సనాతనః ॥

అనునటుల, మంత్రములలో శ్రేష్ఠమైనదియై రహస్యములలో ఉత్తమమైన రహస్యమై పవిత్రములకును పవిత్రమై ఉండుటే దీనియొక్క గౌరవము.

ప్రేమతో ఆదరించి అనుసంధించుట - అనగా, దీని అనుసంధించునపుడు శుష్కహృదయుడుగ అనుసంధించక, దీనియొక్క విలక్షణమైన జ్ఞానమునకు తగినటుల, దీనివిషయమై తనకుగలిగిన ప్రేమతోడను, రహస్యములలో రహస్యమైన యీమంత్రము అనధికారుల చెవిలో పడకుండునటుల, 'మంత్రం యత్నేన గోపయేత్' అనునటుల ఆదరించి అనుసంధించుట. ఇటుల అనుసంధించవలయునని చెప్పుటచేత ప్రకారాంతరముగ అనుసంధించరాదనియును తెలియుచున్నది.

---

౪. అవతారిక—ఇటుల దీనిమీద ప్రేమ ఉండినటులైతే యీమంత్రము యితనికి ఫలించును అను విషయము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—మంత్రములో - అని ప్రారంభించి అనగా, తెలిసికొనవలసిన విషయమును తెలుపునట్టి యీమంత్రములోను, శేషిత్వ శరణ్యత్వ ప్రాప్యత్వములు అను ఆకారత్రయముతో కూడిన యీమంత్రమునకు వాచ్యవస్తువుగనుండు ఈశ్వరుని విషయములోను, 'తన్మన్త్రం బ్రాహ్మణాధీనం' అనునటుల యిది ఆచార్యాధీనముగ నుండుటచేత, దీని తగినప్రతిపత్తితో తనకు ఉపకరించిన ఆచార్యుని విషయములోను, ఆయాలక్షణములతోడ, ప్రేమ విశేషముగ ఉండినటులైతే, యిది యితనికి ఫలించు ననుట.

శ్లో॥ మంత్రే తద్దేవతాయాంచ తథా మంత్రప్రదే గురౌ ।
త్రిషు భక్తిస్సదా కార్యా సాహి ప్రథమసాధనమ్ ॥ అని చెప్పబడినదికదా.

౫. మూ.—సంసారులు వారిని ఈశ్వరుని మరచి ఈశ్వర కైంకర్య మును పోగొట్టుకొని యిటుల పోగొట్టుకొనినందుకు దుఃఖించక, సంసారమను గొప్పసముద్రములో పడి శ్రమపడుచుండగా, సర్వేశ్వ

---

౫. అవతారిక—ఇక ఈమంత్రముయొక్క అవతారప్రకారకథనముద్వారా దీనియొక్క సాటిలేని వైభవమును తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—సంసారులు అని, సంసారులనగా అనాదిగ వచ్చిన ప్రకృతిసంబంధముచేత ప్రవాహరూపముగ వచ్చుచుండు అవిద్యా కర్మవాసనచే ఆవరింపబడినవారై జననమరణము మొదలైన దుఃఖము గలిగినవారై తిరుగుచుండు బద్ధచేతనులు.

తనను, ఈశ్వరుని మరిచి - అనగా,

శ్లో॥ దాసభూతా స్స్వతః స్సర్వే హ్యాత్మానః పరమాత్మనః ।
నాన్యథా లక్షణం తేషాం బంధే మోక్షే తథైవచ ॥

అర్థము—స్వతః సిద్ధమైన భాగవతశేషత్వమును లక్షణముగగల తమను 'పతిం విశ్వస్య, 'స్వామిత్వం బ్రహ్మణి స్థితం' అనుటలో చెప్పబడినరీతిగ తమకు నిరుపాధికశేషియైన ఈశ్వరుని తెలిసికొనకుండుట. తెలిసికొనుట అనుటకు బదులు మరిచి అని చెప్పటకు కారణము ఈశ్వరునికి యితనికిగల సంబంధ దార్ఢ్యముచేతనే.

ఈశ్వరకైంకర్యమును పోగొట్టుకొని - అనగా, క్రిందచెప్పిన అజ్ఞానముచేత తమకుయేర్పడిన శేషియైన ఈశ్వరుని విషయములో కైంకర్యమైన పరమపురుషార్థమును పొందక అనుట.

ఇటుల......దుఃఖించక - అనగా, స్వస్వరూప పరస్వరూపజ్ఞానము పురుషార్థజ్ఞానము లేనందున స్వశేషత్వానురూపమైన శేషి విషయకైంకర్యరూపమగు పురుషార్థమును పోగొట్టుకొనినందుకు దుఃఖించక అనుట.

సంసారమను......శ్రమపడుచుండగా - అనగా,

శ్లో॥ సంసారసాగరం ఘోర మనంత క్లేశభాజనం ।
త్వామేవ శరణం ప్రాప్య నిస్తరంతి మనీషిణః ॥

అర్థము—అనంతక్లేశభాజనమై, ఒకరిచేతను తనయత్నముచే ఆవలితీరము చేరుటకు తెలియరాక ఉండు, సంసారమను మహాసముద్రములో పడి తాపత్రయాభిభూతులై దుఃఖించుట అనుట.

గుడు తనకృపచేత వీరు తన్ను తెలిసికొని ఆవలిగట్టు చేరునటుల తానె శిష్యుడై ఆచార్యుడై ఉండి తిరుమంత్రమును ప్రకాశింపచేసెను.

'ప్రాప్యస్య బ్రహ్మణోరూపం' యిత్యాదులవలె సకల శాస్త్రములు ప్రతిపాదించుట అర్థపంచకమునే. ఆయర్థములను వీరికి సులభముగ తెలుపుటకు సకలశాస్త్రి సంగ్రహమైన తిరుమంత్రమును సర్వేశ్వరుడు ప్రకాశింపచేసిన విధము పైన చెప్పబడు చున్నది.

సర్వేశ్వరుడు తనకృపచేత - అనగా,

శ్లో॥ ఈశేశితవ్య సంబంధా దనిదం ప్రథమాదపి ।

అనినటుల అనాదిగ సమస్తచేతనులతోడ ఈశేశితవ్యసంబంధము గల సర్వేశ్వరుడు.

శ్లో॥ ఏవం సంసృతి చక్రస్థే భ్రామ్యమాణే స్వకర్మభిః ।
జీవే దుఃఖాకులే విష్ణోః కృపా కాప్యుపజాయతే ॥

అర్థము—వీరు అనుభవించు దుఃఖము చూచుటచే కలిగిన తన నిర్హేతుక కృపచేత అనుట.

వీరు తను......చేరునటుల - అనగా, ఇటుల సంసార సాగరములో పడి దుఃఖించుచుండు వీరు

శ్లో॥ త్వామేవ శరణం ప్రాప్య నిస్తరంతి మనీషిణః ॥ అనునటులను,

శ్లో॥ సంసారార్ణవ మగ్నానాం విషయాక్రాంతచేతసాం ।
విష్ణుపోతం వినా నాన్యత్ కించిదస్తి పరాయణమ్ ॥ అనునటులను,

సంసారమును దాటించుటకు ఉపాయభూతుడైన తన్ను తెలిసికొని దీనిదాటి ఆవలిగట్టు చేరుట అనుట.

తానే శిష్యుడై...ఆచార్యుడై ఉండి - అనగా, నరనారాయణులుగ అవతరించి నరుడైన తాను శిష్యుడుగను, నారాయణుడగు తాను ఆచార్యుడుగను ఉండి అనుట.

తిరుమంత్ర......ప్రకాశింప చేసెను - అనగా, సకలశాస్త్రి సంగ్రహమై, ఆశాస్త్రి తాత్పర్యమైన అర్థపంచకమును స్పష్టముగ ప్రతిపాదించునట్టి తిరుమంత్రమును ప్రకాశింపచేసెను అనుట. పూర్వముండిన అర్థమునే యిపుడు తెలిపిరి. దీని కొత్తగ యేర్పరచలేదు అని తెలుపుటకు ప్రకాశింపచేసెను అనుపదము ప్రయోగించబడినది.

---

౬. మూ.—శిష్యుడైనది శిష్యుడు ఉండవలసినరీతి జనులకు తెలిసి యుండనందున దాని విశదపరచుటకు.

౭. మూ.—సకలశాస్త్రములద్వారా లభించు జ్ఞానము తానే సంపా

---

౬. అవతారిక—ఆచార్యుడుగ ఉండి తెలిపిన చాలదా శిష్యుడుగ యెందుకు ఉండవలయుననుటకు కారణము.

వ్యాఖ్యానము—శిష్యుడై - అనగా,

౧. శ్లో॥ ఆస్తికో ధర్మశీలశ్చ శీలవాన్ వైష్ణవ శ్శుచిః ।
గంభీర శ్చతురో ధీర శ్శిష్య ఇ త్యభిధీయతే ॥

౨. శ్లో॥ శరీరం వసువిజ్ఞానం వాసః కర్మగుణానసూన్ ।
గుర్వర్థం ధారయే ద్యస్తు స శిష్యో నేతర స్స్మృతః ॥

3. శ్లో॥ సద్బుద్ధి స్సాధుసేవీ సముచితచరిత స్తత్వబోధాభిలాషీ ।
శుశ్రూషు స్త్యక్తమానః ప్రణిపతనపరః ప్రశ్నకాలప్రతీక్షః ।
శాంతో దాంతో నసూయ శ్శరణముపగత శ్శాస్త్రవిశ్వాసశాలీ ।
శిష్యః ప్రాప్తః పరీక్షాం కృతవిదభిమతం తత్వత శ్శిక్షణీయః ॥

ఇత్యాదులలో చెప్పినటుల సాధ్యాంతరనివృత్తి పరసాధన శుశ్రూష ఆర్తి ఆదరము అనసూయ గల శిష్యలక్షణము జనులకు తెలియనందున, దాని స్వానుష్టానముచే తెలియపరచుటకే అనుట. ఈవిషయమును ఉపదేశముచే చెప్పినటులైతే, ఆతనికి గౌరవము కలుగుటకే యిటుల చెప్పిరని జనులు అనుకొనవచ్చును. అనుష్టానముద్వారా చెప్పినటులైతే, మనకును యిది కావలసినదేను అను విశ్వాసముచే పరిగ్రహించుటకు తగియుండును.

---

౭. అవతారిక—శిష్యుడుగనుండి యీమంత్రముచేతనే జ్ఞానము కలుగవలయునా సకలశాస్త్ర పాండిత్యముచే జ్ఞానము కలిగిన చాలదా అనుటలో యీ రెంటికి గల తారతమ్యము సదృష్టాంతముగ చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—సకల శాస్త్రములద్వారా అని ప్రారంభించి అనగా, సకల శాస్త్రములచే కలుగు జ్ఞానము స్వయార్జితమువలె మిగుల కష్టసాధ్యము. ఆచార్యోపదేశముద్వారా తిరుమంత్రముచే కలుగు జ్ఞానము పైతృకధనమువలె అనాయాసలభ్యమనుట.

దించిన ధనమువంటిది. తిరుమంత్రముద్వారా కలిగినజ్ఞానము తండ్రి పెట్టిపోయిన ధనమువంటిది.

౮. మూ—భగవత్ మంత్రములు అనేకములు.

౯. మూ—అవి వ్యాపకములని అవ్యాపకములని రెండు విధములు.

శ్లో॥ శాస్త్రజ్ఞానం బహుక్లేశం బుద్ధేశ్చలనకారణమ్।
ఉపదేశాద్ధరిం బుద్ధ్వా విరమేత్సర్వకర్మసు॥

ఈశ్లోకములో ఉపదేశ శబ్దమునకు తిరుమంత్రము అని అర్థము. ఇదివరకు చేసిన శాస్త్రాభ్యాసమునకంటె దాని సంగ్రహమైన తిరుమంత్రమునకు గల వైభవము చెప్పబడినది.

---

౮. అవతారిక—అనేక భగవన్మంత్రములు ఉండినను వానికంటె దీనికి గల వైభవము చెప్పుటకు కోరి యీసూత్రము చెప్పబడినది.

వ్యాఖ్యానము :—

(౧) శ్లో॥ అస్తాంతేగుణరాశివద్గుణపరీవాహాత్మనాం జన్మనాం।
సాంఖ్యాభౌమనికేతనేష్వపికుటీకుంజేషురంగేశ్వర।
అర్చ్యస్సర్వసహిష్ణురర్చకపరాధీనాఖిలాత్మస్థితిః।
ప్రీణీషేహృదయాలుభిస్తవతతశ్శీలాజ్జళీభూయసే॥

(౨) శ్లో॥ బహవోనృప కల్యాణగుణాఃపుత్రస్యసన్తితే।
తవానన్తగుణస్యాపి షడేవప్రథమేగుణాః॥

(3) శ్లో॥ బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున।
తాన్యహం వేదసర్వాణి నత్వంవేత్థ పరంతప॥

అనునట్లుల, భగవద్ గుణములు, ఈగుణములను విశదపరచు అవతారములు లెక్కకు మీరియుండుటచేత వానితో సంబంధించియుండు మంత్రవిశేషములు, 'అనన్తా వై భగవన్మంత్రాః' అనినట్లుల, అనేకములుగ ఉండు ననుట.

---

౯. వ్యాఖ్యానము—అనగా, సర్వవ్యాపకమైన భగవత్స్వరూపమును ప్రతిపాదించుటచేత వ్యాపకములనియు, భగవదవతార గుణ చేష్టలలో ఒక్కొకదాని ప్రతిపాదించుటచేత అవ్యాపకములనియు రెండువిధములుగ ఉండును.

౧౦. మూ—అవ్యాపకములకంటె వ్యాపకములు మూడును శ్రేష్ఠములు.

౧౧. మూ—ఈమూటిలోను పెద్దతిరుమంత్రము ముఖ్యమైనది.

౧౨.మూ—శేషించిన రెంటికిని అశిష్టపరిగ్రహము అపూర్తియుకలదు.

---

౧౦. అవతారిక—ఈరెండు సమానములేనా అనుట వివరించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అవ్యాపకములుగనుండు సకల మంత్రములకంటెను, (౧) నారాయణాయ విద్మహే (౨) వాసుదేవాయ ధీమహి (3) తన్నోవిష్ణుః ప్రచోదయాత్,

అని విష్ణుగాయత్రిలో చెప్పబడిన వ్యాపకమంత్రములు మూడును శ్రేష్ఠము లనుట. ఈ విష్ణుగాయత్రిలో నారాయణ వాసుదేవ విష్ణు శబ్దములు ఆమంత్రత్రయమునకు ప్రధానమై మంత్రత్రయములగుటచేత సాధారణ ప్రణవ నమస్సులతోడ కూడిన మంత్రత్రయమునకు ఉపలక్షణముగ ఉండును అనుట.

---

౧౧. అవతారిక—ఈమూటిలోను పెద్దతిరుమంత్రము (నారాయణ మంత్రము) శ్రేష్ఠమైన దని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అవ్యాపక మంత్రములకంటె శ్రేష్ఠములైన యీ వ్యాపకమంత్రములకంటెను ‘నారాయణాయవిద్మహే’ అని మొదట చెప్పబడినందునను, అర్థపూర్తిచేతను, ‘నాస్తిచాష్టాక్షరాత్ పరః’ ‘నమంత్రోష్టాక్షరాత్ పరః’ అనునటుల శ్రేష్ఠత్వముగలది అనుట.

---

౧౨. అవతారిక—ఇదిగాక శేషించిన వ్యాపక మంత్రద్వయమునకు గల కొరతను చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ‘వాసుదేవ’ ‘విష్ణు’ శబ్దములగు శేషించిన వ్యాపకమంత్రములగు యీరెంటికి నారాయణశబ్దమువలె స్వరూపరూపగుణాదులనన్నిటిని ప్రతిపాదించు స్వరూపమునుమాత్రము ప్రతిపాదించుటచేత నిర్విశేషచిన్మాత్రవస్తువాదులైన కుదృష్టులు మిగుల ఆదరించునట్టి అశిష్టపరిగ్రహము, వ్యాప్యాఅధ్యాహారాది సాపేక్షతమగు అపూర్తియు కలదనుట.

(౧) షడక్షరి (ఓం నమో విష్ణవే)—వ్యాప్యపదార్థములను, వ్యాపనప్రకార

మును వ్యాప్తిఫలమును, వ్యాపకునిగుణములను తెలుపక వ్యాప్తిమాత్రము చెప్పుటచేత అపూర్ణమనుట.

(౨) ద్వాదశాక్షరి (ఓం నమో భగవతే వాసుదేవాయ)—అను మంత్రము వ్యాపనప్రకారమును తెలిపినను, వ్యాప్యపదార్థమునకు వాచకశబ్దము లేనందునను, 'సర్వం వసతి' అని అర్థబలముచేత సర్వశబ్దము చేరినను దానిలో గుణము చేరనందునను, గుణసిద్ధికిగాను 'భగవత్' శబ్దమును చేర్చుకొనవలసివచ్చుటచేతను, వ్యాప్తిబలమును చెప్పనందునను యిది అపూర్ణము అనుట.

(౩) ఈపెరియ (పెద్ద) తిరుమంత్రము పైరెంటివలెకాక వ్యాప్యపదార్థముల తోడ, వ్యాపనప్రకారముతోడ, వ్యాప్తిబలముతోడ వ్యాపకుని గుణములతోడ కూడి యెట్టికొరతయులేక శబ్దరూపముగనే స్పష్టముగ తెలిపించుటచేత, పైరెంటికంటె, దీనికి అర్థపుష్టిగల ఆధిక్యత యేర్పడినది.

---

౧౩. అవతారిక—దీనికి శిష్టపరిగ్రహణము గలదని చెప్పబడినది.

వ్యాఖ్యానము—అనగా, విష్ణుగాయత్రిలో వ్యాపకమంత్రత్రయమును చెప్పుటలో

(౧) మొదట నారాయణశబ్దమును ప్రాధాన్యేన ప్రతిపాదించుటచేతను, 'విశ్వం నారాయణమ్' 'నారాయణ పరంబ్రహ్మ తత్త్వన్నారాయణః పరః' 'నారాయణ పరోజ్యోతి రాత్మా నారాయణః పరః' 'యచ్చ కించి జగ త్యస్మిన్ దృశ్యతే శ్రూయతేపివా' 'అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః' అను సకల వేదాంత సారభూతమైన నారాయణానువాకములోను,

(౨) 'ఏకోహ్వై నారాయణ ఆసీన్నబ్రహ్మనేశానో నేమేద్యావాపృథివీ' అని మహోపనిషత్తులోను,

(౩) చక్షుశ్చ ద్రష్టవ్యంచ నారాయణః శ్రోత్రఞ్చ శ్రోతవ్యఞ్చ నారాయణః అని ప్రారంభించి ఉశశ్చ ప్రతిదిశశ్చ నారాయణః అని ముగింపువరకు మధ్యములోనంతయు సుబాలోపనిషత్తులోను,

(౪) యస్యాత్మా శరీరమ్ యస్యపృథివీ శరీరమ్ అని ప్రారంభించి యస్య మృత్యుశ్శరీరమ్ అనువరకు ఏష సర్వభూతాంతరాత్మాఽపహతపాప్మా దివ్యోదేవ ఏకో నారాయణః అని అంతర్యామి బ్రాహ్మణములోను, వాసుదేవ విష్ణు శబ్దములను

౧౪. మూ—వాచ్యప్రభావమువలె కాదు వాచక ప్రభావము.

౧౫. మూ—వాడు దూరస్థులోనైనను ఈపెరియ తిరుమంత్రము సమీపములో నుండి రక్షించును.

ఆవాదరించి నారాయణ శబ్దముచేత భగవత్స్వరూపాదులను నిర్దేశించినందునను, అపౌరుషేయములై నిత్యనిర్దోషములై స్వతః ప్రమాణములైయుండు వేదములు కోరినవి.

౫) ౧. శ్లో॥ యథా సర్వేషు వేదేషు నాస్తి నారాయణాత్పరః ।
తథా సర్వేషు మంత్రేషు నాస్తి చాష్టాక్షరాత్పరః ॥
భూత్వోర్ధ్వబాహురద్యాత్ర సత్యపూర్వం బ్రవీమివః ।
హేపుత్ర శిష్యాశ్శృణుత నమంత్రోష్టాక్షరాత్పరః ।
సర్వవేదాంతసారార్థ స్సంసారార్ణవతారకః ।
గతిరష్టాక్షరోనౄణామపునర్భవకాంక్షిణామ్ ॥
ఆర్తావిషణ్ణాశ్శిథిలాశ్చభీతా ఘోరేషుచవ్యాధిషువర్తమానాః ।
సంకీర్త్యనారాయణశబ్దమాత్రం విముక్తదుఃఖాస్సుఖినోభవన్తి ॥
నారాయణేతిశబ్దోస్తి వాగస్తివశవర్తినీ ।
తథాపినరకేఘోరే పతంతీతి కిమద్భుతమ్ ॥
కింతత్రబహుభిర్మంత్రైః కింతత్రబహుభిర్వ్రతైః ।
నమోనారాయణాయేతి మంత్ర స్సర్వార్థసాధకః ॥

(౬) ద్రావిడ దివ్యప్రబంధములలో అచ్చటచట ఆళ్వారులు ఆచార్యులు యీయర్థములుగల పాశురములద్వారా దీని ఆదరించిరి. వీరు ఉపదేశకాలములోను, అనుష్ఠానకాలములోను, తదితరమంత్రములను అనాదరించి దీనినే విశేషముగ ఆదరించిరి. కనుక, తదితరమంత్రములకంటె దీనికి విశేషముగ వైభవము చెప్పబడినది.

---

౧౪. వ్యాఖ్యానము—అనగా, దీనికి వాచ్యుడైన సర్వేశ్వరుని మహిమకంటె తద్వాచకమైన దీనిమహిమ గొప్పగ నున్నదనుట.

---

౧౫. వ్యాఖ్యానము — దీని అర్థము స్పష్టము.

---

౧౬. మూ—ద్రౌపదికి ఆపదలో చీరలు వృద్ధిచేసినది యీ తిరుమంత్రమేను.

౧౭. మూ—చెప్పవలసినరీతిగ చెప్పకపోయినను అది దాని ప్రభావమును పోగొట్టుకొనదు.

౧౮. మూ—ఇది కులం తరుమ్ అనినటులనే సకల అభీష్టములను యిచ్చును.

---

౧౬. వ్యాఖ్యానము—ఇందుకు దృష్టాంతము తెలుపబడుచున్నది. మహాసదస్సులో దుశ్శాసనుడు వస్త్రము అపహరించుటకు యత్నించగా

శ్లో॥ మహత్యాపది సంప్రాప్తే స్మర్తవ్యో భగవాన్ హరిః।

అని పూర్వము వసిష్ఠమహర్షి తెలిపినమంత్రమును స్మరించి,

శ్లో॥ శంఖచక్రగదాపాణే ద్వారకానిలయాచ్యుత।
గోవిందపుండరీకాక్ష రక్షమాం శరణాగతామ్॥

అని శరణుజొచ్చిన ద్రౌపదికి ఆయాపదలో,

శ్లో॥ గోవిందేతి యదాక్రన్దత్ కృష్ణామాం దూరవాసినమ్॥

అనినటుల వాచ్యుడైన కృష్ణపరమాత్మ దూరములో నుండినను, వస్త్రములు వృద్ధిచేసి యిచ్చినది ఆయవతారమునకు వాచకమైన ‘గోవింద’ అను తిరునామమే యనుట. నారాయణశబ్దములో ఏకదేశ వాచకమైన ఒక తిరునామము చేసిన కార్యమును చూడగా దీని ప్రభావము చెప్పవలసినదే లేదు కదా.

---

౧౭. అవతారిక—ఇంకొక రీతిగ దీని వైభవము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—ఏదేని యొకమంత్రము దాని శరణముగ నమ్మి ఉపాసనచేసినవారినే కాపాడును. ఇది అటులకాదు. దాని శరణమని నమ్మి చెప్పవలసినరీతిని విడిచి,

శ్లో॥ సాంకేత్యం పారిహాస్యంచ స్తోభం హేళనమేవవా॥

అనినటుల చెప్పినను గుంపులో గోవింద అని కూడ చెప్పినవారికి రక్షకమగునట్టి తనస్వరూపమును విడువదు.

---

౧౮. వ్యాఖ్యానము—తిరుమంగయాళ్వారు, పాడించిన ‘కులం తరుమ్’ అను పాశురమునకు అర్థ సంగ్రహము—ఈ తిరుమంత్రము ఉపాసకులకు కులమును సంపదను,

౧౯. మూ—ఐశ్వర్య కైవల్య భగవల్లాభములను ఆశపడినవారికి తప్ప
కయిచ్చును.

౨౦. మూ.—కర్మ, జ్ఞాన, భక్తిలో ప్రవేశించినవారికి, ప్రతిబంధము
లను పోగొట్టి, ఆకార్యములను పూర్తిచేయును.

౨౧. మూ—ప్రపత్తిమార్గములో ప్రవేశించినవారికి స్వరూప జ్ఞాన
మును కలిగించి, కాలక్షేపమునకును భోగమునకును
హేతువై ఉండును.

సకల ఆపదలు నివారించుట, పరమపదమును, కృపను, మహోన్నతస్థితిని, యింకను సకల సుఖములను, శుభములను యిచ్చును. కన్నతల్లికంటె హెచ్చుగ కాపాడును. మరియు అధికారికి అనుగుణముగ కోరినదానినంతయు యిచ్చును.

౧౯. వ్యాఖ్యానము—

శ్లో॥ ఐహ లౌకిక మైశ్వర్యం స్వర్గాద్యం పారలౌకికం।
కైవల్యం భగవంతంచ మంత్రోఽయం సాధయిష్యతి॥

అనినటుల, ఐహికమైన పారలౌకికమైన ఐశ్వర్యమును, ఆత్మప్రాప్తిరూపమైన కైవల్యమును, పరమపురుషార్థమైన భగవల్లాభమును, ఆశపడినవారికి, జపహోమాదుల ద్వారా, స్వయంసాధనముగ ఉండి, ఆయాపురుషార్థములను యిచ్చును.

౨౦. వ్యాఖ్యానము—కర్మయోగములో ప్రవేశించినవారికి జపహోమాదులచేత, తనసహాయము కోరినపుడు, కర్మయోగారంభవిరోధియైన పాపమును పోగొట్టి ఆకర్మను పూర్తిచేయించును. ఇటులనే జ్ఞానము భక్తి వీనికి విరోధములగు పాపములు పోగొట్టి వీనివృద్ధిచేయును.

౨౧. వ్యాఖ్యానము—అనగా, పైనచెప్పిన కర్మ, జ్ఞాన, భక్తివలె కష్టసాధ్యము, స్వరూపవిరోధముకాక, సులభమై స్వరూపానురూపమైన ప్రపత్తి ఉపాయములో ప్రవేశించినవానికి తదనురూపమైన భగవత్ పారతంత్ర్య రూపస్వరూపజ్ఞానమును విశదముగా కలిగించి, అర్థానుసంధానాదులద్వారా పొద్దుపుచ్చుటకు హేతువై, ప్రతిపాద్యవస్తువునవలె, స్వయంభోగ్యముగ నుండుటచేత, భోగమునకును హేతువుగను నుండునను.

౨౨. మూ.—గ్రహించవలసిన అర్థమంతయు దీనిలోనే ఇమిడిఉండును.

౨౩. మూ.—అదేమనగా అర్థపంచకము.

౨౪. మూ.—పూర్వాచార్యులు దీని అర్థము గ్రహించుటకుపూర్వము తాము జన్మించినటులనే తలంచలేదు. దీనిలో అర్థజ్ఞానము కలిగిన పిదప దీనివిడిచి ఇంకొకదానిచేత కాలక్షేపము చేసి యెఱుంగరు.

౨౫. మూ.—వాచకమునకంటె వాచ్యములో ప్రవేశించుటకు కారణము, ఈశ్వరుడే ఉపాయోపేయమని తలంచి ఉండుట.

---

౨౨. వ్యాఖ్యానము—అర్థము స్పష్టము

౨౩. వ్యాఖ్యానము—స్వస్వరూప, పరస్వరూప, పురుషార్థస్వరూప, ఉపాయస్వరూప, విరోధిస్వరూపము అర్థపంచకము అనుట.

శ్లో॥ ప్రాప్యస్య బ్రహ్మణోరూపం ప్రాప్తుశ్చ ప్రత్యగాత్మనః ।
ప్రాప్త్యుపాయం ఫలం ప్రాప్తే స్తథా ప్రాప్తివిరోధిచ ॥

శ్లో॥ వదంతి సకలా వేదా స్సేతిహాస పురాణకాః ।
మునయశ్చ మహాత్మానో వేదవేదార్థవేదినః ॥

అనినటుల సకలవేదశాస్త్రములు ప్రతిపాదించునది యీయర్థపంచకమునే యగుటచేత, తత్సంగ్రహమైన యీమంత్రమునకును ప్రతిపాద్యము యీయర్థపంచకమేను. ఈ మంత్రము, ప్రణవముచేత ప్రత్యగాత్మస్వరూపమును, నమస్సుచేత విరోధిఉపాయస్వరూపములను, నారాయణ పదముచేత పరస్వరూపమును, దానిలోనుండు చతుర్థి ప్రత్యయముచేత ఫలస్వరూపమును ప్రతిపాదించుచున్నది.

---

౨౪. వ్యాఖ్యానము—వేదశాస్త్రములు, ఆళ్వారుల శ్రీసూక్తులు మొదలగువానిచేత పాప్తిస్థుపుచ్చుటలోను యీమంత్రార్థమును తలచే అనుసంధించుటచేత, యింకొక గ్రంథమును వారు గమనించలేదని విశదమగుచున్నది.

---

౨౫. అవతారిక—వాచకశక్తి సమస్తమును సాధించి యిచ్చునదిగ ఉండినను దీనియొక్క వాచ్యుడైన సర్వేశ్వరునివిషయమై నీను ఆశ్రయించుటకు కారణము యెట్టిదని తెలుపబడుచున్నది.

౨౬. మూ—ఈ మంత్రములో ప్రతిపాదింపబడిన విషయము (౧) స్వరూపము, స్వరూపానురూపమైన ప్రాప్యము మరియు (౨) స్వరూపము ఉపాయము ఫలము అనునే.

వ్యాఖ్యానము—అనగా, సర్వఫలమునకును స్వయంసాధనముగను, సాధనాంతరములకును సహకారిగ ఉండి పూర్తిచేయుచుండుటకు వీనియొక్క వాచకశక్తి తగియున్నది. ఇంతకంటె క్రిందచెప్పినరీతిగ యీమంత్రముయొక్క వాచ్యములో పూర్వాచార్యులు ప్రవేశించుటకు కారణము ఉపేయాంతరములో ఆసక్తికలవారై దీని సాధనముగ ఉంచుకొని సాధించుట. ఉపాయాంతరపరులై దీని సహకారిగ ఉంచుకొని సాధించుట. ఈరెండు మార్గములవలెకాక ఈశ్వరుడే ఉపాయోపేయములు రెండును అని ప్రతిపత్తిచేసియుండుట.

ఏతావతా ప్రబంధేన—తిరుమంత్రముయొక్క గౌరవమునకు తగినటుల అని ప్రారంభించి, ఇంతవరకు, దీని తోచినటుల అనుసంధించరాదనునట్టి దీని వైభవమును, ఈశ్వరుడు తానే ఆచార్యుడుగను శిష్యుడుగనునుండి దీని ప్రకాశించి అనుగ్రహించినందున దీనికి కలిగిన గౌరవమును, సకలశాస్త్రములలోను, సకలమంత్రములలోను, వాచ్యమునకంటె యీమంత్రమునకుగల అధిక్యతను, అక్రమముగ చెప్పినను తనకార్యము చేయునట్టి అధిక్యతను, అపేక్షించిన సకలఫలములు యిచ్చునట్టి మాహాత్మ్యమును, కర్మాద్యుపాయ సహకారిత్వరూపమైన ఉత్కర్షతను, తెలిసికొనవలసిన సకల అర్థములు ప్రతిపాదించుటచేత కలిగిన మాహాత్మ్యమును, దీనికి ప్రతిపాద్యమైన అర్థగౌరవ విశేషమును చెప్పుటచేత యీమంత్రముయొక్క ప్రభావమును, అందరు గ్రహించురీతిగ, విశదపరచిరి.

---

౨౬. అవతారిక—ఈమంత్రమునకు వాక్యార్థము రెండువిధములుగ తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా ఈమంత్రములో చెప్పబడిన అర్థము యీ ఆత్మయొక్క శేషత్వ పారతంత్ర్యములగు స్వరూపము, ఆస్వరూపమునకు అనుగుణమైన కైంకర్యము ప్రాప్యము. మరియు, శేషత్వముగనుండు స్వరూపము, ఆస్వరూపమునకు అనుగుణమైన ఉపాయము, ఉపాయముద్వారా లభించిన ఫలము అనియు చెప్పబడినది.

ఈరెంటిలో మొదటి యోజనలో— ప్రణవ నమస్సులచేత స్వరూపము, నారాయణపదముచేత ప్రాప్యము చెప్పబడినది. రెండవ యోజనలో ప్రణవముచేత శేషత్వము, నమస్సుచేత ఉపాయము, నారాయణపదముచేత ఫలము చెప్పబడినది.

౨౭. మూ—ఫలము ఉండునట్టి ప్రకారము ప్రమేయశేఖరములోను, అర్చిరాదిగతిలోను చెప్పబడెను.

౨౮. మూ—ఈ తిరుమంత్రము యెనిమిది తిరుఅక్షరములుగను, మూడుపదములుగను ఉండును.

౨౯. మూ—మూడుపదములు మూడు అర్థములను తెలుపుచున్నవి.

౩౦. మూ—అనగా, శేషత్వము, పారతంత్ర్యము, కైంకర్యము అని.

౩౧. మూ—దీనిలో మొదటిపదము ప్రణవము.

---

౨౭. అవతారిక— ఫలస్వరూపము వివరింపబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, ఈయాత్మయొక్క ప్రాప్యమైన ఫలము అర్చిరాదిమార్గముద్వారా పరమపదమునకు పోయి, పరిపూర్ణమైన భగవదనుభవముచేసి, ఆయనుభవముద్వారా కలిగిన ప్రీతిచే ప్రేరేపింపబడినవాడై, చేయునట్టి ఆశేషవృత్తియగుటచేత అది ఉండుప్రకారము సంగ్రహముగ ప్రమేయశేఖరములోను, విశేషముగ అర్చిరాదిగతి యను ప్రబంధములోను విశదముగ చెప్పబడినది.

---

౨౮. వ్యాఖ్యానము—ఓం ఇత్యేకాక్షరం, నమ ఇతి ద్వే అక్షరే, నారాయణాయేతి పంచాక్షరాణి, ఇత్యష్టాక్షరం ఛందసా గాయత్రీచేతి, ఓం ఇత్యగ్రేవ్యాహరేత్, నమ ఇతి పశ్చాత్, నారాయణాయే త్యుపరిష్టాత్, అనినటుల యెనిమిదితిరుఅక్షరములుగను, మూడు పదములుగను ఉండును.

---

౨౯. వ్యాఖ్యానము—అర్థము స్పష్టము.

---

౩౦. వ్యాఖ్యానము—అర్థము స్పష్టము.

---

౩౧. వ్యాఖ్యానము—ఇందుకు ప్రమాణము శ్రుతి.

శ్లో॥ ఓ మిత్యగ్రే వ్యాహరేత్॥ అదికాక స్మృతి.

శ్లో॥ ప్రణవాద్యం నమోమధ్యం నారాయణపదాన్తికమ్।
మన్త్రమష్టాక్షరం విద్యాత్సర్వసిద్ధికరం నృణామ్॥

---

౩౨. మూ—ఇది అ ఉ మ అని మూడు తిరుఅక్షరములుగ నుండును.

౩౩. మూ—మూడు భాండములలో పెరుగు నిండించి, కవ్వముతో చిలికి వెన్న తీసినటుల, మూడు వేదములనుండి ఈ మూడు అక్షరములు గ్రహించబడినవి.

౩౪. మూ—కనుక, యీతిరుమంత్రము సకల వేదసారము.

---

౩౨. వ్యాఖ్యానము—ఈప్రణవమే అసంహితాకారముచేత మూడు అక్షరములై మూడు పదములుగ మూడు అర్థములను ప్రకాశింపచేయునదిగను, సంహితాకారముచేత ఏకాక్షరమై, ఏకపదమై, ఏకార్థకప్రకాశకమై ఉండును.

---

౩౩. అవతారిక—ఈయక్షరముల ఉత్పత్తిక్రమము సదృష్టాంతముగ వివరించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, భూ రితి ఋగ్వేదా దజాయత, భువ ఇతి యజుర్వేదాత్, సువ రితి సామవేదాత్, తాని శుక్రాణ్యభ్యతపత్, తేభ్యోపి తప్తేభ్య స్త్రియో వర్ణా అజాయన్త, అకార ఉకార మకార ఇతి, తా నేకథా సమభర త్తదేతదోమితి, అనియు,

శ్లో॥ అకారంచా ప్యుకారంచ మకారంచ ప్రజాపతిః।
వేదత్రయా న్నిరబృహ ద్భూ ర్భువ స్స్వరితీతిచ ॥ అనియు,

శ్రుతిస్మృతులలో చెప్పబడినటుల ఋగ్యజుస్సామరూపమైన మూడు వేదముల నుండి భూః భువః సువః అనునట్టి వ్యాహృతి త్రయమును చూపి, ఆవ్యాహృతి త్రయమును, బంగారమును కరిగించి కడ్డిగ పోసించినటుల, తన సంకల్పముచేత పోసించి, వానినుండి అ కార, ఉ కార, మ కారములను అక్షరములు మూడును క్రమముగ తెలియునటుల చేసి, యిటుల సర్వేశ్వరుడు సముద్ధరించిన క్రమము తలచి, మూడు పాత్రలలో నుండు పెరుగును వెవ్వేరుగ చిలికి దాని సారమైన వెన్నను తీసి ముద్దచేసినటుల, మూడు వేదములనుండి యీ మూడు అక్షరములను దీసినటుల చెప్పబడినది.

---

౩౪. వ్యాఖ్యానము—అనగా, ఏతావతా ప్రబంధేన అని ప్రారంభించి యింతవరకు యీ మంత్రముయొక్క వాక్యార్థము, అక్షరసంఖ్య, పదసంఖ్య, యీ మూడు పదములు మూడు అర్థములు ప్రతిపాదించుననుట, వానిలో మొదటి పదము యిదియనుట,

౩౪. మూ—దీనిలో అకారము సకలశబ్దములకు కారణమై నారాయణ పదమునకు సంగ్రహముగ నుండుటచేత సకల జగమునకును కారణమై సర్వరక్షకుడైన యెంబెరుమానును చెప్పుచున్నది.

అదే మూడు అక్షరములుగ నుండుననుట, ఆమూడు అక్షరములు మూడు వేదములసారముగ ఉత్పత్తియగుటచేత, తత్సముదాయమైన ప్రణవము సకలవేదసారము అనుటయు తెలుపబడెను.

---

౩౫. వ్యాఖ్యానము—అనగా, ఈ మూడు అక్షరములలోను మొదటిది అగు అకారము,

(౧) శ్లో॥ నామరూపంచ భూతానాం కృత్యానాంచ ప్రపంచనమ్।
వేదశబ్దేభ్య ఏవాదౌ దేవాదీనాం చకార సః॥

అని లౌకిక సకలశబ్దములకు వేదము కారణమై,

(౧) శ్లో॥ ప్రణవాద్యా స్తథా వేదాః ప్రణవే పర్యవస్థితాః।
వాఙ్మయం ప్రణవ స్సర్వం తస్మాత్ప్రణవ మభ్యసేత్॥

(౨) శ్లో॥ ఓంకార ప్రభవా వేదాః ఓంకార ప్రభవా స్వరాః।
ఓంకార ప్రభవం సర్వం జగత్ స్థావరజంగమమ్॥

ఇత్యాదులలో చెప్పబడినటుల, ఆవేదములకు ప్రణవము కారణమై 'తస్యప్రకృతిలీనస్య' అనినటుల అప్రణవమునకు తాను కారణముగనుండుటచేత 'అకారోవై సర్వావాక్'

శ్లో॥ సమస్తశబ్దమూలత్వా దకారస్య స్వభావతః।
సమస్తవాచ్యమూలత్వా ద్బ్రహ్మణోపి స్వభావతః।
వాచ్యవాచకసంబన్ధ స్తయోరర్థాత్ప్రతీయతే॥

అనినటుల, సకలశబ్దములకు కారణమై సర్వేశ్వరుడు సమస్తవస్తుశరీరతయా సర్వరక్షకుడుగ నుండునట్టి ప్రకారమును ప్రతిపాదించు నారాయణపదమునకు సంగ్రహముగనుండుటచేత 'యతోవా ఇమాని భూతాని జాయంతే, ఏన జాతాని జీవంతి' 'సఏవ సృజ్య స్సచ సర్గకర్తా సఏవ పాత్యత్తిచ పాల్యతేచ' ఇత్యాదులలో చెప్పినటుల జగత్తుకంతయు కారణమై, అందరికిని రక్షకమై ఉండు ఎంబెరుమానును చెప్పుననుట. దీనిచేత యీయక్షరములో ప్రకృత్యర్థమైన కారణత్వము, ధాత్వర్థమైన రక్ష

౩౬. మూ—రక్షించుట అనగా విరోధులను పోగొట్టుటయు, అపేక్షితమును యిచ్చుటయు.

౩౭. మూ—ఈ రెండును చేతనుల అంతస్థుకు తగినటుల ఉండును.

౩౮. మూ—సంసారులకు విరోధి శత్రువేధ మొదలగునవి, అపేక్షితములు అన్నపానాదులు. ముముక్షువులకు విరోధి సంసారసంబంధము, అపేక్షితము పరమపదప్రాప్తి. ముక్తులకు నిత్యులకు విరోధి కైంకర్య హాని, అపేక్షితము కైంకర్య వృద్ధి.

కత్వము చెప్పబడినది. ఈ అకారమునకు నారాయణ పదసంగ్రహతయా రక్షకవాచిత్వము చెప్పనపుడు ధాతుసిద్ధవేషమును అవలంబించెనని చెప్పవలయు ననుట.

౩౬. అవతారిక—రక్షించుట యెట్టిదని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనిష్టనివర్తకము, ఇష్టప్రాపకము అని రక్షించుట రెండు ప్రకారములుగ నుండుటచేత, ఈశ్వరుడు చేతనులను రక్షించుట, వారికి దుఃఖము కలిగించువిరోధులను పోగొట్టి సుఖము కలిగించు అపేక్షితములను యిచ్చుట అనుట.

౩౭. అవతారిక—వీని విరోధులను అపేక్షితములను వివరించుచున్నారు.

వ్యాఖ్యానము—ఈ కార్యము చేతనుల అంతస్థుకు తగినటుల జరుగును.

౩౮. వ్యాఖ్యానము—దీని విశదపరచుచున్నారు. (౧) దేహమే ఆత్మ యను అభిమానము శబ్దాదివిషయానుభవముగల సంసారులకు నివర్తించవలసిన విరోధి శత్రువులచే కలుగు బాధ యిత్యాదులనుట. ప్రాప్యమైన అపేక్షితము అన్నపానాదులు మొదలగునవి. శత్రుపీడాదులు అనుటలో ఆదిశబ్దముచేత ఆధి వ్యాధి మొదలగువానిచేత కలుగు పీడ చెప్పబడినది. అన్నపానాదులు అనుటలో ఆదిశబ్దముచేత పూలు, వస్త్రము, ఆభరణములు, అంగరాగము, ఆంగనాలింగనాదులు చెప్పబడినవి.

(౨) ముముక్షువులకు—అనగా, సంసారములో సారము లేదని తలచి, పరమపదమునకు పోవుటకు కోరిన ముముక్షువులకు నివర్తికావలసిన విరోధి విపరీతజ్ఞానము, దురాచారము, అభాసమైన శరీరము, వీనితోడ యీలోకములో ఉండుట అనునట్టి సంసారసంబంధము. ప్రాప్యమైన అపేక్షితము భగవదనుభవాదులకు అనుకూలమైన పరమపదమును పొందుట.

౩౯. మూ—ఈశ్వరుడుతప్ప తదితరులు రక్షకులు కారని ప్రపన్నపరిత్రాణములో చెప్పబడినది.

౪౦. మూ—రక్షించునపుడు పిరాట్టిసన్నిధి కావలసి యుండుటచేత దీనిలో శ్రీ సంబంధము అనుసంధేయము.

---

(3) ముక్తులకు—అనగా, నివృత్తసంసారులుగను, అస్పృష్టసంసారగంధులుగను భగవదనుభవజనిత ప్రీతిచే చేయబడిన కైంకర్యపరులుగను ఉండు ముక్తులకు నిత్యులకు విరోధి తనకు తగిన శేషియైన సర్వేశ్వరునితిరువడిలో స్వరూపానురూపముగ చేయుటకు కోరిన కైంకర్య విచ్ఛేదము అపేక్షితము ఉత్తరోత్తర కైంకర్యము చేయునట్టి కైంకర్యవృద్ధి. ఈరీతిగ అధికారికి తగినటుల విరోధిని పోగొట్టి, అపేక్షితమును యిచ్చుటచేత ఈశ్వరుడే సర్వరక్షకుడని చెప్పబడినది.

---

౩౯. అవతారిక—లోకములో తలిదండ్రులు దేవతాంతరములు రక్షకులు కారని చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, నిరుపాధికబంధువై, సర్వకాలము చేయి విడువక కాపాడుచుండు సర్వేశ్వరుడుతప్ప ఔపాధిక బంధువులైన తలిదండ్రులు, దేవతాంతరములు రక్షకులు కారనుట సహేతుకముగ ప్రపన్నపరిత్రాణమను గ్రంథములో చెప్పబడినది.

---

౪౦. అవతారిక—అర్థబలముచేత సర్వేశ్వరునికి శ్రియఃపతిత్వము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా,

శ్లో॥ లక్ష్మ్యా సహ హృషీకేశో దేవ్యా కారుణ్యరూపయా ।
రక్షక స్సర్వసిద్ధాంతే వేదాంతేపిచ గీయతే॥

అనునటుల, రక్షకుడైన యీశ్వరుడు చేతనులను రక్షించునపుడు వీరి అపరాధములను గమనించియైనను, వారిస్వాతంత్ర్యముచేతనైనను, ఉపేక్షించకుండునటుల చేయుటకు తగిన కృపను కలిగించుటకై ఉండు పురుషకారభూతయైన పిరాట్టిసన్నిధి అపేక్షితమైనందున రక్షకుడైన ఆయనను చెప్పునట్టి యీ అకారములో ఆయనయొక్క లక్ష్మీసంబంధము అనుసంధేయమనుట. లక్ష్మీ అని చెప్పక శ్రీ యనుట శ్రయత ఇతి శ్రీః అనినటుల అతనికి నిత్యసేవ చేయుటవలన అతనితో యీమెకుగల అవినాభావము, శ్రీయత ఇతి శ్రీః అనునటుల చేతనులకు యీమె నిత్యసేవ్యగా ఉండుట తోచుటకును.

౪౧. మూ—ఈవిషయములో భగవత్సేనాపతి మిశ్రర్ అనువారి వాక్యము ఆమె అతనిరొమ్మును విడిచినకదా యీ యక్షరమును విడుచుట.

౪౨. మూ—భర్తయొక్క పడకను, శిశువుయొక్క ఉయ్యాలను విడువకుండునట్టి తల్లివలె, ప్రథమ చరమ పదములను విడువక ఉండు రీతి.

౪౩. మూ—శ్రీనందగోపుని కృష్ణుని విడువని యశోదపిరాట్టివలె.

౪౪. మూ—ఒకమనిషిని తనపనిలోకి పుచ్చుకొనునపుడు తనభార్యకు

---

౪౧. అవతారిక—ఇందుకు ఆప్తవచన ప్రమాణము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, ఇచట, జ్ఞానాధికులైన శ్రీసేనాపతి జీయరు చెప్పవార్త. అతనిరొమ్ములో నిత్యవాసము చేయు యీమె ఆరొమ్ము విడిచిపోయినకదా అతని ప్రతిపాదించునట్టి యీ అక్షరమును విడిచి పోవుట అనుట.

---

౪౨. అవతారిక—ఇంకను యీయర్థమును విశదపరచుచున్నారు.

వ్యాఖ్యానము—శేషభూతయగు తనస్వరూపమునకు తగినటుల భర్తను సంతోషపరచుటకై అతనిపడకను విడువక, రక్షకయైన తనస్వరూపమునకు తగినటుల, రక్షించుటకు శిశువుయొక్క ఉయ్యాలను విడువక ఉండు తల్లివలె యీమె భర్తయగు యీశ్వరునికి ప్రతిపాదకముగనుండు ప్రథమపదమైన అకారమును, ప్రజాభూతులైన చేతనులను ప్రతిపాదించునట్టి చరమపదమైన మకారమును, ఆయావిషయములలో తనకు గల సంబంధమునకు తగినటుల, సంతోషపరచుట రక్షించుటకొరకై విడువక ఉండు రీతి అనుట.

---

౪౩. అవతారిక—ఇందుకు దృష్టాంతము తెలుపబడుచున్నది.

వ్యాఖ్యానము—భార్యయైన తనస్వరూపానుగుణముగ సంతోషపెట్టుటకై భర్తయగు శ్రీనందగోపుని విడువక, తల్లియగు తనస్వరూపమును విడువక రక్షించుటకై పుత్రుడైన కృష్ణుని విడువక మధ్య వసించునట్టి యశోదపిరాట్టివలె ప్రథమ చరమపదవాచ్యులైన యీశ్వర చేతనులను యిద్దరిని విడువక యీమె వర్తించుట అనుట.

---

౪౪. వ్యాఖ్యానము—అనగా, లోకములో ఒకడు దాసదాసీలను పనిలో నుంచుకొనునపుడు తనపేరిటనే పత్రము వ్రాసికొనునుగాని, తనగృహిణికి అని వ్రాసికొను

అని పత్రమువ్రాసికొనుటలేదు. అయినను, అతడు పనిచేయుట భా
ర్యకేను. అటులనే, మనము పిరాట్టికి అడిమెగ ఉండవలయుననుట.

౪౭. మూ—కనుక, ఎంబెరుమానును విడిచిఉండు స్థితి పిరాట్టికి లేదు.

౪౮. మూ—ప్రభ ప్రభావానును, పుష్పము పరిమళమును, వలె.

టలేదు. అయినను, అడిమె పని చేయుట గృహిణికేను. అటులనే ఈశ్వరశేషత్వమును మాత్రము అకారము చెప్పినను మనము పిరాట్టికిని దాసులుగ ఉందునటులనే అర్థము.

౪౭. వ్యాఖ్యానము—అర్థము స్పష్టము.

౪౮. అవతారిక—వీరికి పృథక్ స్థితి లేదనుటకు రెండు దృష్టాంతములు చెప్ప బడుచున్నవి.

వ్యాఖ్యానము—ప్రభకు ప్రభావానునికి వేరుపడియుండుట లేనటులను, పుష్ప మునకు పరిమళమునకు వేరుపడియుండుట లేనటులను అనుట.

శ్రీవాల్మీకిరామాయణము సుందరకాండలో రావణునితో జానకి యిటు లనిరి.

శ్లో॥ శక్యా లోభయితుం నాహ మైశ్వర్యేణ ధనేనవా ।
అనన్యా రాఘవే ణాహం భాస్కరేణ ప్రభా యథా ॥

శ్రీవాల్మీకిరామాయణము యుద్ధకాండలో బ్రహ్మాదులతో రాముడు యిటులను చున్నారు.

శ్లో॥ అనన్యాహి మయా సీతా భాస్కరేణ ప్రభా యథా ।
విశుద్ధా త్రిషు లోకేషు మైథిలీ జనకాత్మజా ॥

అని సీతాపిరాట్టి, శ్రీరాముడు యిద్దరు చెప్పిరి. శ్రీగుణరత్నకోశములో,

శ్లో॥ తవస్వర్యాదీశం స్పృశతికమలే మజ్గళపదం ।
తవేదం నోపాధేరుప నిపతితం శ్రీరసియతః ।
ప్రసూనం పుష్యంతీమపి పరిమళర్ద్ధిం జగదిషు ।
ర్నచైవస్త్వా దేవం స్వదత ఇతి కశ్చిత్కల్పయతే ॥

అనుటలోను ఈశ్వరుని పుష్పముగను, పిరాట్టిని పరిమళముగను భట్టరు తెలిపి నందున, పుష్పపరిమళములకువలె వీరికి పృథక్స్థితి (ప్రత్యేకించియుండుట) లేదనుట.

౪౭. మూ—కనుక, ఈకూడిక మనకు ఉద్దేశ్యమైనది.
౪౮ మూ—దీనిలో చతుర్థి వచ్చి పోవును.
౪౯. మూ—చతుర్థి వచ్చినది యెటుల.
౫౦. మూ—నారాయణపదమునకు సంగ్రహముగ ఉండుటచేత.
౫౧. మూ—దీనిచేత ఈశ్వరునికి శేషమనుట.
౫౨. మూ—శేషత్వము దుఃఖరూపమని కదా లోకములో ప్రతీతి.

---

౪౭. వ్యాఖ్యానము—ఈకూడిక ఉద్దేశ్యమనుటచేత వీరిలో ఒకరిని విడిచి ఒకరిని కోరుట మనకు అనుకూలము కాదనుట- వీరిద్దరిని వేర్వేరుగ కోరినచో రావణ శూర్పణఖలకువలె అనర్థమే యగును. ఇద్దరిని కోరినపుడు కదా శ్రీవిభీషణ ఆళ్వారువలె సుఖపడనగును.

---

౪౮. వ్యాఖ్యానము—దీనిలో చతుర్థివచ్చి సుపాం సులుక్ ఇత్యాది వ్యాకరణ సూత్రములచేత లోపించును అనుట.

---

౪౯. వ్యాఖ్యానము—విభక్తులన్నియు ఉండగా దీనికి చతుర్థి వచ్చుట ఏల.

---

౫౦. వ్యాఖ్యానము—అనగా, యీ అకారము చతుర్థి అంతమైన నారాయణపదమునకు సంగ్రహముగ నుండుటచేత దీనిలోను చతుర్థి వచ్చిన దనుట. ఇటులకానిచో యీ అకారమునకు నారాయణపదమునకు సంగ్రహత్వము వివరణత్వము సిద్ధించ దనుట.

---

౫౧. వ్యాఖ్యానము—అనగా, ఈచతుర్థి తాదర్థ్య చతుర్థి అగుటచేత జీవుడు ఈశ్వరునికి శేషమని తెలుపుచున్నది.

---

౫౨. వ్యాఖ్యానము—

(౧) సర్వం పరవశం దుఃఖం సర్వ మాత్మవశం సుఖం ।
ఋతామృతాభ్యాం జీవేత మృతేన ప్రమృతేనవా ।
సత్యానృతాభ్యాం జీవేత నశ్వవృత్త్యాకదాచన ॥

(౨) ఋతముఞ్ఛసిలం ప్రోక్తం అమృతం స్యాదయాచితం ।
మృతన్త్వాయాచితం భైక్షం ప్రమృతం కృషి రుచ్యతే ।
సత్యానృతన్తు వాణిజ్యం శ్వవృత్తి ర్నీచసేవనం ॥

(3) సేవా శ్వవృత్తి ర్వ్యాఖ్యాతా తస్మాత్తాం పరివర్జయేత్ ॥

౫౩. మూ—ఆనియమనము లేదు. తనకు ప్రేమగల విషయములో శేషముగనుండు రీతి సుఖముగ ఉండుటచేత.

౫౪. మూ— అ కారములో కల్యాణగుణములు చెప్పుటచేత యీ శేషత్వము గుణముచేత లభించినది.

౫౫. మూ—శేషత్వమే ఆత్మకు స్వరూపము.

అను లౌకిక న్యాయముచేత శేషత్వమును దుఃఖముగ తలచియుండువారు చేయు ప్రశ్నమును అనువాదించుచున్నారు.

---

౫౩. అవతారిక—అందుకు బదులు చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, లోకములో అభిమతవిషయమునకు శేషముగనుండు స్థితి సుఖముగ ఉండుటచేత. శేషత్వము దుఃఖరూపమే యను నియమము లేదు.

---

౫౪. వ్యాఖ్యానము—ఈశ్వరునియొక్క రక్షకత్వప్రతిపాదకమైన అ కారములో రక్షణోపయోగియైన కల్యాణగుణములను చెప్పుటచేత ఈశ్వరునివిషయమైన యీ శేషత్వము, ఆగుణములనుపట్టి వచ్చినదనుట- కనుక, ఇదియును సుఖరూపముగ నుండుటకు కొరతే లేదని తాత్పర్యము.

---

౫౫. అవతారిక—ఔపాధికమైన యీ శేషత్వము స్వరూపముకాదే అను శంకను పరిహరించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ప్రేమగలచోట దీనియొక్క సుఖరూపత్వమునకు గుణకృతత్వమును హేతువుగ చెప్పుటచేత, ఆగుణకృతత్వము ఈశ్వరునివద్ద కలదు అనుటకు చెప్పబడెనే కాని, నిజము విచారించినటులైతే,

శ్లో॥ స్వత్వ మాత్మని సంజాతం స్వామిత్వం బ్రహ్మణి స్థితమ్।
ఉభయో శ్శేషసంబంధః నపరోభిమతో మమ॥
సోఽజ్ఞపనశ్చాయదితే స్వసత్తాయాంస్పృహాయది.

శ్లో॥ ఆత్మదాస్యం హరే స్స్వామ్యం స్వభావంచ సదా స్మర॥

శ్లో॥ దాసభూతా స్స్వతస్సర్వే హ్యాత్మానః పరమాత్మనః।
నాన్యథా లక్షణం తేషాం బంధే మోక్షే తథైవచ॥

౫౬. మూ—శేషత్వమే లేనపుడు స్వరూపమే లేదు.

౫౭. మూ—ఆత్మాపహారమనగా స్వతంత్రుడను అని తలచుట- స్వతంత్రుడను అని తలచునపుడు లేకపోవును.

౫౮. మూ—స్థానప్రమాణముచేత ఉ కారము అవధారణార్థము.

ఇత్యాదులలో యీ శేషత్వము ఆత్మకు స్వాభావికమని చెప్పుటచేత శేషత్వమే ఆత్మకు స్వరూప మనుట.

---

౫౬. వ్యాఖ్యానము—శేషత్వమే అను అవధారణము యేల చేయవలయును- జ్ఞానానందస్వరూపమైన ఆత్మకు, ఆ శేషత్వము లేకపోయినను స్వరూపము లేదో అనుటకు ఉత్తరము చెప్పుచున్నారు.

---

౫౭. అవతారిక—శేషత్వము లేనపుడు ఆత్మాపహారరూపమైన స్వాతంత్ర్యబుద్ధి కలుగుటచేత, స్వరూపము చెడిపోవును అని పైరెండు వాక్యములచేత తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా,

శ్లో॥ యోన్యథా సన్త మాత్మాన మన్యథా ప్రతిపద్యతే।
కిం తేన నకృతం పాపం చోరేణాత్మాపహారిణా ॥

అని సర్వపాపములకు కారణముగ చెప్పిన ఆత్మాపహారము తనస్వరూపము స్వతంత్రం అని తలచుట. స్వతంత్రము కలిగినపుడు ‘ అసన్నేవ ’ అనినటుల స్వరూపము లేకపోవును అనుట. కనుక శేషత్వము లేనపుడు స్వరూపమే లేదనుటలో ప్రత్యవాయము లేదు అని తాత్పర్యము.

ఏతావతా ప్రబంధేన ప్రకృతి అర్థమైన ఈశ్వరుని కారణత్వము, ధాత్వర్థమైన రక్షకత్వము, అర్థబలముచేతవచ్చిన శ్రియఃపతిత్వము, ప్రత్యయసిద్ధమైన చేతన: శేషత్వ ప్రతిసంబంధియైన శేషిత్వము అను అ కారముయొక్క అర్థము చెప్పి ముగించబడినది.

---

౫౮. అవతారిక—పిదప, మధ్యమాక్షరమైన ఉ కారమునకు అర్థము చెప్పుటకు ప్రారంభించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ‘ తదేవ భూతమ్ ’ ‘ తదుభవ్యమా ఇదం ’ అనియు, ‘ తదేవాగ్నిః ’ ‘ తద్వాయుః ’ ‘ తత్ సూర్యః ’ ‘ తదు చంద్రమాః ’ ఇత్యాదుల

౫౯. మూ—దీనిచేత తదితరులకు శేషముకాదు అనుట.

౬౦. మూ—పెరియపిరాట్టియారుకు శేషమైనదనియును చెప్పెదరు.

లో ఏ కారస్థానములో ఉ కారమును ప్రయోగించుటచేత స్థానప్రమాణముచేత ఉ కారము అవధారణార్థముగ ఉండును.

---

౫౯. అవతారిక—అవధారణమునకు అర్థము అయోగవ్యవచ్ఛేదముగను, అన్యయోగవ్యవచ్ఛేదముగను అగుటచేత యీ అవధారణముచేత చెప్పబడినది యెట్టి అర్థము అని చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, అవధారణవాచకమైన యీ ఉ కారముచేత క్రింద ఈశ్వరశేషముగ చెప్పబడిన యీ ఆత్మ అన్యులకు శేషముకాదనుటను చెప్పుచున్నదనుట. చతుర్థిచేత ఈశ్వరశేషత్వము చెప్పబడినందున అన్యశేషత్వము యెటుల సంభవించుననుటలో—లోకములో ఒకనికి శేషమైన గృహక్షేత్రపుత్రదాసాదులు మరికొందరికి శేషముగనుండుట అగుపడుచుండుటచేత, అట్టిశేషత్వము యీచోటను కలదో అని శంక కలుగునుకదా. కనుక, యిట్టి అన్యశేషత్వము యిచట లేదనుట ఉ కారము ప్రతిపాదించుచున్నది.

---

౬౦. అవతారిక—పైనచెప్పినటులకాక, యీ ఉ కారముచేత లక్ష్మీశేషత్వము చెప్పుచున్నదనువారును కలరు.

శ్లో॥ అకార శ్చిత్స్వరూపస్య విష్ణో ర్వాచక ఇష్యతే ।
ఉకార శ్చిత్స్వరూపాయా శ్శ్రియోవాచి తథా విదుః ॥
మకారస్తు త్సయోర్దాస ఇతి ప్రణవలక్షణమ్ ॥ అనియు,
శ్లో॥ అకారేణోచ్యతే విష్ణు స్సర్వలోకేశ్వరో హరిః ।
ఉద్ధృతా విష్ణునా లక్ష్మీ రుకారేణోచ్యతే సదా ॥
మకారస్తు తయోర్విప్ర శ్రీనారాయణయో స్సదా ।
ఆత్మన శ్శేష భూతస్య వాచక శ్శ్రుతిచోదితః ॥

అని యిత్యాదులచేత భగవచ్ఛాస్త్రములలో అ కారమును భగవద్వాచకముగను, ఉ కారమును లక్ష్మీవాచకముగను, మ కారమును తదుభయశేషభూత జీవవాచకముగను చెప్పినందున ఉ కారమునకు అవధారణ వాచకముగ చెప్పక లక్ష్మీవాచకముగ గ్రహించి యీ ఉ కారముచేత పెరియపిరాట్టియారుకు శేషమైనదనియు కొందరు నిర్వహించెదరు.

౬౧. మూ—దానికంటె అన్యశేషత్వము లేకుండుటే ముఖ్యము.

౬౨. మూ—దేవతలకు యోగ్యమైన పురోడాశమును కుక్కకు వేసినటుల, ఈశ్వరునికి శేషమైన ఆత్మవస్తువును సంసారులకు శేషము చేయుట.

౬౩. మూ—భగవత్ శేషత్వమునకంటె అన్యశేషత్వము లేక ఉండుటె ముఖ్యము.

౬౪ మూ—మరిచియు తదితరులను సేవించనివారు అనుటచేత.

---

౬౧. వ్యాఖ్యానము—పెరియపిరాట్టియారుకు శేషమనుటకంటె క్రిందచెప్పిన భగవచ్ఛేషత్వమునకు విరోధియైన అన్యశేషత్వము లేకుండుటయు ముఖ్యమైనసంగతి యనుట.

---

౬౨. అవతారిక—అన్యశేషత్వము క్రూరమనుట సదృష్టాంతముగ చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈశ్వరునికి శేషమైన ఆత్మవస్తువును సర్వప్రకారముల చేతను హేయులైన సంసారులకు శేషము చేయుట, ఆరాధ్యులగు ఇంద్రాదిదేవతలకు భోగ్యముగను యోగ్యముగను ఉండు పురోడాశమును దర్శనస్పర్శనాదులకు తగని మిగుల హీనమైన కుక్కకు వేసినటుల అనుట.

---

౬౩. అవతారిక—క్రిందచెప్పిన అర్థమును విశదపరచుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, లక్ష్మీశేషత్వమునకంటె అన్యశేషత్వము లేకుండుటే ప్రధానమనుటకాదు. భగవత్ శేషత్వమునకంటెను అన్యశేషత్వము లేకుండుటే ఆత్మకు ప్రధానాపేక్షిత మనుట.

---

౬౪. అవతారిక—దీనికి ప్రమాణము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, యమకింకరసంవాదమును తెలిపిన తిరుమழிశై ఆళ్వారుయొక్క పాశురములో భాగవత లక్షణము చెప్పుసందర్భములో సర్వేశ్వరునియొక్క పేరు మరచినవారైనను, అన్యదేవతలను ఆశ్రయించనివారు భాగవతులేను అని చెప్పియుండుటచేత.

౬౫. మూ.—దీనిచేత తనకును యితరులకును యోగ్యము కాదనుట.

౬౬. మూ.—మ కారము ఇరువదియైదవ అక్షరమై జ్ఞానవాచిగను ఉండుటచేత ఆత్మను చెప్పుచున్నది.

౬౭. మూ.—ఇది సమష్టి వాచకము.

౬౮. మూ.—జాత్యేకవచనము.

---

౬౫. అవతారిక—అన్యశేషత్వమును స్పష్టముగ తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అన్యశేషత్వనివర్తకమైన యీ ఉ కారముచేత అన్యులలో ఆత్మయు ఒకడైనందున తనకు శేషము కాదు. తనకు తప్ప సంసారులకును శేషము కాదు అనుట చెప్పబడినది. ఇదివరకు ఉ కారమునకు అర్థము చెప్పబడినది.

౬౬. అవతారిక—ఇపుడు తృతీయాక్షరమైన మ కారార్థము చెప్పుచున్నారు.

శ్లో॥ భూతానిచ కవర్గేణ చవర్గే ణేన్ద్రియాణిచ।
టవర్గేణ తవర్గేణ జ్ఞానగన్ధాదయ స్తథా॥
మనః పకారేణైవోక్తం ఫకారేణ త్వహఙ్కృతిః।
బకారేణ భకారేణ మహా౯ ప్రకృతి రుచ్యతే।
ఆత్మాతు స మకారేణ పంచవింశః ప్రకీర్తితః॥

పృథివ్యాది ప్రకృత్యంతమైన యిరువదినాలుగు తత్వములకును వాచకముగనుండు కకారాది భకారాంతమైన యిరువదినాలుగు అక్షరములవలె కాక, ఈ మ కారము యిరువదియైదవ అక్షరమై 'మన జ్ఞానే' యను ధాతువులోగాని, 'మను అవబోధనే' అను ధాతువులోగాని నిష్పన్నమైనందున జ్ఞానవాచిగను నుండుటచేత 'పంచవింశోయం పురుషః' 'పంచవింశ ఆత్మాభవతి' అనినట్టుల పంచవింశకుడుగను 'విజ్ఞానాత్మా పురుషః' 'విజ్ఞాతా రమరేకేన విజానీయాత్' అనినట్టుల జ్ఞానస్వరూపుడునునై, జ్ఞానగుణుడుగను నుండు ఆత్మను తెలుపు ననుట.

---

౬౭. వ్యాఖ్యానము—క్రిందట చెప్పిన శేషత్వము సర్వసాధారణమైనందున యీ ఆత్మవాచకమైన మ కారము ఆత్మల నన్నిటిని చెప్పుననుట.

---

౬౮. వ్యాఖ్యానము—ఏకవచనమైన యీ మ కారము ఆత్మసమూహమును తెలు

౬౯. మూ—ఇందుచేత ఆత్మ జ్ఞాత అని దేహమునకంటె విలక్షణుడని చెప్పి అయినది.

౭౦. మూ—దేహమునకంటె వైలక్షణ్యము తత్త్వశేఖరమను గ్రంథములో చెప్పబడినది.

౭౧. మూ—వాసనను ప్రకాశమును చూచి పుష్పమును రత్నమును కోరినటుల, శేషమని ఆత్మను ఆదరించుట. శేషత్వము లేనపుడు ఆత్మద్వారా మాకేమియు కావలసినది లేదు అను సంగతి తోచుటకు శేషత్వమును తెలిపి పిమ్మట ఆత్మను చెప్పుట.

పునా యనినచో, వరి సమూహమును చెప్పువాడు యిది ఒకవరి అనినపుడు ఆ ఏకవచనము జాతిపరమైనటుల యీ మ కారము ఆత్మజాతిపరమైన ఏకవచన మనుట.

---

౬౯. వ్యాఖ్యానము—పంచవింశాక్షరమై జ్ఞానవాచిగను నుండు యీ మ కారము చేత శేషత్వమునకు ఆశ్రయమై ఆత్మ జ్ఞానాశ్రయభూతుడు అని, అచేతనమైన దేహమునకంటె ఆత్మయొక్క విలక్షణము, చెప్పబడినది అనుట.

---

౭౦. వ్యాఖ్యానము—'దేవోఽహం' 'మనుష్యోఽహం' 'స్థూలోఽహం' 'కృశోఽహం' అని దేహములో అహంబుద్ధివ్యవహారము జరుగుచుండుటచేత, అహం అర్థభూతుడైన ఆత్మ దేహమునకంటె విలక్షణుడు అని చెప్పుట యెటుల అను ప్రశ్నకు సమాధానము యీ సూత్రములో చెప్పబడినది.

---

౭౧. అవతారిక—ధర్మి స్వరూప కథనపూర్వకముగ తద్ధర్మమైన శేషత్వమును చెప్పుట తగియుండగా, యీ ప్రణవములో మొదుట శేషత్వము చెప్పి పిదప ఆత్మను చెప్పుటకు కారణము తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—వాసనకు ఆశ్రయమని పుష్పమును కోరినటులను, ప్రకాశమునకు ఆశ్రయమని రత్నమును కోరినటులను, శేషత్వమునకు ఆశ్రయమని ఆత్మను కోరుట. శేషత్వాశ్రయము లేనపుడు, భగవచ్ఛేషత్వరహితమైన ఆత్మమీద అపేక్ష లేదని చెప్పు నమ్మాళ్వారులయొక్క పాశురము ప్రకారము మనకు త్యాజ్యమైపోవును.

౭౨. మూ—ఏతావతా ప్రబంధేన, ప్రణవముచేత జీవ పర సంబంధము చెప్పబడినది.

౭౩. మూ—దీనిచేత, పెరియపిరాట్టికి నాయకుడైన ఒకనిసే ఆత్మ చూచును.

౭౪ మూ—అ కారముచేతను, మ కార చేతను రక్షకుడు రక్ష్యము చెప్పబడినది. చతుర్థిచేతను, ఉ కారముచేతను, రక్షణ హేతువైన ప్రాప్తిని ఫలమును చెప్పిరి.

౭౫. మూ—ఇక, ప్రణవము వివరించబడుచున్నది.

---

౭౨. వ్యాఖ్యానము—ఇంతవరకు సర్వేశ్వరునికి జీవునికి గల శేషశేషిభావ సంబంధము చెప్పబడినది.

---

౭౩. వ్యాఖ్యానము—అనగా, యీ ప్రణవముచేత పెరియపిరాట్టియారుకు నాయకుడై, అ కారవాచ్యుడై, శేషత్వప్రతిసంబంధియైన శ్రియఃపతిని ఒక్కనినే ఆత్మ చూచుననుట.

---

౭౪. అవతారిక—అ కారములో ప్రత్యయార్థప్రధానముగ ప్రణవార్థమును క్రింద యోజించిరి. ఇపుడు ధాత్వర్థప్రధానముగ యింకొక సంగతి చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము – అనగా, అకారముచేత రక్షకుడైన ఈశ్వరుడు చెప్పబడెను. మ కారముచేత రక్ష్యమైన ఆత్మవస్తువు చెప్పబడినది. చతుర్థిచేత రక్షించుటకు హేతువైన శేషత్వమగు ప్రాప్తి చెప్పబడినది. ఇట్టుల రక్షించుటకు ప్రయోజనము యీ ఆత్మవస్తువు ఆసర్వేశ్వరునికి అనన్యార్హమై వినియోగపడుటచేతనేను. అనన్యార్హ శేషత్వవాచియైన ఉ కారముచేత రక్షణఫలము చెప్పబడినది. ఈమంత్రములో ప్రథమపదమైన ప్రణవార్థము చెప్పి ముగించబడినది

---

౭౫. అవతారిక—మంత్రశేషము ప్రణవమునకు వివరణమని చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—ఇచట, వివరణమనగా, ప్రస్తుతమైన అర్థమునకు ఉపయుక్తమైన అర్థమును చెప్పుచు పూర్వోక్తమైన అర్థమును విశదీకరించుట అని దీపప్రకాశములోను,

౨౬. మూ—ఉ కారమును వివరించునది నమస్సు, అ కారమును వివరించునది నారాయణపదము. మ కారమును వివరించునది చతుర్థి, నారపదమునియు చెప్పుదురు.

౨౭. మూ—క్రమముగ వివరించక పోవుట విరోధిని పోగొట్టుకొని అనుభవించవలసి యుండుటచేత.

౨౮. మూ—నమస్సు న అని, మః అని రెండుపదములు.

శ్లో॥ ఉక్తార్థవిశదీకారయుక్తార్థాన్తరబోధనమ్ ।
మతం వివరణం తత్ర మహితానాం మనీషిణామ్ ॥

అని రహస్యత్రయార్థవివరణక్రమము చెప్పిన ప్రబంధములో జీయరు వివరించిరి.

౨౬. వ్యాఖ్యానము—అన్యశేషత్వమును పోగొట్టునట్టి విషయములో అన్యులలో అన్యతముడుగ చెప్పబడిన తనను స్పష్టముగ చెప్పి త్రోసిపుచ్చుటచేత ఉ కారమును వివరించునది నమస్సు. రక్షకుడైన ఈశ్వరునియొక్క స్వరూపమును రక్ష్యభూతులైన చేతనాచేతనములను, రక్షణోపయోగియైన గుణాదులను, రక్షణప్రకారమును, విశదముగ చెప్పుటచేత అకారమును వివరించునది నారాయణపదము. 'నాకించిత్ కుర్వత శ్శేషత్వమ్' 'అకించిత్కరస్య శేషత్వానుపపత్తిః' అనినటుల కించిత్ కారము లేనపుడు శేషత్వసిద్ధి లేనందున అసిద్ధికి యోగ్యమైన కించిత్కారమును ప్రతిపాదించు చతుర్థి శేషత్వాశ్రయమైన ఆత్మవస్తువును చెప్పునట్టి మ కారమును వివరించుచున్నది. మ కారవాచ్యుడైన ఆత్మయొక్క నిత్యత్వము, ఏకరూపత్వము, బహుత్వము, మొదలగువాని ప్రతిపాదించుటచేత మ కారమును వివరించునది నారపదమని చెప్పబడెను.

---

౨౭. వ్యాఖ్యానము—అక్షరక్రమముగ వివరించకపోవుటకు కారణము అ కారవివరణమైన నారాయణపదములో భగవదనుభవమునకు విరోధియైన అహంకారమమకారాదులు నమస్సుచేత త్రోసిపుచ్చబడినపిదప అనుభవించవలసియుండుటచేత అనుట. అనగా, అక్షరక్రమము అ కారమును వివరించి, ఉ కారమును వివరించుట. ఇపుడు మొదుట ఉకారము, పిదప అకారము వివరింపబడినది.

---

౨౮. వ్యాఖ్యానము—అర్థము స్పష్టము.

౨౯. మూ—మః అనుపదముచేత తనకు యోగ్యుడు అనుట చెప్ప బడినది. న అనుపదము దాని నిషేధించుచున్నది.

౩౦. మూ—ఏతావతా ప్రబంధేన—నమః అనుటచేత తనకు యోగ్యుడు కాడు అనుట చెప్పబడినది.

౩౧. మూ—అన్యులకు శేషభూతుడని తలంచినపుడు, తనవైలక్షణ్యమును జూపి త్రిప్పవచ్చును. తనకే శేషమని తలచినపుడు ఆయోగ్యతకూడ పోవును.

---

౨౯. వ్యాఖ్యానము—మః అని షష్ఠ్యంతమైన యీ మకారముచేత మకారవాచ్యుడైన ఆత్మకు క్రిందచెప్పిన శేషత్వ ప్రతికోటియైన స్వార్థత్వము తోచుటచేత తనకు యోగ్యుడు అనుటను చెప్పుచున్నది. న అని నిషేధవాచియైన నఞ్ చేత దాని త్రోసి పుచ్చుచున్న దనుట.

---

౩౦. వ్యాఖ్యానము—పదక్రమముప్రకారముగ అర్థము చెప్పక, క్రమముతప్పి చెప్పుట నిషేధమును చెప్పి నిషేధించుట అవశ్యకమైనందుననే.

---

౩౧. అవతారిక—అన్యశేషత్వమును నిషేధించు ఉకారముయొక్క వివరణముగ నుండినటులైతే, అన్యులను శేషభూతుడు కాడు అనుటను వివరించక, తనకు శేషభూతుడు కాడు అనుసంగతిని వివరించుటయెందుకు అను ప్రశ్నకు సమాధానము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అన్యులకు శేషభూతుడైనపుడు శేషత్వమునకు సమ్మతించినందున అన్యులకంటె తనకుగల సర్వకారణత్వ సర్వరక్షకత్వ సర్వశేషిత్వాది వైలక్షణ్యమును జూపి, ఆస్థితినుండి అతని తనప్రక్కకు తిప్పుకొనవచ్చును. తనకే శేషభూతుడని తలంచుకొని ఉండినపుడు త్వం మే అని చెప్పినపుడు అహం మే అని ప్రత్యుత్తరము చెప్పుటతప్ప శేషత్వమునకు సమ్మతించకపోవుటచేత త్రిప్పుటకు యోగ్యత లేకపోవును.

శ్లో॥ త్వంమే హంమే కుతస్తదపి కుతఇదం వేదమూల ప్రమాణా।
ఏతచ్చానాది సిద్ధా దనుభవ విభవాత్తర్హి సాక్రోశ ఏవ।
క్వాక్రోశః కస్యగీతాదిషు మమ విదితః కోత్రసాక్షీ సుధీస్స్యాత్।
హంత త్వత్పక్షపాతీ సఇతి నృకలహే మృగ్య మధ్యస్థవత్త్వం॥.

౮౨. మూ—దీనిచేత విరోధిని త్రోసిపుచ్చుచున్నది.

౮3. మూ—విరోధి మూడు విధములు.

తిరుపంజనకాలములో తడివస్త్రముతోను పిరాట్టితోను నిలిచియుండు రంగనాథుని జూచి భట్టరు అనుసంధించిన శ్లోకము.

స్వామికిని చేతనునికిని యీ రీతిగ ప్రశ్నోత్తరములు జరిగినవి.

స్వామి—(చేతనుని చూచి) ఓరీ నీవు నాకు శేషభూతుడవు.

చేతనుడు—కాదు కాదు. నేను నాకే శేషభూతుడను.

స్వా—అది యెటుల

చే—నీకు నేను శేషభూతుడను అనుట యెట్లు.

స్వా—ఇందుకు వేదమే ప్రమాణము

చే—వేదము యేకాలములోనో వ్రాయబడినది. దీనికి కాలదోషము పట్టిపోయినది. నాకు నేనే శేషభూతుడననుట యిపుడు నా యనుభవములో ఉండుసంగతికదా.

స్వా—వేదమునకు కాలదోషము పట్టలేదు. నేను అప్పుడపుడు అవతరించి దానిలోనుండు సంగతులను వివరించుచుండుటచేత.

చే—కాలదోషము పట్టకుండుటకు ప్రమాణమేమి.

స్వా—గీతాదిశాస్త్రమే ప్రమాణము.

చే—ఇందుకు సాక్షులెవరు.

స్వామి—పండితులె సాక్షులు.

చే—పండితులు నీపక్షమువారు. కనుక వారిసాక్ష్యమును నేను నమ్మను.

స్వా—సత్యముగ నీవు నాకు శేషభూతుడవేను. స్నానమాచరించి తడివస్త్రము ధరించి భార్యతోడ నిలిచి ప్రమాణము చేసి చెప్పుచున్నాను. కనుక, నామాట నమ్ముము. చెడిపోవలదు.

---

౮౨. వ్యాఖ్యానము—అర్థము స్పష్టము.

---

౮3. వ్యాఖ్యానము—అర్థము స్పష్టము.

౮౪. మూ—అనగా, స్వరూపవిరోధి, ఉపాయవిరోధి, ప్రాప్యవిరోధి అని.

౮౫. మూ—స్వరూప విరోధి పోవుట యెటుల. నేనే నీవు, నాసొత్తును నీవేను అని ఉండుట. ఉపాయవిరోధి పోవుట యెటుల. నాదుఃఖమును పోగొట్టుము పోగొట్టక పొమ్ము నాకు ఉపాయాంతరము లేదు అని ఉండుట. ప్రాప్యవిరోధి పోవుట యెటుల. నీప్రీతికి పాత్రముకాని మా ఆశలన్నిటిని మీరే పోగొట్టవలయును.

౮౬. మూ—మః అనుట స్వరూపనాశము. నమః అనుట స్వరూపోజ్జీవము.

---

౮౪. వ్యాఖ్యానము—ప్రథమపదములో చెప్పబడిన స్వరూపమునకు విరోధియు, యీపదములో అర్థముగ లభించిన ఉపాయవిరోధియు, ఉత్తరపదములో చెప్పబడిన ప్రాప్యవిరోధియు అనుట. ఈ నమస్సు కాకాక్షిన్యాయముచేత పూర్వోత్తరపదములలో చెప్పబడిన స్వరూపప్రాప్యములయొక్క విరోధులను పరిహరించుటకు తగినదిగనున్నది.

---

౮౫. వ్యాఖ్యానము—స్వరూపమునకు విరోధి నేను నాది అని యుండుటచేత దాని పోగొట్టుట ఆత్మ ఆత్మీయములు రెండు సర్వేశ్వరునికి శేషము అని ఉండుట. ఉపాయవిరోధి స్వరక్షణే స్వాన్వయమైనందున, అది పోవుట యనగా, నాకు మరియొక రక్షకవస్తువు లేదు, నీవే రక్షింపుము రక్షింపకపొమ్ము దానిలో నాకేమియు చింతలేదు అని ఉండుట. ప్రాప్యవిరోధి స్వప్రయోజన బుద్ధి యగుటచేత అది పోవుట యనగా నీ ముఖోల్లాసమునకు విరోధమైన మాయొక్క ఆశలను పోగొట్టుము అని ఉండుట.

---

౮౬. వ్యాఖ్యానము—అనగా,

శ్లో॥ చేతనస్య యదా మమ్యం స్వస్మిన్ స్వీయేచ వస్తుని।
మమ ఇత్యక్షర ద్వంద్వం సదా మమ్యస్య వాచకమ్॥

అనినటుల మః అనుటలో అహంకార మమకారములు రెండును యేర్పడుటచేత దానిలో చేరియుండుట యీయాత్మస్వరూపమునకు నాశము. నమః అనుటలో అహంకార మమకారాన్వయము లేకపోవుటచేత స్వరూపమునకు ఉజ్జీవనము. ఇందుకు ప్రమాణము.

౮౭. మూ—ఇదియే స్వరూపమును ఉపాయమును ఫలమునుచూపును.

౮౮. మూ—తొలవిల్లిమంగలమును సేవించెదను అనుటచేత స్వరూపము చెప్పబడినది. తిరువేంకటముడయానుకు నమః అనుటచేత ఉపాయము చెప్పబడినది. కడపట చెప్పదగినమాట అనుటలో ఫలముచెప్పబడినది.

౮౯. మూ—నేను పొందినది నీదాసుల దాసత్వము అనుటచేత దీనిలో భాగవతశేషత్వము అనుసంధేయము.

శ్లో॥ ద్వ్యక్షరస్తు భవే న్మృత్యు స్త్ర్యక్షరం బ్రహ్మణః పదం।
మమేతి ద్వ్యక్షరో మృత్యు ర్నమమేతిచ శాశ్వతమ్॥
ముక్తానాం లక్షణం హ్యేతత్ శ్వేతద్వీపప్రవాసినామ్।
నిత్యాంజలిపుటా హృష్టాః నమ ఇత్యేవవాదినః॥

౮౭. వ్యాఖ్యానము—స్వరూపోపాయ పురుషార్థ విరోధులను పోగొట్టుట మాత్రమేకాక యీ నమస్సు స్వరూపోపాయఫలమును చెప్పును అనుట.

౮౮. వ్యాఖ్యానము—అనగా, తొలవిల్లిమంగలమును సేవించుము అని సర్వేశ్వరుడు ప్రీతిచేసిన ఆదేశమునకు పోవుటకు శేషమైయుండుప్రకారమును చెప్పుటలో నమస్కరించెదను అని నమస్కారమును చెప్పుటచేత స్వరూపము చెప్పబడినది. తిరువేంకటముడయానుకు నేను శేషభూతుడను, నేను నాకు శేషభూతుడను కాను, అని స్వరక్షణములో ప్రాప్తిలేని స్వరూపపారతంత్ర్యమును చెప్పుటచేత ఆసర్వేశ్వరుడే ఉపాయమని చెప్పబడినది. కడపట చెప్పదగినమాట అని దాస్యరసము అతిశయించినపుడు దీని అంత్యదశలో చెప్పదగినమాట అని నమః శబ్దమును చెప్పుటచేత ఫలము చెప్పబడినది.

౮౯. అవతారిక—ఈ నమః పదములో భాగవతశేషత్వము అర్థముగ అనుసంధేయమని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—నిన్ను ప్రతిపాదించునట్టి అష్టాక్షరమైన తిరుమంత్రమును అభ్యసించుటచేత నేను పొందినది నీదాసభూతులకు నేను దాసుడు అనుట అని తిరుమంగయాళ్వారు అనుసంధించుటచేత ఈ నమః లో భాగవతశేషత్వము అనుసంధేయము.

౯౦. మూ—ఇది అ కారములోననియు ఉ కారములోననియు చెప్పుదురు.

౯౧. మూ—ఈశ్వరుడు తనకనియే ఉండును. అచిత్తు ఇతరులకనియే ఉండును. ఆత్మ తనకును యితరులకును ఉమ్మడిగ ఉండును అని యింతకుపూర్వము తేలిన అభిప్రాయము. అటుల కాక, అసత్తువలె నీకుగానే నన్నుగ్రహించవలయును అని యీ నమస్సు చెప్పుచున్నది.

---

౯౦. వ్యాఖ్యానము—అనగా, ఈభాగవతశేషత్వము అకారములోనుండు భగవత్ శేషత్వప్రతిపాదకమైన చతుర్థిచేత తత్ కాష్ఠయైన భాగవతశేషత్వానుసంధానము అకారములో అని కొందరనెదరు. అనన్యార్హ శేషత్వమునకు ముగింపు తదీయశేషత్వమగుటచేత అనన్యార్హత్వ ప్రతిపాదకమైన ఉ కారములో అనియు కొందరనెదరు. అర్థముద్వారా సిద్ధించుటచేత ఆయాస్థలములలో చెప్పదగినదిగ ఉండినను దోషము పోగొట్టబడు స్థలములలో చెప్పుటె ఉచితమని తాత్పర్యము.

---

౯౧. అవతారిక—నమః పదమునకు పూర్వములో కలిగిన ప్రపత్తికంటె దానికి పిదప కలిగిన ప్రపత్తియొక్క గౌరవము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా స్వరూపము స్వాతంత్ర్యము భగవతః అనినటుల స్వాతంత్ర్యమే స్వరూపముగగల యీశ్వరుడు స్వార్థపరుడుగనె ఉండును. చైతన్యరహితమైన అచిత్తు పరార్థముగనే ఉండును. చతుర్థిలో చెప్పిన శేషత్వము మ కారములో చెప్పిన జ్ఞాతృత్వమును గలిగిన ఆత్మ జ్ఞాతృత్వబలముచేత స్వార్థతకును, శేషత్వబలముచేత పరార్థతకును ఉమ్మడిగ ఉండును అని నమస్సుకు పూర్వపదములో కలిగిన ప్రతిపత్తి. అటులకాక, పరార్థదైకవేషమైన అచిత్తువలె నీకేయని నన్ను అనుగ్రహించవలయును అనినటుల ఆసర్వేశ్వరునికే ప్రయోజనముగ స్వీకరింపవలయునని యీ నమస్సు చెప్పుచున్నది.

శ్రీగుణరత్నకోశములో

శ్లో॥ స్వరూపం స్వాతంత్ర్యం భగవత ఇదం చంద్రవదనే।
త్వదాశ్లేషోత్కర్షా ద్భవతి ఖలు నిష్కర్షసమయే,
త్వమాసీ ర్మాత శ్శ్రీః కమితురిదమిత్థం త్వవిభవం।
తదంతర్వ్యాఖ్యానం త్వాం నప్రథగభిఖ్యత్తే శ్రుతిరపి॥

౯౨. మూ—అనగా, భోగదశలో ఈశ్వరుడు పోగొట్టునట్టి కాలములో సహా గమనించుచు దానికి హాని కలిగించకుండుట.

౯౩. మూ—పోగొట్టుటకు హేతువు క్రింద చెప్పబడినది. ఇక మీాదను చెప్పబడును.

౯౪. మూ—ఇట్టి అభిప్రాయము కలిగనపుడే కృతకృత్యుడగును. ఈ యభిప్రాయము లేనప్పుడు సకల దుష్కృతములు చేయబడినవి. ఈయభిప్రాయములో అన్ని సుకృతములును ఉండును. ఇదిలేక చేసిన యజ్ఞాదులు ప్రాయశ్చిత్తాదులు నిష్ప్రయోజనము లగును. దీనిచేత పాపములన్నియు పోవును సకలఫలములు కలుగును.

---

౯౨. అవతారిక—నీకుగానే అనుటను విశదపరచుచున్నారు.

వ్యాఖ్యానము — దీనిచేత ఆసర్వేశ్వరునికే ముఖోల్లాసముగ వినియోగపడుట యెట్లనగా, తనతోడ భోక్తయైన ఈశ్వరుడు అనుభవించుదశలో చేతనునివద్దనుండి కైంకర్యము పొందవలయుననివచ్చి, తనవ్యామోహముచేత చేతనుని శేషత్వమును పోగొట్టుటకు యత్నించు సంధిలో, మన శేషత్వమును మనము కాపాడుకొనవలయునని నైచ్యమును తలచి, అతనికి వ్యతిరిక్తముగనడువక అతనిభోగమును చెరచక ఉండుట అనుట.

---

౯౩. వ్యాఖ్యానము—అనగా, ఈశ్వరుడు పైబడివచ్చి అనుభవించుదశలో చేతనుడు తననైచ్యమును తలచి ౙొప్పుకొని పోయి అతని భోగమును పోగొట్టుటకు హేతువు. శేషత్వమే ఆత్మకు స్వరూపమగుటచేత క్రింద ప్రణవములో చెప్పబడినది. చతుర్థిలో కింకర స్వభావముగ చెప్పబడినందున పైనవచ్చునట్టి నారాయణ పదములోను చెప్పబడును అనుట.

---

౯౪. అవతారిక—ఈపారతంత్ర్య ప్రతిపత్తియొక్క వైభవమును అనేకప్రకారములుగ చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అత్యంత పారతంత్ర్యప్రతిపత్తి కలిగినపుడే తనహితమునకు యోగ్యముగ చేయవలసినదంతయును చేసి ముగించినవాడగును. ఈప్రతిపత్తి లేనపుడు,

౯౫. మూ—నారాయణ అనగా నారములకు అయనమ్ అనుట.

౯౬. మూ—నారములు అనగా నిత్యవస్తువులయొక్క సమూహము.

శ్లో॥ యోన్యథా సన్తమాత్మాన మన్యథా ప్రతిపద్యతే।
కింతేన నకృతం పాపం చోరేణాత్మాపహారిణా॥

అనినటుల సకల దుష్కృతములు వీడు చేసినటు లగును. ఈప్రతిపత్తి కలుగగనే సకల సుకృతములు చేసినందున కలిగినంత ప్రీతి సర్వేశ్వరునికి వీనిమీద కలుగుటచేత సకలసుకృతములు యీపారతంత్ర్యప్రతిపత్తిలో నున్నవి. ఈపారతంత్ర్యప్రతిపత్తిలేక, ఈశ్వరప్రీతికై చేసిన యాగాదులును, తనపాపవిమోచనార్థముగ చేసిన కృచ్ఛ్రచాంద్రాయణాదులైన ప్రాయశ్చిత్తాదులును ఈశ్వరప్రీతికిని పాపవిమోచనమునకు యోగ్యము కాక పోవుటచేత నిష్ప్రయోజనము లగు ననుట. ఈ పారతంత్ర్యప్రతిపత్తిచేత ఈశ్వరుడు చేతనునివిషయమై అనుగ్రహాతిశయమును చేయుట వానియొక్క నిగ్రహాత్మకమైన సకలపాపములు పోవును. చేతనునికి ఋతుంభరతో పైబడి ఉపకరించుటచేత సంసారనివృత్తి మొదలగు కైంకర్యప్రాప్తి పర్యంతమైన సకల ఫలములు కలుగును. ఇంతవరకు మధ్యమపదమైన నమః పదార్థము చెప్పబడినది.

---

౯౭. అవతారిక—నారాయణ పదార్థము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—నారాయణపదము నారాణాం అయనమ్ యః సః నారాయణః అనియు, నారాః అయనం యస్య సః నారాయణః అనియు తత్పురుష బహువ్రీహిరూప సమాసద్వయ సిద్ధమైనందున దానిలో తత్పురుషఅర్థము మొదట చెప్పుచున్నారు.

---

౯౮. వ్యాఖ్యానము—నారపదమ్ నర, నార, నారాః, అనియు రింగ్ క్షయే అనుధాతువులో ర అనుపదమై క్షయించునట్టి వస్తువులను చెప్పి, న ద్వారా దాని నిషేధించి, నర అని క్షయములేని నిత్యవస్తువులను తెలిపి, సమూహార్థములో అణ్ ప్రత్యయమును ఆది వృద్ధియునై నారః అని నిత్యవస్తు సమూహమును చెప్పి, నారాః అని బహువచనమగుటచేత సమూహబాహుళ్యమును చెప్పుటచేత నిత్యవస్తువులయొక్క సమూహము అనుచున్నారు. దీనిలో నిత్య మనుటచేత నర శబ్దార్థము, వస్తువులు అనుటచేత నార శబ్దార్థము, దానియొక్క సమూహము అనుటచేత బహువచనార్థము చెప్పబడినది.

౯౭. మూ—అనగా (1)జ్ఞానానందామలత్వాదులు, (2)జ్ఞానశక్త్యాదులు, (3)వాత్సల్యసౌశీల్యాదులు, (4) దివ్యమంగళవిగ్రహము (తిరుమేను), (5) కాంతిసౌకుమార్యాదులు, (6) దివ్యభూషణములు, (7) దివ్యాయుధములు, (8) పెరియపిరాట్టియారు మొదలగు నాచ్చిమారులు,

---

౯౭. వ్యాఖ్యానము—(1) జ్ఞానానందామలత్వాదులనగా, స్వరూప నిరూపక ధర్మములు. ఆదిశబ్దముచేత అనంతత్వము చెప్పబడినది.

2. జ్ఞానశక్త్యాదులనగా—నిరూపితస్వరూప విశేషములగు సమస్తకల్యాణగుణములకును ప్రధానమైన జ్ఞానశక్తి బలైశ్వర్యవీర్య తేజస్సులను షడ్గుణములు.

3. వాత్సలసౌశీల్యాదులనగా—ఆషాడ్గుణ్యాయత్తములైన వాత్సల్య సౌశీల్య స్వామిత్వ సౌలభ్యాద్యసంఖ్యేయ కల్యాణగుణవిశేషములు.

4. తిరుమేని అనగా—అసాధారణమైన దివ్యమంగళవిగ్రహము. ఏకవచనము జాత్యభిప్రాయమై నిత్యమైన దివ్యవిగ్రహమును, ఐచ్ఛికముగ పరిగ్రహించు విగ్రహాంతరములను చెప్పుచున్నది. ఇటులకాకపోయినచో, ఒక్కొకసమూహముగ చెప్పబడిన ప్రకరణమునకు చేరదు.

5. కాంతిసౌకుమార్యాదు లనగా—ఆవిగ్రహగుణములైన సౌందర్య సౌకుమార్య సౌగంధ్య లావణ్య యౌవనాదులు.

6. దివ్యభూషణము లనగా—గద్యత్రయములో ఆభరణచూర్ణికలో భాష్యకారులు అనతిచ్చినటుల కిరీటాదినూపురాంతమైన ఆతిరుమేనికి అలంకరించబడిన అనేక దివ్యాభరణములు.

7. దివ్యాయుధము లనగా—అందమునకును ఆశ్రితవిరోధి నిరసనమునకును తగిన శంఖ చక్ర గదా శార్ఙ్గాద్యసంఖ్యేయ ఆయుధ విశేషములు.

8. పెరియపిరాట్టియారు మొదలగు నాచ్చిమారు లనగా—'శ్రీవల్లభ ఏవంభూత భూమినీళానాయక', 'దేవిత్వామనునీళయా సహమహీదేవ్యస్సహస్రంతథా' అనునటుల ప్రధానమహిషియైన పెరియపిరాట్టియారు మొదలగు తత్సమానులగు భూమి నీళలును, మరియు, అనేకులు.

(9) నిత్యసూరులు, (10) ఛత్రచామరాదులు (11) ద్వారపాలకులు, (12) గణాధిపులు, (13) ముక్తులు, (14) పరమాకాశము

శ్రీగుణరత్నకోశములో,

శ్లో॥ భోగ్యావామపినాన్తరీయకతయా పుష్పాంగరాగైస్సమ।
న్నిర్వ్యత్త్రపణయాతివాహనవిధా నీతాఃపరీవాహతాం।
దేవీత్వామనునీళయాసహ మహీదేవ్యస్సహస్రస్తథా।
యాభిస్త్వం స్తనబాహుదృష్టిభిరివ స్వాభిఃప్రియశ్లాఘసే॥

9. నిత్యసూరులనగా—అనంత గరుడ విష్వక్సేనాదులగు అసంఖ్యాకులైన సూరిజనములు.

10. ఛత్రచామరాదులనగా—కైంకర్యోపకరణములగు ఛత్ర చామర తాలవృంత భృంగార పత గృహాదులు.

11. ద్వారపాలకు లనగా—చండప్రచండ భద్రసుభద్ర జయవిజయాదులు.

శ్లో॥ చండప్రచండౌ ప్రాక్ ద్వారే యామ్యే భద్రసుభద్రకౌ।
వారుణ్యాం జయవిజయౌ సౌమ్యే ధాత్రవిధాతృకౌ॥

12. గణాధిపు లనగా—కుముద కుముదాక్ష పుండరీక వామన శంఖుకర్ణ సర్వనేత్ర సుముఖ సుప్రతిష్ఠాదులు.

13. ముక్తులు అనగా—గట్టుచేరినవారు అనునటుల సంసారసాగరమును, దాటి అవలిగట్టుచేరి నిత్యసూరులతోడ సమానాకారులై నిఖిలకైంకర్యనిరతులై ఉండు అసంఖ్యాకులైన చేతనులు.

14. పరమాకాశ మనగా—పంచోపనిషణ్మయమైన పరమపదము. ఇది పంచోపనిషణ్మయమనుట చేత సమూహాత్మకముగకదా ఉండుట. అందుచేత సమూహగణనకు విరోధము లేదు. జ్ఞానానందామలత్వాదులని ప్రారంభించి యింతవరకు స్వరూపనిరూపక ధర్మములు, నిరూపితస్వరూప విశేషములైన కల్యాణగుణములు, ఆగుణములకు ప్రకాశకమైన దివ్యమంగళవిగ్రహము, దీనిగుణమైన సౌందర్యాదులు, వీనివలె పూచినటుల అలంకరింపబడిన దివ్యాభరణములు, ఆయాభరణములతోడ చేర్చవచ్చును అనునటులుండు దివ్యాయుధములును, ఇవియన్నియు, అడవిలోకాచిన వెన్నెలవలెకాక, సమీపములోనుండి అనుభవించుచుండునట్టి నాచ్చిమారులును, ఆదంపతికి కైంకర్యము చేయుచుండు నిత్యసూరులు, వారికి కైంకర్యోపకరణములైన ఛత్రచామరాదులు, ఈదంపతికి యేమిసంభవించునో యని భయపడి రక్షించుచుండు ద్వారపాలకులు,

(15) ప్రకృతి (16) బద్ధాత్మలు, (17) కాలము, (18) మహదాది వికారములు, (19) అండములు, (20) అండములలోనుండు పదార్థములు,

౯౮. మూ—అయనమ్ అనగా వీనికి ఆశ్రయము అనుట.

అటుల మంగళాశాసనపరులై, రాజధానికి కావలిగనుండు గణాధిపతులు, నివృత్త సంసారులై, వారితోకూడి ఒకగోష్ఠిగ కైంకర్యము చేయు ముక్తులు, ఆకైంకర్యమునకు వర్ధకమైన పరమపదము యింతవరకు తెలుపబడెను.

15. ప్రకృతి అనగా—గుణత్రయాత్మకతయా సమూహముగనుండు మూల ప్రకృతి.

16. బద్ధాత్మలు— అనగా, ఒరచుటకు యేర్పడిన మైనములోని స్వర్ణమువలె యీప్రకృతిలోపల రూపముచెడి మిళితమైయుండు ఆత్మలు.

17. కాలము అనగా— అహోరాత్రాది విభాగయుక్తతయా సమూహాత్మకముగనుండు అచిత్ విశేషము. ఇంతవరకు స్వరూపముచేత నిత్యములైన వస్తువులు చెప్పబడినవి. ఇకమీదు ప్రవాహరూపముగ నిత్యమైన పదార్థములు చెప్పబడుచున్నవి. స్వరూపేణ నిత్యత్వమనగా, సత్తు అయిన పదార్థముయొక్క ఉత్పత్తి వినాశములు అత్యంత అభావము. ప్రవాహరూపేణ నిత్యత్వమనగా ఉత్పత్తి వినాశములు కలిగి ఉండిన నుపూర్వకాలములో ఉండిన నామరూపలింగాదులయొక్క అనన్యథాభావము.

18. మహదాదివికారములు అనగా—మహత్తత్వములో ప్రారంభించి పృథివి పర్యంతమైన ఇరువదిమూడు తత్వములు.

19. అండములు అనగా—ఈమహదాది తత్వములచేత కలిగి లెక్కకు మీరిన అండ విశేషములు.

శ్లో॥ అండానాంతు సహస్రాణాం సహస్రాణ్యయుతానిచ ।
ఈదృశానాన్తథా తత్ర కోటికోటి శతానిచ ॥

20. అండములలోనుండు పదార్థములు అనగా— అండములలోనుండు దేవ మనుష్య తిర్యక్ స్థావరములు. ఇటుల సారపదార్థములు విశదపరచబడినది.

---

౯౮. వ్యాఖ్యానము—వీనికి అనగా పైసూత్రములోవివరించబడిన సారపదార్థములకు.

---

౯౯. మూ—అటులకాక, వీనిని ఆశ్రయముగకలవాడనుటయు అగును.

౧౦౦. మూ—ఈ రెంటిచేత లభించినది పరత్వ, సౌలభ్యములు.

౧౦౧. మూ—అంతర్యామిత్వము, ఉపాయత్వము, ఉపేయత్వము అయినను అగును.

---

౯౯. వ్యాఖ్యానము—దీనిలో బహువ్రీహి సమాసార్థమును తెలుపుచున్నారు. అనగా వీనికి ఆశ్రయమని తత్పురుషసమాసముగ చెప్పి, వీనిని ఆశ్రయముగ కలవాడు అని బహువ్రీహి సమాసముగ చెప్పినను చెప్పవచ్చుననుట. వీనికి ఆశ్రయమ్ అనుటలో గుణములను చెప్పియుండినను, వీని ఆశ్రయముగగలవాడు అనుటలో గుణములను విడిచి చెప్పవలయును. ఆగుణములకు వ్యాప్యత్వము చెప్పునపుడు ఆత్మాశ్రయము అనవస్థాశ్రయము అను రెండు దోషములు వచ్చును కనుక తనగుణములలో ఈశ్వరుడు వ్యాపించునపుడు గుణవిశిష్టుడుగనే వ్యాపించవలయును. నిర్గుణమైన వస్తువు లోకములో లేనందున, అపుడు, వ్యాప్యగుణములే వ్యాపకగుణములుగను, వ్యాపకగుణములే వ్యాప్యగుణములుగను అగుటచేత ఆత్మాశ్రయదోషము కలుగును. దీనికి పిమ్మట, తనగుణములలో గుణివ్యాపించుటకు యత్నించినపుడు తదాశ్రయమైన గుణములలోను గుణి వ్యాపించవలయును. ఆ వ్యాపకునియొక్క గుణములలోను గుణి వ్యాపించవలయును. కనుక అనవస్థాదోషము కలుగును అని దీనిని స్పష్టముగ పెరియ అచ్చాన్ పిళ్ళై ఆనతిచ్చిరి.

---

౧౦౦. అవతారిక—ఈరెండు సమాసములచేత లభించిన అంశము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, నారములకు అయనమ్, నారములు అయనముగగలవాడు అను యీరెంటిచేత లభించిన అర్థము తానుతప్ప యితరములైన వస్తువులకును తాను ఆధారభూతుడుగ నుండు పరత్వము, యిటుల గొప్పవాడుగనుండు అతడు సకలచేతనాచేతనములలోను తగినటుల చేసికొని ప్రవేశించుటయును సౌలభ్యము అనుట.

---

౧౦౧. అవతారిక—ఇంకొకరీతిగ యీసమాసద్వయ ఫలితములు చెప్పబడుచున్నవి.

వ్యాఖ్యానము—అనగా, బహువ్రీహి, తత్పురుషముగనుండు ఉభయసమాసములచేత ఫలించినది అంతర్యామి బ్రాహ్మణాదులలో చెప్పబడినటులనే అఖిల చేతనాచేతనములలోను అంతర్యాత్మతయా ఉండువాడై, నియంతాగను ఉండునట్టిఅంతర్యామిత్వము, ఇణ్ గతౌ అను ధాతువులోకాని, అయ గతౌ అను ధాతువులోకాని సిద్ధమైన అయన పదములో కరణే వ్యుత్పత్తిచేతను, కర్మణి వ్యుత్పత్తిచేతను, ప్రకాశితమైన ఉపాయత్వము, ఉపేయత్వము అగును అనుట. బహువ్రీహి యోజన చెప్పుటలో యోగ్యతాను

౧౦౨ మూ—ఈశ్వరుడె సకలవిధ బంధువు వరుస అని చెప్పబడును.

౧౦౩. మూ—మనము యితరులకు అయినపుడును వాడు మనకుగానే ఉండును.

౧౦౪. మూ—రాత్రి మఠములో భోజనము పెట్టువానివలె లోపలనే పొంచియుండి సత్తునే అంగీకరించి చూచుకొనుచుండును.

గుణముగ గుణములను విడిచి నారశబ్దార్థము చేసినటుల, తత్పురుషములోను అయన శబ్దమును ఉపాయోపేయవాచిగ గ్రహించినపుడు యోగ్యతానుగుణముగ నారశబ్దమునకు అర్థము అచేతనములు తప్ప చేతనవస్తువులను చెప్పవలయును.

శ్లో॥ నార స్త్వితి సర్వపుంసాం సమూహః పరికథ్యతే।
గతిరాలంబనం తస్య తేననారాయణ స్మృతః॥

శ్లో॥ నారశబ్దేనజీవానాం సమూహః ప్రోచ్యతేబుధైః॥
తేషా మయనభూతత్వా న్నారాయణ ఇహోచ్యతే ॥

అనియు, ఇత్యాదులలో యీయర్థము చెప్పబడినది

---

౧౦౨. అవతారిక—ఈనారాయణపదములో సర్వేశ్వరునియొక్క సకలవిధబంధుత్వముచెప్పబడినది అని ఎంబిరానెంబైఅనుఆ ప్తవచనము ప్రమాణముగచెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, నారాయణ శబ్దార్థమును అనుసంధించు తిరుమంగయాళ్వారు ఎంబిరానెంబై అను పాశురములో నాకు స్వామి, నాకు పిత, నా చుట్టము, నా ప్రభువు, నా ప్రాణము అనుటచేత, ఈశ్వరుడె యీయాత్మలకు సర్వవిధబంధువు అని యీపదముచేత చెప్పబడినది అనుట.

---

౧౦౩. అవతారిక—సర్వేశ్వరుడు యిటుల సర్వవిధబంధువుగ ఉండి చేయునది చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—మనము అతనిసంబంధమును విడిచి యితరులకు అనుకూలురుగనుండినపుడును అతడు మనకు అనుకూలుడై యుండు ననుట.

---

౧౦౪. అవతారిక—ఈశ్వరుడు మనకుచేయు ఉపకారమును చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—సాక్షాత్తుగవచ్చి వారికివలసిన పదార్థములు అడిగి ఉజ్జీవించక, అహంకారముచేత ఆకలితో తిరుగు బిడ్డలను విడిచిపెట్టుటకు యిష్టములేనివారై, ఇతరులకు తెలియక రాత్రి మఠములో అన్నము పెట్టునట్టి తలిదండ్రులవలె, సర్వేశ్వరునిపాద

౧౦౫. మూ—ఆయ అనుటచేత సర్వవిధ కైంకర్యము చేయవలయును అని అపేక్షించుట.

౧౦౬. మూ—నమస్సుచేత తనతో సంబంధములేదు అని కైంకర్యమును కోరవచ్చునా.

౧౦౭. మూ—మెట్టుగ పడియుండి నీప్రవాళాధరమును సేవించెదను. అని కులశేఖర ఆళ్వారు చెప్పినటుల ఈకైంకర్యప్రార్థన యిప్పుడు వచ్చినది కాదు. స్వరూప ప్రయుక్తమ్.

ములలో శిరస్సును ఉంచము అని యీచేతనులు అహంకరించి యుండగా, వీరికన్నులకు తెలియక, అంతరాత్మయై, లోలోపల మరిగి ఉండి చేతనుల సత్తునె గమనించి రక్షించుచుండును అనుట.

ఇంతవరకు—నారాయణపదముచేత కైంకర్య ప్రతిసంబంధియైన ఈశ్వరుని స్వరూపము చెప్పబడినది.

---

౧౦౫. వ్యాఖ్యానము—దీనిలో విభక్తి అంశముచేత కైంకర్యమును ప్రార్థించవలసిన క్రమము చెప్పబడుచున్నది. అనగా, ఆయ అను యీచతుర్థిచేత సర్వేశ్వరునివిషయమై చేతనుడుచేయు కైంకర్యము చెప్పబడుచున్నది. ఎటులనగా, సర్వేశ్వరుడు పోవునప్పుడు గొడుగుగను, కూర్చుండినప్పుడు సింహాసనముగను, నిలిచినపుడు పాదరక్షలుగను, క్షీరాబ్ధిలో మణిదీపముగను, అందమైనవస్త్రముగను, పండుకొనినప్పుడు పడకగను, ఉండి అనంతాళ్వారు సకలవిధకైంకర్యము చేసినటుల, చేతనులు కైంకర్యము చేయుటకు ప్రార్థించుచుండవలయును.

---

౧౦౬. వ్యాఖ్యానము—నమస్సుచేత తనకు అని యేదియు కోరుటకు ప్రాప్తిలేని అత్యంత పారతంత్ర్యము చెప్పబడుచుండగా, యీకైంకర్యమును తాను కోరి అపేక్షించుట సంభవించదు అనువారు చేయుప్రశ్నను అనువదించుచున్నారు.

---

౧౦౭. అవతారిక—దీనికి ఉత్తరము అనతిచ్చుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, మెట్టు సేవించెదను అని అత్యంత పారతంత్ర్యముతో కైంకర్యప్రార్థనను చెప్పినటుల కైంకర్యప్రార్థన స్వభోక్తృత్వ అహంకారప్రయుక్తమై వచ్చిపడినది కాదు. శేషికి అతిశయమును కలుగచేసినంగాని తనకు ప్రాణము నిలువదు అని స్వరూపమునుపట్టి వచ్చినదనుట.

౧౦౮. మూ—కనుక, తప్పిపోనట్టి కైంకర్యము చేయవలయును మనము అనుప్రార్థనను చూపుచున్నది.

౧౦౯. మూ—కన్నులకరువుతీర సేవించి, విడిచిపెట్టిపోవుటకు సాధ్యపడనటుల ఆశపడువారికి, కన్నులు మూయుటకలదో. చూచుటకుమునుపు నిదురలేదు. చూచినపిదప 'సదా పశ్యన్తి' అనినటుల నిదురలేదు.

౧౧౦. మూ—వ్యర్థముగ అనేకదినములు గడచినవి అని పోయినదినములకు దుఃఖించువానికి నిదుర పట్టదు.

---

౧౦౮. వ్యాఖ్యానము—అనగా కైంకర్యప్రార్థన వచ్చిపడినదికాక, స్వరూపప్రయుక్తమగుటచేత తప్పిపోనట్టి కైంకర్యము చేయవలయును అని కైంకర్యములో ఒకటిని విడువక సకలకైంకర్యములు చేయవలయునను ప్రార్థనను యీ చతుర్థి ప్రకాశింపచేయుచున్నది.

---

౧౦౯. అవతారిక—ఈ కైంకర్యప్రార్థన విరామములేక నడుచుటకు తగిన ప్రాప్యరుచిగలవారియొక్క రీతిని తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, నిత్యసూరులు నిరంతరము అనుభవించునట్టి సర్వేశ్వరుని కన్నులకరువు తీరునటుల సేవించి, విడిచిపెట్టకూడని ఆశలోఉండువారికి కన్నులు మూయుటకలదా అనినటుల విషయమును చూచుటకుముందు జ్ఞానసంకోచరూపమైన నిదుర లేదు. చూచినపుడు 'సదాపశ్యంతి' అనునటుల సదా అనుభవించుచుండుటచేత నిదురలేదు అనుట.

---

౧౧౦. అవతారిక—ఇంకొక కారణముచేత వీనికి నిదురపట్టలేదని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఎర్రనైన కన్నులు, ఘోషించు సముద్రమురంగుగల సర్వేశ్వరునియొక్కపాదములను అనంతశయ్యామీద చూచి సేవించితిని. అనేకదినములు వ్యర్థమైపోయినవని భయపడి దుఃఖించితిని అని విషయమును జూచి అనుభవించినపుడే యిటుల అనుభవించుటకు యోగ్యమైన పెద్దకాలమంతయు వ్యర్థముగ పోయినదే అని కడచిన దినములను తలచి క్లేశించి దుఃఖించువానికి, భావికాలములోను నిద్రపట్టుటకు అవకాశముండదు అనుట.

౧౧౧. మూ—అపుడు నేనుపుట్టియుండలేదు, పుట్టినపిదప మరువలేను అని ఆళ్వారులు చెప్పిరి కదా.

౧౧౨. మూ—ఈ కైంకర్యమే అంతములేని కాలములో నంతయు అతనితో ఉండి అనునటుల సర్వదేశ సర్వకాల సర్వావస్థలలోను అనువర్తించును.

౧౧౩. మూ—ఎనిమిది పోగులుగను మూడు దారములుగను ఉండు ఒక మంగళసూత్రమువలె తిరుమంత్రము.

---

౧౧౧. అవతారిక—ఇంకను, ఈవిషయములో జ్ఞానము కలిగినవారికి మరుపురాదు అనుట చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అతడు నన్ను అనుగ్రహించుటకు దివ్యదేశములలో నిలుచుట, కూర్చుండియుంచుట, శయనించియుండుట, యిటుల ఉండగా, ఆకాలములో నేను జ్ఞానలాభరూపమైన జన్మము గలవాడుగ ఉండలేను. ఆజన్మము కలిగినపిదప అతని ఒకపుడును మరచిపోలేదు అని చెప్పిరి.

ఏతావతా ప్రబంధేన—ప్రాప్యవైలక్షణ్యజ్ఞానము కలిగినవారి రీతి యిదియ యగుటచేత యీకైంకర్యప్రార్థన విరామములేక జరుగుచుండును అని తాత్పర్యము.

---

౧౧౨. అవతారిక—ఈకైంకర్యమునకు దేశకాలనియతి లేదనుట చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈయాత్మయొక్క స్వరూపానురూపపురుషార్థమైన యీకైంకర్యము అంతములేని కాలములో నంతయు సకలదేశములలోను, అతనితోడ, సర్వావస్థలలోను విడువక ఉండి, అనునటుల సర్వదేశసర్వకాల సర్వావస్థలలోను నడుచుననుట.

---

౧౧౩. అవతారిక—భార్యకు మంగళసూత్రధారణము భర్తకు అనన్యార్హమని చూపునటుల తిరుమంత్రధారణము చేతనులకు భగవదనన్యార్హత్వ ప్రకాశకత్వమని చూపుటకు దీని ఒకమంగళసూత్రముగ నిరూపించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, పదునాలుగు పోగులుగను, రెండు దారములుగను లౌకికమైన మంగళసూత్రమువలె కాక, ఎనిమిదిపోగులుగను, మూడుదారములుగను ఉండు మంగళసూత్రమువలె, యెనిమిది తిరుఅక్షరములు కలిగి, మూడు పదములుగ నుండును యీ తిరుమంత్ర మనుట.

౧౧౪. మూ—దీనిచేత ఈశ్వరుడు ఆత్మలకు భర్తగ ఉండి రక్షించును అనుట.

౧౧౫. మూ—ఏతావతాప్రబంధేన—తిరుమంత్రముచేత ఎంబెరుమానుకే శేషభూతుడనైన నేను, నాకు శేషభూతుడుకాక ఉండవలయును. సర్వశేషియైన నారాయణునికే సకలవిధ కైంకర్యములు చేయగలభాగ్యము కలవాడుగ కావలయునని చెప్పబడినదని యేర్పడినది.

---

౧౧౪. అవతారిక—తిరుమంత్రమును మంగళసూత్రముగ నిరూపించినందున చెప్పబడిన అర్థమును విశదపరచుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, దీనిమంగళసూత్రముగ చెప్పినందున ఈశ్వరుడు ఈ మంత్రముతో సంబంధముగల ఆత్మలకు భర్తగ ఉండి రక్షించునని చెప్పబడె ననుట.

---

౧౧౫. అవతారిక—ఈ తిరుమంత్రముచేత ప్రతిపాదింపబడిన అర్థమును సంగ్రహముగ చెప్పి దీని ముగించుచున్నారు.

వ్యాఖ్యానము—ఏతావతాప్రబంధేన, క్రింద విశేషముగ చెప్పబడిన అర్థము యిపుడు సంగ్రహముగ చెప్పుచున్నారు. ఎంబెరుమానుకే అను చతుర్థ్యంతమైన ప్రథమాక్షరములో చెప్పిన అర్థమును, ఏ అను అవధారణముచేత మధ్యమాక్షరములో చెప్పబడిన అర్థమును శేషభూతుడనైన నేను అనుటచేత మూడవ అక్షరములోనుండు అర్థమును చెప్పినందున ప్రథమపదము అర్థము సంగ్రహించబడినది. నాకు శేషభూతుడు అని షష్ఠ్యంతమైన మకారార్థము గాక, అనుట చేతనకార్యార్థము, ఉండవలయును అనుటచేత యీ యర్థము చేతనునికి ప్రార్థనీయమనుటయు, ప్రతిపాదించుటచేత, మధ్యమపదార్థము సంగ్రహించబడినది. సర్వశేషియైన నారాయణునికే అని కైంకర్యప్రతిసంబంధినిన్ని, కైంకర్యప్రార్థనాప్రకాశికయైన చతుర్థినిన్ని, సకలవిధ...కావలయును. అని కైంకర్యప్రార్థనాప్రకారము చెప్పుటచేత తృతీయ పదార్థము సంగ్రహముగ చెప్పబడినది. విస్తారముగ చెప్పబడినదానిని మరియు యిటుల సంగ్రహించి చెప్పుట ఈతిరుమంత్రార్థమును అందరు గ్రహించి అనుసంధించుటకుగానే. అందుచేత అందరికిని యీయర్థము సదా అనుసంధించదగినది.

తిరుమంత్రప్రకరణము ముగిసినది.

పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళేశరణమ్. జీయర్ తిరువడిగళే శరణమ్.

శ్రీమతేరామానుజాయనమః.

పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

ముముక్షుప్పడి - రహస్యత్రయమ్.

ద్వయప్రకరణము—అవతారిక.

ప్రథమరహస్యమైన తిరుమంత్రముయొక్క అర్థమును అనతిచ్చిన పిదప దానిలో మధ్యమపదములోను తృతీయపదములోను ప్రతిపాదింపబడిన ఉపాయోపేయములను విశదముగ ప్రతిపాదించునట్టి ద్వయముయొక్క అర్థమును విశదపరచుచున్నారు.

ముందు అనతిచ్చిన మూడు ప్రబంధములలోను తిరుమంత్రమునకు అనంతరము చరమశ్లోకమును తెలిపి, పిమ్మట ద్వయమును తెలిపినవారు యిపుడు ద్వయమును ముందుగ చెప్పినందుకు కారణమేమనగా, యీరెండు విధములుగను చెప్పుట యుక్తమగుటచేతనే. ఈరెండు ప్రకారములకు తాత్పర్యమేమనగా చరమశ్లోకమునకు ముందు ద్వయమును చెప్పుట విధి అనుష్ఠానరూపముగ నుండుటచేత, విధిని ముందుగను అనుష్ఠానమును పిమ్మటను చెప్పుట తగియుండుటచేతను, తిరుమంత్రము ప్రాప్యపరమై, చరమశ్లోకము ప్రాపకపరమై, ద్వయము రెంటియొక్కయు అనుష్ఠాన ప్రతిపాదకముగ నుండుటచేత, ద్వయమును ముందుగను చరమశ్లోకమును పిమ్మట చెప్పుట. తిరుమంత్రములో మధ్యమ తృతీయ పదములకు వాక్యద్వయము వివరణమై, ఆద్వయమునకు చరమశ్లోకములో అర్థద్వయము వివరణముగ నుండుటచేత. కనుక ఈరెండు ప్రకారములు అనుసంధించుటకు ప్రతిబంధకములేదు.

ఈరెంటిలోను ఒకప్రకారమును మూడు ప్రబంధములలో వివరించినవారగుటచేత, యింకొక ప్రకారమును తెలుపుటకు కోరి, తిరుమంత్రార్థము తెలిపిన పిదప ద్వయార్థమును వివరించుచున్నారు.

౧. మూ—(1) ఇతరవిషయములలో గల సంగమును సంపూర్ణముగ సవాసనగ విడుచుట, (2) ఎంబెరుమానే శరణమని స్వీకరించుట, (3) పురుషార్థము తప్పదు అని దృఢముగ నమ్ముట, (4) ఆపురు

---

౧. అవతారిక — వైష్ణవుడుగనుండువానికి స్వాధికారార్థముగ అవశ్యముగ అపేక్షితమైనవాని విశదముగ చెప్పుచున్నారు.

(1) శ్లో॥ పితరం మాతరం దారాన్ పుత్రాన్ బంధూన్ సఖీన్ గురూన్।
రత్నాని ధనధాన్యాని క్షేత్రాణిచ గృహాణిచ॥

సర్వధర్మాంశ్చ సంత్యజ్య సర్వకామాంశ్చ సాక్షరాన్।
లోకవిక్రాంతచరణౌ శరణం తే వ్రజం విభో॥

పితృమాతృ సుతభ్రాతృ దారమిత్రా దయోపివా।
ఏకైక ఫలలాభాయ సర్వలాభాయ కేశవః॥

ఇత్యాది ప్రకారము బాహ్యవిషయ సంగమునంతయు, తిరిగిరాకుండ, సవాసనగ విడుచుట.

(2) ఇంకొకడు రక్షకుడు అనుట మనసులో చేరకుండ, నిరుపాధిక రక్షకుడైన సర్వేశ్వరునే రక్షకముగ స్వీకరించుట. ఈరెండు వాక్యములచేత చరమశ్లోకములో పూర్వార్థములో గల అర్థము చెప్పబడినటులను చెప్పవచ్చును. ఎటులనగా, ఇతర విషయములలో సంగము అని (సర్వధర్మాన్) అను పదములోని అర్థము, సవాసనగ విడుచుట అని (పరిత్యజ్య) అను పదము అర్థము, 'ఎంబెరుమానును' అనుటచేత (మాం) పదము అర్థము, (ఏ) అనుటచేత (ఏక) పదము అర్థము, (చరణమని) (శరణ) పదములోనుండు అర్థము, 'స్వీకరించుట' అనుటచేత (వ్రజ) పద అర్థము క్రమముగ చెప్పబడినందున.

(3) ఉపాయముయొక్క అల్పత్వమును, ఉద్దేశ్యముయొక్క దుర్లభత్వమును, స్వకృతదోష బాహుళ్యమును, అను యీమూడు శంకలులేక ఫలము తప్పక లభించును అని నమ్మియుండుట.

(4) అనగా, ఇటుల విశ్వసించి, పురుషార్థము లభించినపుడు లభించనిమ్మని ఉండక దీనివిషయమై త్వరపడుట. అనగా, యీరెండు వాక్యములచేత ఉపాయోపేయ అధికారాపేక్షితములైన మహావిశ్వాసము ప్రాప్యత్వరయు చెప్పబడినది.

పార్థమును బడయుటకు త్వరపడుట, (5) జీవించియుండువరకు దివ్య దేశములలో ఆసక్తిగలవాడై, గుణానుభవ కైంకర్యమే కాలక్షేపముగ నుండుట, (6) ఇటుల ఉండు శ్రీవైష్ణవులయొక్క గౌరవమును తెలిసికొని సంతోషించియుండుట, (7) తిరుమంత్రములోను ద్వయములోను, నియమము గలిగి ఉండుట, (8) ఆచార్యప్రేమముతో నిండియుండుట,

---

(5) పరమపదము చేరి భగవదనుభవకైంకర్యము చేయుట అను పురుషార్థములో త్వరపడుచుండు కాలములోను యీ శరీరముతోడ ఉండు కాలములోను దివ్యదేశములలో ప్రావీణ్యము గలవాడై, వానిలో నిలిచియుండు సర్వేశ్వరునియొక్క కల్యాణ గుణానుభవమును తద్వారా కరణత్రయముచేత వానివిషయములో చేయు కైంకర్యమే కాలక్షేపముగ ఉండుట.

(6) క్రిందచెప్పిన యీగుణములన్నియు గలిగిన శ్రీవైష్ణవులను చూచినపుడు, కుంపటిలో తామర మొలచినటుల, యీ విభూతిలో యిట్టివారు కొందరు కలరేయని వారి వైభవమును గ్రహించి వారివిషయమై ప్రీతికలిగియుండుట. ఇట్టి గుణములు విశేషముగ యేర్పడినను భాగవతులవిషయమై యిట్టి భక్తి కలుగుట దుర్లభము.

(7) మంత్రాంతరములయొక్క సమీపమునకు మరచియు పోక, త్యాజ్యోపాదేయములను స్పష్టముగ తెలుపునట్టి తిరుమంత్రములోను, దాని అర్థవివరణమైన ద్వయములోను, ఆసక్తిగలవాడై యుండుట.

(8) అనగా, క్రింద తెలిపిన విషయములను ఉపదేశరూపముగ తనకు బోధించిన ఆచార్యుని విషయములో,

౧. శ్లో॥ యస్య దేవే పరాభక్తిర్యథా దేవే తథా గురౌ ।
తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశన్తే మహాత్మనః ॥
౨. ఆత్మనో హ్యతినీచస్య యోగిధ్యేయ పదార్హతాం ।
కృపయైవోపకర్తార మాచార్యం సంస్మరేత్సదా ॥

అనినటుల, ప్రేమము అతిశయించియుండుట.

(9) ఆచార్యుని ప్రక్కలోను, ఎంబెరుమాన్ ప్రక్కలోను కృతజ్ఞుడై యుండుట, (10) జ్ఞానము, విరక్తి, శాంతి, కలిగియుండు పరమసాత్వికునితో సహవాసము చేయుట అను యీ పది విషయములు వైష్ణవాధికారికి అవశ్య మపేక్షితములు.

౨. మూ—ఈయధికారికి రహస్యత్రయము అనుసంధేయము.

3. మూ—సకల ప్రమాణములలోను దేహముచేత పురుషార్థము అని చెప్పబడుచున్నది. తిరుమంత్రములో ఆత్మచేత పురుషార్థమని చెప్పబడుచున్నది. చరమశ్లోకములో ఈశ్వరునిచేత పురుషార్థమని చెప్పబడుచున్నది. ద్వయములో పెరియపిరాట్టియారుచేత పురుషార్థమని చెప్పబడుచున్నది.

---

(9) అనగా, నిత్యసంసారియైన తన్ను నిత్యసూరులకు యోగ్యమైన పురుషార్థములకు తగినటుల, ఇనుమును బంగారము చేయువారివలె, దిద్దిన ఆచార్యుని విషయములోను, అద్వేషాదులను కలిగించి ఆచార్యునితోడ చేర్చిన ఎంబెరుమాన్ విషయములోను ఉపకారస్మృతి కలిగినవాడై యుండుట.

(10) అనగా, తనకు చాంచల్యము కలిగినను, చలించక కటాక్షించుటకు యోగ్యముగను క్రిందచెప్పిన విషయములు తనకు వృద్ధియగుటకు తగిన తత్త్వయాథాత్మ్య జ్ఞానమును, అప్రాప్తవిషయ విరక్తియు, యీరెండును మనకు కలవని గర్వము లేకుండునట్టి శాంతియు గలిగియుండు పరమసత్వనిష్ఠుడైయుండు భాగవతునితోడ వసించుచుండుట.

---

౨. అవతారిక—ఈయధికారికి అనుసంధానవిషయము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, క్రింద చెప్పబడిన పది ఆకారములుగల యీ యధికారికి ఆ జ్ఞానానుష్ఠానములకు వర్ధకమైన రహస్యత్రయము అనుసంధానవిషయముగ ఉండవలయు ననుట.

---

3. అవతారిక—ద్వయములో చెప్పబడిన అర్థముయొక్క గౌరవమును తెలుపుటకై శాస్త్రము తిరుమంత్రము చరమశ్లోకము వీనిలో చెప్పబడిన ప్రకారములను దెలిపి, పిదప, దీనియొక్క వైభవమును తెలుపుచున్నారు.

౪. మూ—పెరియపిరాట్టియారుచేత పురుషార్థము అనుట, యీమె పురుషకారముగ నుండినంగాని యీశ్వరుడు కార్యము చేయడు అనుట.

౫. మూ—ద్వయమునకు అధికారి ఆకించిన్యము అనన్యగతిత్వము గలవాడు.

వ్యాఖ్యానము—అనగా, (1) చేతనుని విశిష్టవేషములో గురియైన సకల శాస్త్రములలోను సాధనానుష్ఠాన యోగ్యమైన దేహముచేత వీనికి పురుషార్థలాభము అని చెప్పబడినది.

(2) నిష్కృష్టవేషములో గురియైన తిరుమంత్రములో యితడు స్వరక్షణ స్వాన్వయబుద్ధి విడిచినంగాని ఈశ్వరుని రక్షకత్వం జీవించినందున తత్ప్రవృద్ధి విరోధియైన స్వప్రవృత్తిని విడిచి నుండు ఆత్మచేత పురుషార్థలాభమని చెప్పబడుచున్నది.

(3) ఈశ్వరస్వాతంత్ర్యములో గురియైన చరమశ్లోకములో యితనియొక్క స్వీకారము అపేక్షింపక తానే యితని గ్రహించి ప్రాప్తిప్రతిబంధక సకల పాపములు పోగొట్టవలసిన తిరువడిగళులో చేర్చుకొనునట్టి ఈశ్వరునిచేత పురుషార్థలాభము చెప్పబడుచున్నది.

(4) ఈశ్వరునియొక్క లక్ష్మీవిశిష్టవేషములో గురియైన ద్వయములో విశేషణభూతమైన పెరియపిరాట్టియారుచేత పురుషార్థలాభమని చెప్పబడుచున్న దనుట.

---

౪ అవతారిక—ఉపాయము ఈశ్వరుడుగ నుండగా యీమెచేత పురుషార్థలాభమెటుల అనుటకు సమాధానము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, ఇష్టప్రాప్తి, అనిష్టపరిహారములు రెంటినిచేయువాడు ఈశ్వరుడుగ నుండగా, పెరియపిరాట్టిచేత యితనికి పురుషార్థలాభము అనుట యితని అపరాధమును గమనించక రక్షించునటుల యీమె పురుషకారము చేసినంగాని ఈశ్వరుడు యితనికార్యము చేయడు అనుట.

---

౫. అవతారిక—క్రింద సామాన్యముగ వైష్ణవాధికారికి అపేక్షితములు చెప్పబడినవి. ఇపుడు విశేషించి ద్వయమునకు అధికారియైనవానికి అపేక్షితములు చెప్పుచున్నారు.

౬. మూ— ఈరెండు ప్రపన్నపరిత్రాణములో చెప్పబడెను.

౭. మూ—దీనిలో మొదుటి భాగముచేత పెరియపిరాట్టియారును ముందుంచుకొని ఈశ్వరుని తిరువడిగళును ఉపాయముగ బడయుట. రెండవభాగముచేత ఆచేరికలో కైంకర్యము యాచించుట చెప్పబడినది.

౮. మూ—శ్రీ యని పెరియపిరాట్టియారుకు తిరునామము.

వ్యాఖ్యానము—అనగా, సిద్ధోపాయవరణ ప్రతిపాదకమైన ద్వయమునకు అధికారి "అకించినోగతిః" "త్వమేవోపాయ భూతోమేభవ" అనియు, "అకించినోనన్యగతిశ్శరణ్య" అనునటుల ఆకించిన్యము, అనన్యగతిత్వము అయిన రెంటిని కలవా డనుట.

---

౬. అవతారిక—అర్థము స్పష్టము

---

౭. అవతారిక—ద్వయమునకు వాక్యార్థము చెప్పచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈద్వయములో పూర్వఖండముచేత (శ్రీమత్) అని పెరియపిరాట్టియారును ముందుంచుకొని, (నారాయణచరణౌ) అని ఈశ్వరుని తిరువడిగళును, (శరణంప్రపద్యే) అని ఉపాయముగ పొందుట. ఉత్తర ఖండముచేత (శ్రీమతే) అని పెరియపిరాట్టి ఆయనగ చేరియుండుటలో (నారాయణాయ) అని చతుర్థిచేత కైంకర్యమని కోరుట అనుట. (నమస్సు) కైంకర్యవిరోధి నివృత్తి ప్రతిపాదకమైనందున కైంకర్యమును యాచించుట అనుటలో అంతర్భూతము.

---

౮. అవతారిక—శ్రీ అను పదార్థమును వివరించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, శ్రీ శబ్దము సంపదాదులకు వాచకముగ లోకములో వ్యవహారముండుటచేత దాని నిషేధించుటకొరకై శ్రీ అను యీశబ్దము పెరియపిరాట్టియారుకు తిరునామము అనుచున్నారు. అందుచేత నేకదా,

శ్లో॥ లక్ష్మీః పద్మాలయా పద్మా కమలా శ్రీర్హరిప్రియా।
ఇన్దిరా లోకమాతా మా రమా మంగళదేవతా ॥

అని తిరునామములతో సహ పఠితమైనది. ఈతిరునామము తదితర తిరునామములవలెకాక 'శ్రీరితి ప్రథమన్నామ లక్ష్మ్యాః' అనినటుల యీమెకు ప్రథమాభిధానముగ

౯. మూ—శ్రీయతే శ్రయతే.

౧౦. మూ—దీనికి అర్థము— అందరికి యీమెను ఆశ్రయించుట స్వరూపలాభమైనటుల, యీమెకు వాని ఆశ్రయించుట స్వరూపలాభముగ ఉండును అని.

౧౧. మూ—ఇపుడు యీమెను చెప్పుట పురుషకారముగ.

నుండును. 'అ ఇతి భగవతో నారాయణస్య ప్రథమాభిధానమ్' అని అకారము ఈశ్వరునికి ప్రథమ అభిధానమైనటుల అయినది. ఈమెకును యిది ప్రథమాభిధానముగ నుండనుట. అ అకారము అతనియొక్క రక్షకత్వమునకు యేకాంతమైన స్వభావమును చెప్పునదిగ నుండును. ఈ శ్రీ శబ్దము యీమెయొక్క పురుషకారత్వమునకు ఏకాంతమైన స్వభావమును చెప్పునదిగ నుండును.

---

౯. అవతారిక—శ్రీ శబ్దమునకు వ్యుత్పత్తిద్వయము చెప్పుచున్నారు

వ్యాఖ్యానము—అనగా, 'శ్రిఞ్ సేవాయాం' అను ధాతువులో, 'శ్రీయత ఇతి శ్రీః, శ్రయతి ఇతి శ్రీః' అను సిద్ధమైన కర్మణివ్యుత్పత్తి, కర్తరివ్యుత్పత్తి, చెప్పబడినది.

---

౧౦. అవతారిక—ఈ వ్యుత్పత్తి ద్వయమునకు అర్థము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, ఈరెండు వ్యుత్పత్తులకు అర్థము. శ్రీయతే అని అందరిచేత సేవింపబడుచున్నారు అనుటచేత సకలచేతనులకు యీమెను ఆశ్రయించుట తమయొక్క శేషత్వరూపస్వరూప లాభమనుట, శ్రయతే అని యీశ్వరుని యీమె సేవించుచున్నారు అనుటచేత యీమెకును ఈశ్వరుని ఆశ్రయించుట తనయొక్క స్వరూపలాభముగ నుండును. ఈమెకు చేతనుని విషయములో శేషిత్వము. ఈశ్వరవిషయములో శేషత్వము యెల్లపుడు ఉండును. కనుక, ఈసేవ్యత్వ, సేవకత్వములు, రెండును యీమెకు నిత్యమై యుండును.

---

౧౧. అవతారిక—ఈమెకుగల పురుషకారత్వము, ప్రాప్యత్వము, అను రెంటిలో పురుషకారత్వము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, పురుషకారముగ అనుటచేత ఉపాయవస్తు విశేషముగ నుండు స్వరూపముచేత యీమెకు ఉపాయత్వములో అన్వయము చెప్పుపక్షము కొట్టుబడిపోయినది.

౧౨. మూ—జలములో ఉష్ణము వృద్ధియగునటుల చల్లని హృదయములో అపరాధముచేత కోపము కలిగినపుడు సైరించుట యీామె కుగాను.

---

౧౨. అవతారిక—ఈశ్వరునియొక్క నారాయణత్వ ప్రయుక్తమైన స్వాభావిక సంబంధాది జ్ఞానముగలవాడై వాని అశ్రయించునట్టి యీచేతనునికి యీామెను పురుషకారముగ ముందుంచుట యెందుకు అనుటకు సమాధానము.

వ్యాఖ్యానము—చల్లని జలములో, సమీపమునకు పోవుటకు తగని, ఉష్ణము వృద్ధియగునటుల, 'సుహృదం సర్వభూతానాం' 'సమోఽహం సర్వభూతేషు' అనునటుల సర్వభూత సుహృత్వము, సమాశ్రయణీయత్వే సమత్వమైన స్వభావవిశేషముల చేత ప్రసన్నమై చల్లగనుండు హృదయములో,

శ్లో॥ పరిపూర్ణాగసి జనే హితస్రోతోవృత్త్యా భవతిచ కదాచి త్కలుషధీః॥

అనునటుల చేతనుడు విశేషముగ చేసిన అపరాధములవల్ల 'క్షిపామి' 'నక్షమామి' అనినటుల కోపముకలిగినపుడు అపరాధమును సైచుట.

'కిమేత న్నిర్దోషః కఇహ జగతి' యిత్యాదులచేత తన ఉపదేశాదులచేత ఆ కోపమును చల్లార్చి దయను పుట్టించును ఈమెకుగాను అనుట. కనుక, సంబంధ జ్ఞానము గలిగినవానికి అపరాధభయముచేత పురుషకారపురస్కరణం అపేక్షితమని తాత్పర్యము.

శ్రీభగవద్గీతలో

శ్లో॥ భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్।
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తి మృచ్ఛతి ॥

శ్లో॥ సమోఽహం సర్వభూతేషు నమే ద్వేష్యోస్తి నప్రియః।
యే భజన్తితు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్ ॥

శ్రీగుణరత్నకోశములో

శ్లో॥ పితేవ త్వత్ప్రేయా౯ జనని పరిపూర్ణాగసి జనే।
హితస్రోతోవృత్త్యా భవతిచ కదాచి త్కలుషధీః।
కిమేత న్నిర్దోషః కఇహ జగతీతి త్వముచితై।
రుపాయై ర్విస్మార్య స్వజనయసి మాతా తదసి నః ॥

౧౩. మూ.—ఈమె తల్లియై వీరి క్లేశములను సైచలేక, అతనికి భార్యయై ప్రీతివిషయమై ఉంపుటచేత దోషరహితమైన పురుషకారము.

౧౪. మూ.—తిరువడిని శాంతపరచును ఆమె. తాను చెప్పినటుల విను వాని శాంతపరచుట చెప్పవలసినది లేదు కదా.

శ్లో॥ తా నహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్ ।
క్షిపా మ్యజస్ర మశుభా న్నాసురీష్వేవ యోనిషు ॥

వరాహపురాణములో

శ్లో॥ మద్భక్తం శ్వపచం వాపి నిన్దాం కుర్వంతి యే నరాః ।
కల్పకోటిశతేనాపి నక్షమామి వసున్ధరే ॥

---

౧౩. అవతారిక—తదితరులకంటె యీమె యొక్క నిర్దోషమైన పురుషకారము చెప్పబడుచున్నది.

శ్లో॥ త్వం మాతా సర్వలోకానాం దేవదేవో హరిః పితా ।
త్వయైత ద్విష్ణునా చామ్బ జగద్వ్యాప్తం చరాచరమ్ ॥

అనియు, 'అఖిల జగన్మాతరం' అనియు చెప్పబడినటుల యీచేతనులకు యీమె తల్లియై, ఆసంబంధముద్వారా వీరియొక్క క్లేశము జూచి సైచలేక, 'విష్ణుపత్నీ,' అనునటుల అతనికి భార్యయై, అతడు తన వైలక్షణ్యత్వమును జూచి పిచ్చిపట్టి తాను చెప్పినమాట వినునట్టి ప్రీతిని సంపాదించియుండుటచేత, నిర్దోషమైన పురుషకారమనుట.

---

౧౪. అవతారిక—నిరంకుశ స్వతంత్రుడైన సర్వేశ్వరుని శాంతపరచుటకు యీమెకుగల స్వభావమును చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, తన్ను పదినెలలు తర్జనభర్త్సనములుచేసిన యీరాక్షసస్త్రీలయొక్క అపరాధములను జూచి చిత్రవధచేయుటకు యత్నించిన, మాటలు చెప్పుటలో సామర్థ్యముగల తిరువడినికూడ,

౧ శ్లో॥ రాజసంశ్రయవశ్యానాం కుర్వన్తీనాం పరాజ్ఞయా ।
విధేయానాం చ దాసీనాం కః కుప్యే ద్వానరోత్తమ ॥

౨. పాపానాం వా శుభానాం వా వధార్హాణాం ప్లవంగమ ।
కార్యం కరుణమార్యేణ నకశ్చి న్నాపరాధ్యతి ॥

౧౫. మూ—మతుప్ చేత వీరిద్దరికూడిక నిత్య మనుట.

౧౬. మూ—ఈమెతోడ కూడియే వస్తువుయొక్క సత్యము.

౧౭. మూ—ఈశ్వరస్వాతంత్ర్యమును చేతనుని అపరాధమును చూచి విడిచిపెట్టదు.

అనియు, యిత్యాది ఉపదేశములచేత శాంతపరచునట్టి యీమె తనభోగ్యతలో మునిగి మాయామృగము వెంట పొమ్మని చెప్పినపుడు పిమ్మట వచ్చునట్టి కీడును నాలోచించక దానికై పోయినట్టి, తనమాట వినునట్టివాని శాంతపరచుటకు సామర్థ్యముకలది అనుటకు సందేహ మేమి.

---

౧౫. అవతారిక—క్రింద శ్రీమత్ పదార్థములో ప్రకృత్యంశము చెప్పబడినది. ఇపుడు ప్రత్యయాంశము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈ మతుప్ 'నిత్యయోగే మతుప్' అగుటచేత దీని చేత పురుషకారభూతయైన పిరాట్టియు, ఈశ్వరుడునైన యిద్దరియొక్క కూడిక యెల్లప్పుడు కలదనుట చెప్పబడిన దనుట.

---

౧౬. అవతారిక—ఈనిత్యయోగము ఉపపాదింపబడుచున్నది.

శ్లో॥ శ్రియఃపతి ర్నిఖిల హేయప్రత్యనీక కల్యాణైకతా ।
నస్స్వేతర సమస్తవస్తు విలక్షణానన్త జ్ఞానానన్దైక స్వరూపః ॥

అని స్వరూపనిరూపకమైన జ్ఞానానందములకు ముందుగనే శ్రియఃపతిత్వమును చెప్పినట్టి వానిస్వరూపమునకు ప్రధాననిరూపకముగనుండుటవలన యీమెతోకూడియే వస్తువుయొక్క సద్భావం ఉండుట అనుట. ఏతావతా ప్రబంధేన స్వరూపానుబంధిత్వ ప్రయుక్తమైన నిత్యయోగమును చెప్పి ముగించబడినది.

---

౧౭. అవతారిక—ఇక యీమెయొక్క గుణప్రయుక్తమైన నిత్యయోగము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, అపరాధములను తప్పక లెక్కపెట్టి తగినటుల దండించునట్టి ఈశ్వరుని స్వాతంత్ర్యమును,

౧౮. మూ—చేతనునికి యీ రెంటిని తలచి భయము అక్కరలేదు.

౧౯. మూ—ఇందుచేత ఆశ్రయించుటకు రుచియే కావలసినది. సమయము చూడవలసినది లేదు అనుట.

శ్లో॥ ఆత్మా తు సర్వభూతానాం అహంభూతో హరిస్స్మృతః।
అహన్తా బ్రహ్మణస్తస్య సాహమస్మి సనాతనీ।
అహన్తం యావినాహంహి నిరుపాఖ్యో నసిధ్యతి।
అహమర్థం వినాహన్తా నిరుపాఖ్యా నసిధ్యతి॥

శ్లో॥ యద్ బ్రహ్మకల్ప నియుతానుభవేప్యనాశ్యం।
తత్కిల్బిషం సృజతి జన్తురిహ క్షణార్ధే।
ఏవం సదా సకలజన్మసు సాపరాధం।
క్షామ్యస్యహో తదభిసన్ధి విరామ మాత్రాత్॥

ఇత్యాదులలో చెప్పబడినటుల కాలతత్వము ఉండునంతవరకు అనుభవించినను కొంచెమైనను తగ్గనట్టి యీ చేతనుడు చేసిన అకృత్యకరణాది అపరాధములను, జూచి యేమిసంభవించునో అను భయముచేత, ఈశ్వరుని విడిచి ఒకక్షణమైనను ఈమె ఉండుటలేదు అనుట.

---

౧౮. అవతారిక—ఇందుచేత చేతనునికి గలిగిన ప్రయోజనము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఇటుల యీమె జాగ్రత్తగనుండుటచేత చేతనునికి, ఈశ్వరస్వాతంత్ర్యము స్వాపరాధము అయిన యీ రెంటిని తలచి యేమి అగునో యని భయపడవలసిన అక్కరలేదు.

---

౧౯. అవతారిక—ఇక యీమతుప్ యొక్క తాత్పర్యాంశము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—ఇటుల, పురుషకారోపాయ వస్తువులయొక్క నిత్యయోగమును ప్రతిపాదించునట్టి యీ మతుప్ చేత యీ విషయమును ఆశ్రయించువారికి ఆశ్రయించుటలో రుచియే వలసినదనుట. వీరిద్దరు కూడియుండు దశలో ఆశ్రయించవలయునని ఆశ్రయించుటకు సమయము చూడవలసిన పని లేదు.

౨౦. మూ—ఈమె సన్నిధిచేత కాకాసురునితల నిలిచినది. అది లేనందున రావణుడు చచ్చెను.

౨౧. మూ—పురుషకారబలముచేత స్వాతంత్ర్యము తగ్గినపుడు, వృద్ధియగునట్టి గుణములను నారాయణపదము వివరించుచున్నది.

---

౨౦. అవతారిక—ఈమె సన్నిధికి, అసన్నిధికి, గల తారతమ్యము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, 'దేవ్యా కారుణ్యరూపయా' అనునటుల, కృపయే రూపము ధరించి వచ్చినటుల ఉండునట్టి, స్వతంత్రుడైన ఈశ్వరునికిని స్వాతంత్ర్యమును తగ్గించి కృపను పుట్టించునట్టి, యీమె సన్నిధిచేత విశేషముగ అపరాధముచేసి బ్రహ్మాస్త్రమునకు గురియై, తలను నరకుటకు యత్నించిన కాకమును,

శ్రీరామాయణము అరణ్యకాండలో,

శ్లో॥ స తన్నిపతితం భూమౌ శరణ్య శ్శరణాగతమ్ ।
వధార్హమపి కాకుత్స్థః కృపయా పర్యపాలయత్ ॥

పాద్మపురాణములో,

శ్లో॥ పురతః పతితస్దేవీ ధరణ్యాం వాయసస్తదా ।
తచ్ఛిరః పాదయోస్తస్య యోజయామాస జానకీ ॥
శ్లో॥ ప్రాణసంశయమాపన్నం దృష్ట్వా సీతాథ వాయసం ।
త్రాహిత్రాహీతి భర్తార మువాచ దయయా విభుమ్ ॥

శ్లో॥ తముత్థాప్య కరేణాథ కృపాపీయూషసాగరః ।
రరక్ష రామో గుణవాన్ వాయసం దయయైక్షతా ॥

అనునటుల, కృపావిషయమై కాకి తల నిలిచిపోయినది. ఇటులుండగా, ఈమె సన్నిధి లేనందున, గతిలేక, స్వరక్షణకై బాణమును సంధించక ఉండినకాలములోను, కాకి చేసిన-త గొప్పఅపరాధము చేయకపోయినను, రామశరమునకు గురియై రావణుడు చచ్చెననుట. కనుక, ఆశ్రయించువారికి యీమెసన్నిధియే కావలసినదని తాత్పర్యము.

ఏతావతా ప్రబంధేన—శ్రీమత్ పదార్థము చెప్పబడినది.

---

౨౧. అవతారిక—నారాయణ పదార్థము చెప్పుచున్నారు.

౨౧. సూ—అవి యెవి యనగా వాత్సల్యము, స్వామిత్వము, సౌశీల్యము, సౌలభ్యము, జ్ఞానము, శక్తి.

వ్యాఖ్యానము—అనగా, ఉపదేశముచేతను సౌందర్యముచేతను ఎట్టివారతనను లేక అతని వశపరచుకొని కార్యము సాధించుకొనుటకు శక్తిగల పురుషకారబలముచేత, ఆశ్రయణోన్ముఖుడైన చేతనుడు అనాదికాలము చేసిన అపరాధములను తలచి కోపించి అంగీకరించను అని ఉండు ఈశ్వరుని స్వాతంత్ర్యము తగ్గినపుడు, ఆస్వాతంత్ర్యము ఉండునప్పుడు తలయెత్తుటకు సరిపడక ఉండు కష్టము తీరి, వృద్ధి పొందించునట్టి గుణములను నారాయణ పదము చెప్పుచున్నది.

---

౨౨. అవతారిక—వాని వివరించుచున్నారు.

వ్యాఖ్యానము—(1) దీనిలో వాత్సల్యము- వత్సము (దూడ) మీద గోవునకు గల భావము. అదేమనగా, వత్సముయొక్క దోషమును భోగ్యముగ గ్రహించుట. క్షీరమిచ్చి పెంచుట, దగ్గిరవచ్చినవారిని కొమ్ములతోను కాళులతోను కొట్టుట. అటులనే ఈశ్వరుడు చేతనుని దోషమును భోగ్యముగ గ్రహించి తన గుణములచేత వృద్ధిచేసి, 'కథంచన' 'నత్యజేయమ్' అనియు, 'అభయం సర్వభూతేభ్యః' అనియు చెప్పినటుల, అనుకూలురకు ప్రతికూలురకు నిమిత్తముగను అనుగ్రహించును.

(2) స్వామిత్వము—అనగా, ఈచేతనుడు విముఖుడైనుండు దశలోను విడువక నిలిచి సత్తునే గ్రహించి కాపాడుటకు హేతువైన ఒకసంబంధ విశేషము. అనగా, సొత్తుకలవాడు ఉండునట్టి స్థితి. అద్వేషము ప్రారంభించి కైంకర్యపర్యంతము కలిగిన స్వభావవిశేషమంతయును కలిగించుట ఆబంధ విశేషముచేతనే.

(3) సౌశీల్యము—అనగా, ఉభయవిభూతియోగముచేతను పెరియపిరాట్టియారుతో కూడిఉండుటచేతను, నిరంకుశముగనుండు, ఈశ్వరునియొక్క గౌరవమును, తమయొక్క అల్పత్వమును జూచి, వెనుకకుపోక, అందరితోడ సమానముగా పైబడి నిష్కళంకముగ చేరుటయును, అది తనకు లాభముని తలంచుటయు, ఎదిరి కోరనప్పుడును సహా, తాను పోయి అతనితో చేరుటయును.

(4) సౌలభ్యము—అనగా, కన్నులకు అగుపడకుండునట్టి అతడు కన్నులతో చూచి ఆశ్రయించబడునటుల సులభుడుగ ఉండుట.

౨౩. మూ—అపరాధమును జూచి అసహ్యపడక ఉండుటకు వాత్స
ల్యము. కార్యముచేయును అని నమ్ముటకు స్వామిత్వము.
స్వామిత్వమును జూచి విడిచిపోకుండుటకు సౌశీల్యము.
కని నూచి ఆశ్రయించుటకు సౌలభ్యము. విరోధిని పో
గొట్టి అతని ఇచ్చుటకు జ్ఞాన శక్తులు.

---

(౫) జ్ఞానము—అనగా, ఈచేతనునికి త్రోసిపుచ్చవలసిన అనిష్టములను యీయవలసిన అభీష్టములను సాక్షాత్తుగ గ్రహించుటకు యోగ్యమైన స్వవ్యతిరిక్త సమస్త పదార్థములను ఏకకాలములో చూచుటకు తగినట్టి బుద్ధి.

(౬) శక్తి—అనగా, హేయములైన నిత్యసంసారులను ఉపాదేయతములైన నిత్యసూరులతోడ ఒకగోష్ఠిగ చేయునట్టి అఘటితఘటనా సామర్థ్యము.

వీనిలో వాత్సల్యాదులు నాలుగు ఆశ్రయణ సౌకర్యాపాదకము (అనగా, ఆశ్రయించుటకు అనుకూలమైనవి). జ్ఞానము శక్తి అను రెండు ఆశ్రిత కార్యాపాదకము (అనగా, ఆశ్రయించినవారిని రక్షించుటకు సాధకములు). జ్ఞానశక్తులను చెప్పుటె, ప్రాప్తి పూర్తులకు ఉపలక్షణము. కార్యకరత్వమునకు అవియు అపేక్షితము లగుటచేత.

---

౨౩. అవతారిక—ఈగుణములకు ప్రయోజనము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము - (౧) అనగా, ఆశ్రయణోన్ముఖుడైన యీచేతనుడు తనదోషములను జూచి భయపడక యుండుటకు కారణము దోషములను భోగ్యముగ గ్రహించునట్టి (వాత్సల్యము).

(౨) కార్యము చేయునో చేయడో అను సంశయములో కార్యముచేయునని విశ్వసించుటకు యోగ్యమైనది లాభాలాభములు తనవే యైనట్టి (స్వామిత్వము).

(౩) ఉభయ విభూతులకు యోగ్యుడుగనుండు గౌరవమునకు ప్రకాశకమైన స్వామిత్వమును జూచి స్వనికర్షానుసంధానముచేత విడిచిపోకుండుటకు యోగ్యమైనది, తగ్గినవారితో కళంకములేక కలిసియుండు స్వభావమైన (సౌశీల్యము).

(౪) అతీంద్రియుడు అని వెనుకకు తెరుగక కన్నులతో సేవించి ఆశ్రయించుటకు యోగ్యము, తనయొక్క రూపమును చక్షుర్విషయము చేయునట్టి (సౌలభ్యము).

౨౮. మూ—ఇక్కడ చెప్పిన సౌలభ్యమునకు సీమాభూమి (ఎల్ల) అర్చావతారము.

౨౯. మూ—ఇదియ పరవ్యూహ విభవములవలెకాక కన్నులతో చూడదగినటుల ఉండును.

౩౦. మూ—ఇదియంతయు మనము న పెరుమాళ్ విషయములో చూడవచ్చును.

---

(౧) సర్వపాపేభ్యో మోక్షయిష్యామి అనునటుల ప్రాప్తివిరోధిని పోగొట్టి, ప్రాప్యుడైన తన్ను ఉపకరించుటకు యోగ్యము, ప్రాప్తాయైన యితడు క్రింద ఉండిన స్థితిని, యికమీదు యితనికి చేయవలసిన కార్యములను తెలిసికొనుటకు, తెలిసికొనినరీతిగనే చేసి పూర్తిచేయుటకు యేకాంతములైన (జ్ఞాన శక్తులు) అనుట.

---

౨౮. అవతారిక—ఆశ్రయణ సౌకర్యాపాదక గుణచతుష్టయములోను సౌలభ్యము ప్రధానమగుటచేత ఆసౌలభ్యకాష్ఠను చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈశపనములో ఆశ్రయణోపయోగియైన సౌలభ్యమునకు సీమాభూమి, ఆశ్రితులు కోరిన ఒకరూపమును, తిరుమేనిగ గ్రహించి సదాసన్నిధిచేసియుండు అర్చావతారమనుట

---

౨౯. అవతారిక—ఈయర్చావతారమును ఉపపాదించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, యీయర్చావతారము దేశవిప్రకృష్టతచేత కన్నులకు గోచరించని పరవ్యూహములను, కాలవిప్రకృష్టతచేత కన్నులకు విషయము కాకపోవునట్టి విభవమును వలెకాక, ఆసన్నమై, అనవరతసన్నిధి చేసికొనియుండుటచేత, అనవరతము కన్నులతో సేవింపదగినటు లుండును అనుట.

---

౩౦. అవతారిక—ఈగుణము న్నియు అర్చావతారములో చూడవచ్చును అని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—ఆశ్రయణ సౌకర్యాపాదకములగను, ఆశ్రిత కార్యాపాదకములగను చెప్పిన గుణములు అన్నియు, వీని జూమటను కోరికగల మనకు, మనయొక్క పెరుమాళ్ వద్ద చూడవచ్చును అనుట.

౭౭. మూ—తిరుహస్తములలో నుంచుకొసిన దివ్యాయుధములు, భయపడవలదు అని చెప్పు అభయహస్తము, ధరించిన కిరీటము, ముఖము, మందహాసము, ఆసనపద్మములో ఉంచబడిన తిరువడిగళుగ నిలిచియుండు రీతే మనకు రక్షకము.

౭౮. మూ—రక్షకత్వ భోగ్యత్వములు రెండును యీ దివ్యమంగళ విగ్రహములో అగుపడుచుండును.

---

౭౭. అవతారిక—పెరుమాళ్ళ విషయములో యీ గుణములకు ప్రకాశకముగ నుండు గురుతులు చెప్పి, వానితో నిలిచియుండు రీతియే మనకు రక్షకమని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, కార్యకరత్వోపయోగియైన జ్ఞానశక్తులకు ప్రకాశముగ రీతిగ తిరుహస్తములలో ధరించుకొనియుండు (శంఖుచక్రాదిదివ్యాయుధములు), వాత్సల్యప్రకాశక మగునట్టి (అభయహస్తము), స్వామిత్వప్రకాశకమైన (కిరీటధారణము). సౌశీల్యప్రకాశకమైన (ముఖము మందహాసము), అందరికిని చూచి పొందుటకు యోగ్యమైన సౌలభ్యప్రకాశకమైన ఆసనపద్మములో నిలిపిన (తిరువడిగళు)గ వేంచేసియుండు స్థితియే అనన్యగతికులైన, మనకు రక్షకము అనుట.

---

౭౮ అవతారిక—ఉపాయోపేయనిష్ఠులకు అపేక్షితములైన ఆకారములు రెంటిని క్రిందచెప్పినటుల, నిలిచియుండు దివ్యమంగళవిగ్రహములో అగుపడు నను చున్నారు.

వ్యాఖ్యానము—రక్షణపరికరములైనదివ్యాయుధములతోను, రక్షణమునకు ధరించిన కిరీటముతోను, కూడియుండుటచేత రక్షకత్వము తోచుటచేతను, ఆయాభరణములే సౌందర్యమునకు యోగ్యమై అభయహస్తము ముఖము మందహాసము, పద్మాసనములో నిలుపబడిన తిరువడిగళు, వీనిలో ఒక్కొకటె, సౌందర్యమునకు సీమాభూమిగ ఉండుటచేత భోగ్యత్వము తోచుటచేతను, రెండును తిరుమేనిలో ప్రకాశించును అనుట. ఏతావతాప్రబంధేన. నారాయణ పదార్థము చెప్పి ముగించబడినది.

౨౯. మూ—(చరణౌ) రెండు తిరువడిగళును

౩౦. మూ—దీనిచేత కూడికయొక్క సౌందర్యము, ఉపాయపూర్తియు చెప్పబడినది.

౩౧. మూ—పిరాట్టియు అతడును విడిచినను తిరువడిగళు విడిచిపెట్టవు. బలముగల తిరువడిగళుగ ఉండును.

౩౨. మూ—శేషిప్రక్కలో శేషభూతుడు దిగునట్టి రేవు. శిశువు తల్లి చంటిలో నోరు పెట్టినటుల.

---

౨౯. అవతారిక—అర్థము స్పష్టము.

౩౦. అవతారిక—ఈ ద్వివచనముచేత చెప్పబడిన అర్థమును వివరించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, చరణౌ అని రెండుతిరువడిగళును చెప్పిన యీపదము చేత రెండు తామర పుష్పములను నిండించి యుంచినటుల ఉండు కూడిక సౌందర్యము. ద్వివచనము, యీరెంటికిపైన యింకొకటి చొచ్చుటకు సరిపడనందున సహాయాంతరనిరపేక్షమైన ఉపాయపూర్తినిన్ని చెప్పుచున్న దనుట.

౩౧. అవతారిక—ఉపాయత్వైకాంతమైన తిరువడియొక్క గుణాధిక్యము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, శ్రీమత్ పదములో పురుషకారభూతగ చెప్పినపిరాట్టియు, ఆమె కోపగించినను, నాథక్తులు ఆటుల చేయుదు, అనునటుల నారాయణపదములో చెప్పినగుణవిశిష్టుడైన అతడును చేయివిడిచినను, తిరువడిగళు తమవైలక్షణ్యముచేత, చేతనుని పోనీయక పట్టుకొనును అనుట.

౩౨. అవతారిక—ఈగుణాధిక్యమును పట్టియేకాక, ఇతనియొక్క స్వరూపానుగుణము తిరువడిలో ఆశ్రయించుననుట సదృష్టాంతముగ చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, శేషిప్రక్కలో ఆశ్రయించుటకు దిగునట్టి శేషభూతునియొక్క స్వరూపానుగుణమగు రేవు తిరువడిగళేను. శిశువు తల్లియొక్క తదితర అవయవములుండగా వాని విడిచి తనకు అని యేర్పడిన చంటిలో నోరుపెట్టునటుల అనుట.

33. మూ—దీనిచేత పిరాట్టికి స్థానమై గుణప్రకాశకమునునై, శిశుపాలునికూడ దద్దిచేర్చుకొనునట్టి తిరుమేనును స్మరించుట.

3౪. మూ—శరణమ్ ఇష్టప్రాప్తికిని, అనిష్టనివారణమునకును తప్పని ఉపాయముగ.

3౫. మూ—దీనిచేత ప్రాప్యమే ప్రాపకము అనుట.

3౬. మూ—క్రింద తెలిపిన మూడును ప్రాప్యముకదా.

---

33. అవతారిక—తిరువడిగళను చెప్పట తిరుమేనికి ఉపలక్షణ మనున్నారు.

వ్యాఖ్యానము—అనగా, చరణౌ అని విగ్రహ ఏకదేశమైన తిరువడిని చెప్పట చేత శ్రీమత్ పదములో చెప్పబడిన పురుషకారభూతయైన పిరాట్టికి స్థానమై, నారాయణ పదములో చెప్పబడిన గుణములకు ప్రకాశకమై, విశేషముగ ద్వేషముకలిగినవాడై దూషించుచుండిన శిశుపాలునిసహా తనసౌందర్యముచేత, ద్వేషానులు పోవునటులదిద్ది అంగీకరించినట్టి స్వభావముగల దివ్యమంగళ విగ్రహమును సంస్మరించుట అనుట.

---

3౪. అవతారిక—శరణమ్ అనుటకు అర్థము చెప్పచున్నారు.

శ్లో॥ ఉపాయే గృహరక్షిత్రో శ్శబ్దశ్శరణ మిత్యయం।
వర్తతే సాంప్రతంచైష ఉపాయార్థైకవాచకః॥

వ్యాఖ్యానము—ఈ శబ్దము రక్షకునికిని, గృహమునకును, ఉపాయమునకును, వాచకముగ నుండినను, యిచట ఉపాయమునకే వాచకమగుటచేతను, ఉపాయకృత్యము యిష్టానిష్టప్రాప్తి పరిహారకరణమగుటచేతను, యిష్టప్రాప్తికిని అనిష్టనివారణమునకును తప్పని ఉపాయమని యీపదమునకు అర్థము చెప్పబడినది. అనిష్టమనగా, అవిద్య, అవిద్యాకార్యమైన రాగద్వేషములు, పుణ్యపాపరూపమైన కర్మలు, దేవాది చతుర్విధ శరీరములు, ఆధ్యాత్మికాది దుఃఖపరంపర. ఇష్టమనగా, అర్చిరాదిమార్గ గమనము, పరమపదప్రాప్తి, పరమాత్మ దర్శనము, గుణానుభవ కైంకర్యము.

---

3౫. వ్యాఖ్యానము—క్రిందచెప్పిన విషయమును ఉపాయముగ చెప్పిన దీనిచేత ప్రాప్యవస్తువే ప్రాపకమని చెప్పబడిన దనుట.

---

3౬. అవతారిక—క్రింద ప్రాప్యప్రసంగము కలిగినదా అను ప్రశ్నకు సమాధానము సెలవిచ్చుచున్నారు.

3౭. మూ—ఈచేతనుడు, గత్యంతరము లేనందున, ఉపాయముగ గ్ర హించుచున్నాడు.

3౮. మూ—చరణౌ శరణమ్ అనుటచేత, ఉపాయాంతర వ్యావృత్త మైన ఉపాయ మనుట.

3౯. మూ—ప్రపద్యే ఆశ్రయించుచున్నాను.

వ్యాఖ్యానము – అనగా, సమస్తపదమైన పూర్వపదములో చెప్పిన లక్ష్మీవిశిష్టత్వము, కల్యాణగుణయోగము, దివ్యమంగళవిగ్రహోపేతత్వము అనునట్టి మూడును శ్రియాసార్థం, ఆస్తే, సర్వాన్ కామాన్ అశ్నుతే, సదాపశ్యంతి, అని చేతనునికి అనుభవ విషయముగ చెప్పబడిన వగుటచేత ప్రాప్యముకదా అనుట.

---

3౭ అవతారిక—ప్రాప్యమైన తిరుమేనిని ఉపాయముగ చెప్పుటకు కారణము తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అకించనుడై అనన్యగతియై ఉండు యీ చేతనుడు, తాను చేయునదేమియు లేనందున, భోగ్యమైన పాలును మందుగ స్వీకరించువానివలె, ప్రాప్యమైన దానినే ప్రాపకముగ స్వీకరించుచున్నాడు అనుట.

---

3౮. అవతారిక—దీనిచేత యీ యుపాయమునకు ఒక అతిశయము చెప్పబడినదనుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, చరణౌ శరణమ్ అని ప్రాప్యవస్తువునే ప్రాపకముగ చెప్పుటచేత ప్రాప్యము వేరుగను తాను వేరుగను ఉండు ఉపాయాంతరమునకంటె వ్యావృత్తమైన ఉపాయము యిది యని చెప్పబడిన దనుట.

---

3౯. అవతారిక—అనంతరము క్రియాపదమునకు అర్థము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈపదము పద గతౌ అను ధాతు సిద్ధమై గతివాచి అగుటచేతను, ఉత్తమపురుష క్రియ అగుటచేతను ఆశ్రయించుచున్నాను అని దీనికి అర్థము చెప్పబడినది.

౪౦. మూ—వాచికముగను కాయికముగను పొందినప్పటికిని ఫలము నకు కొరతలేదు. జ్ఞానాత్ మోక్షమ్ అగుటచేత మానస ముగ ఉండును.

౪౧. మూ—ఉపాయము వాడు అగుటచేత, ఇవి సాక్షాత్తుగ ఉపాయముకానందునను యీమూడును కావలసియుండునని నిర్బంధము లేదు.

---

౪౦. అవతారిక—ఇదే మానస, వాచిక, కాయిక, రూపముగ ఉండు త్రివిధ గతిలో మానసగతి చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, భవ శరణమ్ యిత్యాది ప్రకారము రక్షించవలయునని ప్రార్థించుట అగు కేవల వాచకముగను, అంజలిః పరమా ముద్రా క్షిప్రందేవ ప్రసాదినీ అనునటుల భగవత్ ప్రసాదహేతుభూతమైన అంజలిని ప్రయోగించినచో నిషాద కాకాదులవలె రక్షకవస్తువు ఉండుచోటికే వచ్చుట అగు కేవల కాయికముగను పొందినప్పటికిని ఫలసిద్ధికి కొరతలేదు. జ్ఞానాత్ మోక్షమ్ అనునటుల జ్ఞానముచేత మోక్షము అనుటచేత మానసమగు ఆశ్రయణముగ యేర్పడు ననుట. అనగా, ఒక బుద్ధి విశేషము. ఈ బుద్ధి విశేషము అనునది అనన్యార్హశేషత్వ జ్ఞానకార్యమై, యితరోపాయ వ్యావృత్తమై, భగవద్ రక్షకత్వానురూపమై, సకృదనుష్ఠేయమై, వ్యభిచారవిలంబవిధురమై, సర్వాధికారమై, నియమశూన్యమై, అంతిమస్మృతి నిరపేక్షమై, సుకరమై, యాచ్ఞాగర్భమై, దృఢాధ్యవసాయ రూపమై ఉండునట్టి ఒక జ్ఞాన విశేషము.

---

౪౧. అవతారిక—త్రివిధకరణములతోను స్వీకరించవలసినదిగ ఉండగా మానసము మాత్రమే చాలును అని చెప్పినందుకు కారణము చెప్పబడినది.

వ్యాఖ్యానము—అనగా, ఫలసిద్ధికి ఉపాయము పొందబడిన ఈశ్వరుడు అగుటచేతను, కరణత్రయముచేత కలిగిన అంగీకారములైన యివి ఆపాతప్రతీతిలో ఉపాయములవలె తోచి, విడిచిపోవునేకాని సాక్షాత్తుగ ఉపాయము కానందునను ఫలసిద్ధికి అధ్యవసాయాత్మకమైన స్వీకారము ఒకటె చాలును. ఈమూడును వలసియుండునను నిర్బంధము లేదనుట.

౪౨. మూ—వర్తమాన నిర్దేశమ్, సత్వము తలయెత్తి భయపడిన పుడు అనుసంధించుటకొరకేను.

౪౩. మూ—ఉపాయాంతరములలో మనసుపోక ఉండుటకును, కాలక్షేపమునకును, అనుకూలమగుటచేత, విడుచుటకు రానందునను, జరుగును.

౪౪. మూ—ఫలమునకు పలుమరు కావలసినదని తలంచినచో ఉపాయము జారిపోవును.

---

౪౨. అవతారిక—(సకృదేవ ప్రపన్నాయ) యిత్యాదులలో చెప్పినటుల ప్రపత్తి సకృత్ కరణీయముగ నుండగా వర్తమానముగ చెప్పినందుకు కారణము విశదపరచుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, లోకవిక్రాంత చరణౌ శరణం తే వ్రజమ్ అని భూతకాలనిర్దేశము చేయక ప్రపద్యే యని వర్తమానముగ చెప్పుట ప్రకృతితోనుండుచేతనుడు రజస్తమస్సులచేత చెదిరి పోయి ఉపాయోపాయములలో యేదేని ఒకదానిలో అన్వయించి పిమ్మట సత్వగుణము తలయెత్తి అనుతాపముకలిగి భయపడిన సమయములో ప్రాయశ్చిత్తి రియం సాత్ర యత్ పునశ్శరణమ్ వ్రజేత్ అనునటుల ప్రపత్తి తప్ప దానికి పరిహారము లేనందుననను, అదే సకృత్ కృతమైన పిమ్మట పునః కరణము కానందునను పూర్వప్రపదనమును అనుసంధించుటకొరకై చిగిరించినది అన్న దనుట.

---

౪౩. అవతారిక—ఇంకను యీ వర్తమానమునకు కొంత ప్రయోజనము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, పూర్వవాసనచేత అవశముగ ఉపాయాంతరములో మనసు పోక ఉండుటకును, ఈయనుసంధానము లేక ప్రొద్దుపుచ్చుట కష్టముగనుండుటచేత కాలక్షేపమునకును, దీనియొక్క స్వారస్యతచేత విడుచుటకు సాధ్యముకానందునకును యీ యనుసంధానము విరామములేక జరుగవలసినదిగ ఉండును అనుట.

---

౪౪. అవతారిక—ఇటులకాక, ఫలసిద్ధికిగాను అనేకసార్లు అనుసంధించుటచేత కలుగు కీడును చెప్పుచున్నారు.

౭౫. మూ—ఉత్తరవాక్యముచేత ప్రాప్యము చెప్పబడుచున్నది.

౭౬. మూ—ప్రాప్యాంతరమునకు కాదు అనుట.

౭౭. మూ—ఉపాయాంతరములను విడిచి చరమోపాయము అంగీకరించినటుల ఉపేయాంతరమైన ఐశ్వర్యకైవల్యములను విడిచి, సీమాభూమిమైన ప్రాప్యమును కోరుట.

వ్యాఖ్యానము—అనగా, క్రిందచెప్పిన ప్రయోజనములను కాక ఫలమునకు యోగ్యముగ పలుమరు అనుసంధించవలయునని కోరినపుడు, సహాయాంతర సంసర్గాసహనమైన సిద్ధోపాయము, జనుపదారము కట్టుగీ జూచి బ్రహ్మాస్త్రము వదలిపోవునటుల, జారిపోవును అనుట. ఏతావతా ప్రబంధేన పూర్వవాక్యార్థము చెప్పి ముగింపబడినది.

---

౭౫ అవతారిక—ఇక, ఉత్తరవాక్యార్థము ప్రారంభించుచున్నారు.

వ్యాఖ్యానము—ప్రాప్యమనగా శ్రియఃపతియై సర్వస్వామిగనుండు సర్వేశ్వరుని తిరువడిలో చేయు కైంకర్యము.

---

౭౬ అవతారిక—ప్రాపకవరణానంతరము ప్రాప్యము చెప్పుటకు కారణము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, పూర్వవాక్యములో ప్రతిపాదితమైన సాధనము ఫలచతుష్టయ సాధారణమగుటచేత, క్రిందచేసిన ప్రాపకవరణము ప్రాప్యాంతరమునకు కాదు అనుట, యిప్పుడు ప్రాప్యము చెప్పుచున్న దీనికి ప్రయోజనము అనుట.

---

౭౭. అవతారిక—ప్రాప్యాంతరములను విడిచి ఈప్రాప్యమును కోరుటకు కారణము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఉపాయవరణము చేయునపుడు అనన్యశరణత్వరూపమైన స్వరూపమునకు అనుగుణముగ కర్మ జ్ఞాన భక్తులగు ఉపాయాంతరములను విడిచి కడపటిదియైన సిద్ధోపాయమును స్వీకరించినటుల, ఉపేయప్రార్థన చేయునపుడును అనన్యభోగత్వరూపమైన స్వరూపమునకు అనుగుణముగ, ఉపేయాంతరములైన ఐశ్వర్య కైవల్యములను విడిచి చరమమైన ప్రాప్యమును కోరుట అనుట.

౪౮. మూ—ఇతడు ప్రార్థించవలయునా. సర్వజ్ఞుడు యితని మానసును తెలిసికొనలేడా.

౪౯. మూ—ఇతనిమాట వినినప్పుడే మనసు సంతసించును.

౫౦. మూ—శ్రీమతే,

౫౧. మూ—పెరియపిరాట్టియారుతోడ కూడి ఉండువానికి.

౫౨. మూ—వాడు ఉపాయమైనప్పుడు తానుపురుషకారముగనుండును. వాడు ప్రాప్యమైనపుడు తాను ప్రాప్యయునై కైంకర్యవర్ధకయు నై ఉండును.

---

౪౮. అవతారిక—సర్వజ్ఞుడగు ఈశ్వరునివిషయమై యితడేల ప్రార్థించవలయును అనుప్రశ్నను చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అర్థము స్పష్టము.

---

౪౯. అవతారిక—ఇందుకు బదులు చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, వ్యాధిచేత అన్నముమీద ద్వేషముగల బిడ్డ రోగము పోయి ఆకలి కలిగి అన్నమును ఆక్షేపించునట్టి మాటను వినగా కన్నతల్లి సంతోషించునటుల, అనాదికాలము ప్రాప్యాంతరప్రావణ్యమగు వ్యాధిచేత పీడింపబడి, యీప్రాప్యములో ఆశలేక ఉండిన చేతనుడు దీనిలో రుచికలిగి తనప్రక్కకు వచ్చి దీని అపేక్షించునట్టి మాటను వినగనే శేషి అయిన ఆతడు మిగులసంతోషించును. అందుకే అర్థించుచున్నాడు అనుట.

---

౫౦. అవతారిక—ఈ సముత్తరవాక్యములో ప్రతిపదమునకు అర్థము చెప్పుటకు కోరి ప్రథమపదమును ఉపాదానము చేయుచున్నారు.

---

౫౧. అవతారిక—దానికి అర్థము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—ఇనటను, శ్రీ శబ్దమునకు పూర్వవాక్యములో చెప్పిన వ్యుత్పత్తిద్వయము, దాని అర్థము, మతుప్ అర్థమైన నిత్యయోగము, అనుసంధేయము.

---

౫౨. అవతారిక—ఉపాయము ప్రాప్యము అగుసమయములలో నిత్యయోగము సమయములయందున్ను ఆకారమునకు అనుగుణముగా ఉండు యీమె స్థితిని చెప్పుచున్నారు.

౫౩. మూ—దీనిలో తిరుమంత్రములో చెప్పిన ప్రాప్యము విశదముగ తెలుపబడుచున్నది.

౫౪. మూ—ఇళయపెరుమాళువలె యిద్దరియొక్క కూడికలో కైంకర్యముచేయుట స్వరూపము.

వ్యాఖ్యానము—అనగా, వాడు చేతనులకు అనిష్టనివృత్తి ఇష్టప్రాప్తులకు ఉపాయమైనపుడు సహాయాంతరసంసర్గమును సైచదు కనుక తాను ఉపాయభావములో అన్వయించక, అపరాధులగు చేతనులయొక్క అపరాధములను జూచి, వాడు కోపపడినపుడు, కోపమును సహించి అంగీకరించునటులచేయు పురుషకారముగ ఉండును. వాడు చేతనులకు కైంకర్యప్రతి సంబంధితయా ప్రాప్యుడైనపుడు వానివలె కైంకర్యప్రతి సంబంధియై, ప్రాప్యయునై వీరుచేయు కైంకర్యమును వానిమనసులో ఒకటికి పదిగ చేసి సంతోషపరచుటచేత కైంకర్యవర్ధకయునై ఉండును అనుట.

---

౫౩. అవతారిక—తిరుమంత్రములో నుండు నారాయణ పదమునకు యీ ఉత్తర వాక్యము వివరణముగనుండు క్రమమును తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, కైంకర్యప్రతిసంబంధి ఒకమిథున మని శాబ్దముగ ప్రతిపాదించుచుండు యీవాక్యములో తిరుమంత్రములో నారాయణాయ అని కైంకర్య ప్రతిసంబంధి ఒకమిథున మనుట అర్థముగ చెప్పుటచేత అవిశదముగ చెప్పిన ప్రాప్యమును విశదముగ అనుసంధించుట అనుట. ఆతిరుమంత్రములో నారాయణునికే కైంకర్యము చేయువాడుగ కావలయును అనుటేకాక కైంకర్యమును స్వీకరించువాడు శ్రీమాన్గ ఉండవలయును అనియు, కైంకర్యము చేయువాడు అహంకారరహితుడు కావలయునుఅనియు అచ్చట చెప్పనందునను, యివి రెండును యిచ్చట చెప్పుటచేతనేకదా ఆపదమునకు యీవాక్యము వివరణమైనది.

---

౫౪. అవతారిక—ఈమిథునమునకే కైంకర్యము చేయుట స్వరూపమని సదృష్టాంతముగ చెప్పుచున్నారు.

శ్రీరామాయణము అరణ్యకాండలో,

శ్లో॥ భవాంస్తు సహవైదేహ్యా గిరిసానుషు రంస్యతే।
అహం సర్వం కరిష్యామి జాగ్రతః స్వపతశ్చతే॥

౫౫. మూ—కైంకర్యము సిద్ధించుట స్వారస్యమగుట ఆకూడికలోనే.

౫౬. మూ—నారాయణాయ,

౫౭. మూ—సర్వశేషిగ నుండువానికి

శ్రీరామాయణము అయోధ్యకాండలో

శ్లో॥ స భ్రాతుశ్చరణౌ గాఢం నిపీడ్య రఘునందనః ।
సీతా మువాచాతియశాః రాఘవంచ మహావ్రతమ్ ॥

శ్లో॥ ఏవముక్తస్తు రామేణ లక్ష్మణః సంయతాంజలిః ।
సీతా సమక్షం కాకుత్స్థ మిదం వచన మబ్రవీత్ ॥

అని పెరుమాళు, పిరాట్టియు నైన కూడికలో కైంకర్యము చేసిన ఇళయపెరుమాళువలె కైంకర్యము చేయుట యీ ఆత్మకు స్వరూపప్రాప్తమనుట. మిథునశేషత్వము స్వరూపమైనచో మిథునకైంకర్యమే కదా స్వరూప ప్రాప్తం.

---

౫౫. అవతారిక—ఆకూడికలో చేసిన కైంకర్యముయొక్క గౌరవమును చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, స్వతంత్రుడైన ఈశ్వరుడు ఉపేక్షించక కైంకర్యము స్వీకరించునటుల చేయునట్టిది యీమెగ ఉండుటచేత, అని యీమె ముందుగనే తన యొక్క స్వరూపానురూపమైన కైంకర్యమును అపేక్షించి లభించిన ఇళయపెరుమాళువలె చేతనుడు ప్రార్థించుచున్న కైంకర్యము సిద్ధించుటయును, మాతాపితలు అయిన కూడికలో శుశ్రూష చేయునట్టి పుత్రునికివలె, చేయునట్టి కైంకర్యము స్వారస్యమగుటయును, పిరాట్టియు అతడును అగు కూడికలో అనుట.

---

౫౬. అవతారిక—రెండవపదమును అర్థముచేయుటకు స్వీకరించుచున్నారు.

---

౫౭. అవతారిక—దానికి అర్థము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, నారాయణత్వము ఉభయవిభూతి నాథత్వ మగుటచేత సర్వశేషిగనుండు వానికి అని చెప్పుచున్నారు.

౫౮. మూ—దీనిలో దివ్యమంగళవిగ్రహమును, గుణములను చెప్పును.

౫౯. మూ—శేషిత్వములో గురి.

౬౦. మూ—ప్రాప్తవిషయములో కైంకర్యముకదా స్వారస్యమగుట.

---

౫౮. అవతారిక—కైంకర్యము అనుభవజనిత ప్రీతికారితమగుటచేతను, ఆప్రీతి అనుభావ్య విషయాధీనమగుటచేతను, అనుభావ్యవిషయము చెప్పవలసియుండుటచేతను, దాని వివరించుచున్నారు.

వ్యాఖ్యానము—కైంకర్య ప్రతిసంబంధియై చెప్పనట్టి యీపదములో కైంకర్యమునకు పూర్వభావిగనుండు అనుభవమునకు విషయమైన దివ్యమంగళ విగ్రహమును, కల్యాణగుణములను చెప్పును అనుట. 'సదా పశ్యంతి సూరయః' అనియు, 'సోశ్నుతే సర్వాన్ కామాన్' అనియు చెప్పినటుల దివ్యమంగళవిగ్రహము, కల్యాణగుణములను 'రసంహ్యేవాయం లబ్ధ్వానందీభవతి' అను స్వరూపమువలె కైంకర్య వర్ధకములై భోగ్యములుగనె ఉండును. గుణములు అని సామాన్యముగ చెప్పుటచేత జ్ఞానశక్త్యాదిగుణములతో వాత్సల్యాదిగుణములతో శౌర్యాదిగుణములతో హెచ్చుతగ్గులేక సకలగుణములు అనుభావ్యములుగ ఉండుటచేత పూర్వపదములో నారాయణపదములో ఉపాయవరణమునకు ఉపయుక్తముగ అనుసంధించబడిన గుణవిశేషములను యీపదములో ప్రాప్యతయా అనుసంధేయములు. ఆశ్రయమైన స్వరూపమునకు అకారద్వయము ఉండుటవలె, ఆశ్రయి అయిన గుణవిశేషములకు అకారద్వయము ఉండనే ఉండును.

---

౫౯. అవతారిక—ఈపదమునకు తాత్పర్యము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనుభావ్యత్వము అవిశిష్టమగుటచేత సకలగుణములు ప్రతిపాదితమై ఉండినను చతుర్థి అంశములో చెప్పిన వృత్తివిశేషమునకు మిక్కిలి అంతరంగముగనుండుట శేషిత్వమగుటచేత దానిలో యీపదమునకు గురి అనుట.

---

౬౦. అవతారిక—ఈశేషిత్వ కథనమునకు ప్రయోజనము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, 'సర్వం పరవశం దుఃఖ' మనియు 'సేవా శ్వవృత్తిః' యనియు చెప్పినటుల నిషిద్ధమైన అప్రాప్తవిషయములో కైంకర్యమువలెకాక 'ఛాయా వా సత్త్వ మనుగచ్ఛేత్' అనియు, 'సా కిమర్థం నసేవ్యతే' అనియు చెప్పినటుల విహితమైన ప్రాప్తవిషయములో చేయు కైంకర్యమే చేతనునికి స్వారస్యమగుట అనుట.

౬౧. మూ—ఈచతుర్థి కైంకర్యమును ప్రకాశింపచేయుచున్నది.

౬౨. మూ—కైంకర్యము నిత్యము.

౬౩. మూ—నిత్యముగ ప్రార్థించియే పొందవలయును.

౬౪. మూ—శేషికి అతిశయమును కలిగించుట శేషభూతునికి స్వరూప లాభము, ప్రాప్యము.

---

౬౧ అవతారిక—ఈపదములోనుండువిభక్తి అంశమునకు అర్థముచెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, శేషత్వజ్ఞాన కార్యమైన ఉపాయ పరిగ్రహమునకు పిమ్మట, ప్రాప్తమైయుండుటచేత తాదర్థ్య ప్రతిపాదకము కాకయే యీచతుర్థి పరిగ్రహించిన ఉపాయముయొక్క ఫలమైన కైంకర్యమును ప్రకాశింపచేయుచున్నది అనుట. కైంకర్యమును ప్రకాశింపచేయుట అనగా, కైంకర్యప్రార్థనను ప్రతిపాదించుట. కైంకర్యమనగా భగవన్ముఖవికాస హేతువైన వృత్తి విశేషము. ఈకైంకర్యము 'ఏతత్సామగాయన్నాస్తే' అనియు, 'నమ ఇత్యేవ వాదినః' అనియు, 'యేన యేన ధాతా గచ్ఛతి తేన తేన సహ గచ్ఛతి' అనియు, ఇత్యాదులలో చెప్పినటుల వాచిక, కాయిక రూపముగ నుండును.

---

౬౨. అవతారిక—ఈకైంకర్యము ప్రార్థనీయమైతే కాదాచిత్కము కాదా అను శంకకు సమాధానము.

వ్యాఖ్యానము—అనగా, శేషత్వమే ఆత్మకు స్వరూప మగుటచేతను 'అకించిత్కరస్య శేషత్వానుపపత్తిః' అనునటుల కించిత్కార అభావములో ఆ శేషత్వము అనుపపన్నమగుటచేతను, కైంకర్యము ఆత్మకు నిత్యము అనుట. కనుకనే 'నిత్యకింకరః ప్రహర్షయిష్యామి' అనియు, 'నిత్యకింకరో భవాని' అనియు ఆచార్యులు చెప్పిరి.

---

౬౩. అవతారిక—నిత్యముగ నుండినటులైతే ప్రార్థించుట యెందుకు అనుటకు సమాధానము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, విషయము ఉత్తుంగతత్వముగ నుండుటచేతను ఆశ్రయభూతుడైన చేతనుడు అత్యంత పరతంత్రుడుగ నుండుటచేతను, ప్రార్థనావిశేషము లేనపుడు కైంకర్యము సిద్ధికానందువలన, నిత్యముగ ప్రార్థించియే పొందవలయు ననుట.

---

౬౪. అవతారిక—నిత్యము ప్రార్థించుచుండవలయుననుటకు కారణముచెప్పుచున్నారు.

౬౫. మూ—నమః

౬౬. మూ—కైంకర్యములో విరోధిని పోగొట్టుచున్నది.

౬౭. మూ—విరోధి అనగా తనకని చేయునది.

౬౮. మూ—దీనిలో అవిద్యాదులును పోవును.

వ్యాఖ్యానము—అనగా, 'నాకించిత్ కుర్వత శ్శేషత్వమ్' అనినటుల శేషికి అతిశయముకాని వస్తువుకు శేషత్వము లేనందున, శేషియైన ఈశ్వరునికి తనయొక్క వృత్తివిశేషముచేత ప్రీతిరూపమైన అతిశయమును గలిగించుట శేషభూతుడైనవానికి తన స్వరూపలాభమై, అతనియొక్క ముఖోల్లాసానుభవమునకును యోగ్యముగనుండుటచేత ప్రాప్యముగను ఉండును అనుట. కనుక, ప్రార్థనీయముగనే ఉండును అని తాత్పర్యము.

---

౬౫. అవతారిక—అనంతరం చరమపదమును అర్థము చెప్పుటకు గ్రహించుచున్నారు.

---

౬౬. అవతారిక—దీని అర్థము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, నమశ్శబ్దము సామాన్యేన అహంకారమమకారములను పోగొట్టుటచేత తిరుమంత్రములో మధ్యమ పదమైన నమశ్శబ్దమువలె స్వరూపోపాయ పురుషార్థవిరోధములు మూటిని పోగొట్టుటకు తగినదిగ ఉండినను, ఇచట అటులకాక కైంకర్యప్రార్థన అనంతరోక్తమగుటచేత ఆకైంకర్యములో విరోధిని పోగొట్టు ననుట.

---

౬౭. అవతారిక—కైంకర్యవిరోధిని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—తనకని చేయుట అనగా, భోక్తాహం, మమభోగోయం, అను నటుల తన రసమునకు యోగ్యముగ తలచి చేయుట. భగవన్ముఖవికాసహేతు వగుట చేత యిది తనకు ఆదరణీయము అను ప్రపత్తితప్ప దీనిలో భోక్తృత్వ ప్రతిపత్తియు, మదీయత్వ ప్రతిపత్తియు కలిగితే అపురుషార్థముగ కదా అయిపోవును.

---

౬౮. అవతారిక—ఇకను యీకైంకర్య ప్రాప్తికి విరోధులైన అవిద్యాదులు పోవునని చెప్పుచున్నారు.

౭౯. మూ—నీకే మేము కైంకర్యము చేయుదుము అనునటుల కావలయును.

౮౦. మూ—సౌందర్యమ్ అన్తరాయమ్. క్రిందచెప్పిన కైంకర్యము అటులనే.

వ్యాఖ్యానము—అనగా, అహంకార మమకార నివృత్తిని ప్రార్థించుచున్న యీ నమస్సులో,

శ్లో॥ అనాత్మ న్యాత్మబుద్ధి ర్యాఅస్వేస్వమితియామతిః।
అవిద్యా తరుసమ్భూతి బీజమేత ద్ద్విధా స్థితమ్ ॥

అనినటుల అనాత్మలో ఆత్మరూపమైనట్టియు, కర్మోత్పత్తి కారణమై ఉండు అవిద్యయు, తత్కార్యమైన కర్మములు, తత్కార్యమై వచ్చు ప్రకృతిసంబంధము అంతయు పోవు నగుట. కనుక నేః దా ద్వయవివరణమైన గద్యత్రయములో నమశ్శబ్దార్థమును అనుసంధించునపుడు ‘ మనోవాక్కాయైః ’ యిత్యాది చూర్ణికలచేత అకృత్యకరణాద్యఖిలకర్మనివృత్తిని ‘ అనాదికాల ప్రవృత్త ’ యిత్యాది చూర్ణికలచేత అవిద్యానివృత్తిని, ‘ మదీయానాది ’ ఇత్యాదులచేత ప్రకృతిసంబంధ నివృత్తిని భాష్యకారులు ప్రార్థించి అనతిచ్చిరి. అయినను, దీనికి ప్రధానార్థము స్వప్రయోజన నివృత్తి అగుటచేత దానిపైన ఉపపాదించుచున్నారు.

---

౭౯. అవతారిక—దానిలో మొదట కైంకర్యము చేయునప్పుడు చేతనుడు ఉండవలసిన క్రమమును చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, కైంకర్యము చేయునప్పుడు నీకే మేము ఊడిగము చేయుదుము అని నీకును మాకును గాను ఉండు స్థితిని విడిచి, నీకే ముఖోల్లాసముగ మేము ఊడిగము చేయవలయును అనునటుల శేషికే ముఖోల్లాసము చేయవలయును అనుట.

---

౮౦. అవతారిక—ఇక, ఈరెండు వాక్యములచేత కైంకర్యమునకు విఘ్నములు చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, వానియొక్క విగ్రహసౌందర్యము చిత్తాపహారియై చేతనునికి చిత్తభ్రమను కలిగించుటచేత కైంకర్యమునకు విఘ్నము. ఈనమస్సున క్రింద చతుర్థిలో చెప్పిన కైంకర్యము అభిమత విషయపరిచర్యవలె. స్వరసమునకు యోగ్యము

౭౧. మూ—కైంకర్యప్రార్థనవలె యీపదములో ప్రార్థన యెప్పుడు ఉండును.

౭౨. మూ—ఔషధమే మనభోగ సంతోషమునకు అని చెప్పిరి కదా.

గ నుండుటచేత వానియొక్క ముఖవికాసమె ప్రయోజనముగ ఉండునని తలచినవానికి అదియు విఘ్న మనుట.

---

౭౧. అవతారిక—ఈవిరోధి నివృత్తి ప్రార్థన యెప్పుడును కలదని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, చతుర్థిలో చెప్పిన కైంకర్యప్రార్థన కాదాచిత్కముకాక, నిత్యముగ ఉండునటుల, యీపదములో చెప్పబడిన కైంకర్య విరోధినివృత్తి ప్రార్థనయు, యీలోకములో ఉండుకాలములోను ప్రాప్యభూమికి పోయినకాలములోను సమానముగ, సర్వకాలము, జరుగవలసినదిగ ఉండును అనుట.

---

౭౨. అవతారిక—అప్రాప్యభూమిలోగహా స్వభోక్తృత్వమునకు అవకాశము ఉండుటకు ప్రమాణము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, నీయొక్క అనుభవముచేత మాకుగలుగు ఆనందమునకు స్వభోక్తృత్వబుద్ధి కలిగించి స్వరూపమును చెరచక జీర్ణమగునటుల చేయునట్టి ఔషధమైన వాడా అని నిత్యసూరులు అనుసంధించి వాక్యముగ చెప్పిరికదా అనుట. కనుక, అ విషయ వైలక్షణ్య ప్రయుక్తమై వచ్చునట్టి స్వభోక్తృత్వబుద్ధి అక్కడను కలుగుటచేత ఈపదములో ప్రార్థన యెప్పుడును ఉండుట సిద్ధమైనది. కనుక నేకదా ముక్తులకు లక్షణము చెప్పునపుడు 'నమ ఇత్యేవవాదినః' అనుట. ఏతావతా ప్రబంధేన (శ్రీ) శబ్దముచేత పురుషకారము, (మతుప్) ప్రత్యయముచేత నిత్యయోగము, (నారాయణ) పదముచేత తదుద్భావితమైన వాత్సల్యాదిగుణములు, (చరణ) శబ్దముచేత ఆనందగుణప్రకాశకమైన దివ్యమంగళవిగ్రహము, (శరణ) శబ్దముచేత గుణవిగ్రహవిశిష్టవస్తువుయొక్క ఉపాయత్వము, (ప్రపద్యే) అను పదముచేత ఆయుపాయ స్వీకారము, (శ్రీమతే) అను పదముచేత తత్ ఫలమైన కైంకర్యప్రతిసంబంధి ఒక మిథునమనుటయు, (నారాయణ) పదముచేత సర్వశేషిత్వము, (ఆయ) అనుచతుర్థిచేత తద్విషయ కైంకర్యము, (నమః) పదముచేత కైంకర్యవిరోధినివృత్తి, చెప్పి ముగింపబడినది.

ద్వయప్రకరణము ముగిసినది.

పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్. జీయర్ తిరువడిగళే శరణమ్.

శ్రీమతే రామానుజాయ నమః

పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

ముముక్షుప్పడి - రహస్యత్రయమ్.

చరమశ్లోకప్రకరణము—అవతారిక.

మధ్యమరహస్యమైన ద్వయముయొక్క అర్థము చెప్పినపిదప, దానిలో పూర్వవాక్యమును చెప్పునట్టి ఉపాయవరణం సర్వేశ్వరుడు స్వయముగ తానే విధించుటచేత తదభిమతమనుటయు, వరణాంగమైన సాధనాంతర పరిత్యాగమును, వరణములో సాధనత్వబుద్ధిరాహిత్యమును, శాబ్దముగ పూర్వార్థముచేత ప్రతిపాదించుటచేతను, ఉత్తరవాక్యములో చెప్పబడిన కైంకర్యమునకు పూర్వభావియైన ప్రాప్తి ప్రతిబంధక సకలపాప విమోచనమును ఉత్తరార్థముచేత శాబ్దముగ ప్రతిపాదించుటచేతను, ద్వయమునకు వివరణమై, పంచమవేదసారభూత గీతోపనిషత్ తాత్పర్యమై, చరమ రహస్యముగ నుండు చరమశ్లోకము అర్థము సంశయ విపర్యయములులేక విశదపరచుచున్నారు.

దీని అర్థము గ్రహించుటకే కదా శ్రీభాష్యకారులు పదునెనిమిది పర్యాయములు తిరుక్కోట్టియూరు నంబిదగ్గరకు వేంచేసినది.

ఆనంబి దీని అర్థముయొక్క గౌరవమును, దీనికి అధికారులు లేకుండుటయు చూచేకదా వీరియొక్క ఆస్తిక్యము ఆదరము పరీక్షించుటకై పలుమారు నడిపించి శ్రమపెట్టి, ప్రతిజ్ఞచేయించుకొని, మాసోపవాసము విధించి, గౌరవించి దీని ఉపదేశించిరి.

నిష్కృష్టతత్త్వనిష్ఠుడై పరమాత్మనిరక్తుడై అపరమాత్మని వైరాగ్యము గలవాడై ప్రమాణ పరతంత్రుడై భగవద్ వైభవము వినినపుడు అది ఉపపన్నమని విస్రంభ బాహుళ్యము గలవాడైన ఆస్తికాగ్రేసరుడు ఒకడు ఉండినచో వాడు యీశ్లోకార్థ శ్రవణానుష్ఠానమునకు అధికారియగుటచేత, అధికారి దుర్లభత్వముచేతను, అర్థగౌరవముచేతను, దీని బయిట తెలియపరచక శ్రీభాష్యకారులకుముందుండిన పూర్వాచార్యులు మూసికొని కాపాడుకొనిరి.

శ్రీభాష్యకారులు సంసారుల దుర్గతిని జూచి సైచలేనట్టి కృప అను వెల్లువ కట్టుదాటి ప్రవహించి యుండుటచేత అర్థముయొక్క గౌరవమును పాటించక, సంసారులకు గలిగిన అనర్థమునే గమనించి దీని వెదచల్లరి.

ఇటుల ఉపదేశించి విడుచుటమాత్రమే కాక యీ అర్థమును అందరు గ్రహించి ఉజ్జీవించవలయునని పరమకృపచేత నేకదా దీని అనేక ప్రబంధములలో సంగ్రహ విస్తర రూపముగ అనతిచ్చినది.

తదితర ప్రబంధములవలె కాక స్త్రీ బాలురకుసహా స్పష్టముగ తెలిపినది యీ ప్రబంధములో నే కదా.

---

౧. మూ—క్రిందకొన్ని ఉపాయవిశేషములను ఉపదేశించగా అవి దుశ్శకములు అనియు, స్వరూపవిరోధులు అనియు, తలంచి, శోకావిష్టుడైన అర్జునుని జూచి వానియొక్క శోకనివృత్త్యర్థమై యికదీనికిపైన ఉపాయములేదని చెప్పునట్టి చరమోపాయమును విశదపరచినందున, చరమశ్లోకమని దీనికిపేరు కలిగినది.

---

౧. అవతారిక—ఈ శ్లోకార్థముయొక్క గౌరవమును అందరికి తెలుపుటకుగాను చరమశ్లోకమని దీనికి తిరునామము వచ్చినందుకు కారణము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈ శ్లోకమునకు క్రింద అనేక అధ్యాయములలో కర్మజ్ఞానాదులైన కొన్ని ఉపాయ విశేషములను స్వప్రాప్తిలక్షణ మోక్షసాధనముగ విస్తరేణ ఉపదేశించగా విని అవి కాయక్లేశరూపమగుటచేతను, ఇంద్రియజయము కష్టమైనందునను, సావధానముగ చిరకాలము సాధించవలసినవిగ ఉండుటచేతను, వాని అనుష్ఠించుట అశక్యములనియు, స్వశరీరత్వ కథనాదులచేత ప్రతిపాదించబడిన పరతంత్రమైన స్వరూపమునకు స్వయత్నరూపములైన యీ ఉపాయములు విరోధులు అనియు గ్రహించి వీనిచేత ఎంబెరుమానును బడయుటకు సాధ్యపడదు అని శోకావిష్టుడైన అర్జునుని జూచి, వానియొక్క శోకము పోగొట్టుటకు సుకరత్వముచేతను, స్వరూపానురూపతచేతను, యిక దీనికిపైన లేదనునట్టి చరమోపాయమును చెప్పుటచేత చరమశ్లోకమని దీనికి తిరునామముగ ఉండును అనుట.

---

౨. మూ—దీనిలో పూర్వార్ధముచేత అధికారికృత్యము, ఉత్తరార్ధముచేత ఉపాయకృత్యము, చెప్పుచున్నారు.

౩. మూ—అధికారి కృత్యమనగా ఉపాయపరిగ్రహము.

౪. మూ—దాని సాంగముగ విధించుచున్నాడు.

౫. మూ—రాగప్రాప్తమైన ఉపాయమే వైధమైతే శీఘ్రముగ పరిగ్రహించుటకు యోగ్యముగ ఉండును కదా.

---

౨. అవతారిక—ఈ శ్లోకమునకు వాక్యార్థము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, అర్థద్వయాత్మకమైన యీశ్లోకములో పూర్వార్ధముచేత యీ యుపాయమునకు అధికారిగ నుండువారు చేయవలసిన అంశమును, ఉత్తరార్ధముచేత ఉపాయభూతుడైన తాను యితనికి చేయు అంశమును చెప్పుచున్నారు.

---

౩. అవతారిక—అధికారి కృత్యము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అధికారి యగువానికి యిచ్చట చేయవలసినది యీ ఉపాయమును స్వీకరించుట అనుట.

---

౪. అవతారిక—ఉపాయాంతర పరిత్యాగము చెప్పుటకు కారణము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఆయుపాయ స్వీకారమును ఉపాయాంతర పరిత్యాగమైన అంగముతోడ విధించుచున్నారు అనుట. 'ప్రక్షాళ్య పాదా వాచమేత్' 'స్నాత్వా విధివ దర్చయేత్' 'స్థిత్వార్ఘ్యంభానవే దద్యాత్' 'ధ్యాత్వా దేవం జపేన్మనుమ్' అని ఆచమనాదులకు అంగముగ చెప్పిన పాదప్రక్షాళనాదులను విడిచి దాని అనుష్ఠించకూడ దనునటుల యిచ్చట, ల్యబంత పదముచేత అంగముగ చెప్పుచున్న ఉపాయాంతర త్యాగముతప్ప స్వీకారము అనుపపన్నమనుట సిద్ధమేకదా. కనుక, 'సర్వధర్మాన్ పరిత్యజ్య స్థితశ్చేత్' అని దుష్కరత్వ బుద్ధిచేత స్వతః ప్రాప్తమైన ఉపాయాంతర పరిత్యాగము అనువదించి సిద్ధోపాయస్వీకారము విధించుట. అనువాదిపక్షము యుక్తముకాదు అని యేర్పడినది.

---

౫. అవతారిక—సుశకత్వాదులచేత రాగప్రాప్తమైన దీనికి విధికావలయునా అను శంకకు సమాధానము చెప్పుచున్నారు.

౬. మూ—దీనిలో పూర్వార్ధము ఆరు పదములు.

౭. మూ—సర్వధర్మాన్.

౮. మూ—అన్ని ధర్మములను.

౯. మూ—ధర్మము అనగా, ఫలమునకు సాధనముగ ఉండునది.

౧౦. మూ—ఇచట చెప్పబడిన ధర్మశబ్దము దృష్టఫల సాధనములను చెప్పుటకాక, మోక్షఫలసాధనములను చెప్పుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, భోగ్యతచేత రాగప్రాప్తమైన క్షీరమును పిత్తరోగమునకు మందుగ యిచ్చినటుల విధించినచో శీఘ్రముగ గ్రహించుటకు యోగ్యముగ నుండునటుల, ఉపాయాంతరములకంటె దీనికిగల వైలక్షణ్యముచేత చేతనునియొక్క రాగతః ప్రాప్తమైయుండు ఉపాయమే దీని స్వీకరించుము అని విధి ప్రయుక్తమైతే శీఘ్రముగ గ్రహించుటకు యోగ్యముగ నుండును కదా అనుట.

---

౬. వ్యాఖ్యానము—అర్థము స్పష్టము. ఉత్తరార్థములో యిన్ని పదములు అని చెప్పక, పూర్వార్థములో ఆరు పదములని చెప్పుటకు కారణము 'స్థితశ్చేత్' అని రెండు పదములను చేర్చుకొని అర్థముచేయువారి మతమును ఖండించుటకే అనుట.

---

౭. అవతారిక—దాని ప్రథమ పదోపాదానము చేయుచున్నారు.

---

౮. అవతారిక—దానికి అర్థము చెప్పుచున్నారు.

---

౯. అవతారిక—ధర్మమునకు అర్థము చెప్పుచున్నారు.

---

౧౦. అవతారిక—ధర్మశబ్దము దృష్టఫలసాధనములోను వ్యాప్తమగుటచేత దాని వ్యావర్తించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, పూర్వోపాయములను ఉపదేశించినప్పుడె దృష్టఫలసాధనములు వ్యావృత్తములగుటచేతను, మోక్షోపాయములు ఉపదేశించుచుండిన ప్రకరణముగుటచేతను, యిక్కడ చెప్పిన ధర్మశబ్దము పుత్రపశ్వన్నాదైహికమునను, స్వర్గాద్యాముష్మికముగను ఉండు దృష్టఫలములకు సాధనములైనవాని చెప్పుటకాక, భగవత్ప్రాప్తిరూపమైన మోక్షఫలమునకు సాధనముగ ఉండువాని చెప్పుచున్నది అనుట.

౧౧. మూ —అవి శ్రుతిస్మృతివిహితములై అనేకరీతులుగ ఉండుటచేత బహువచనప్రయోగము చేయుట.

౧౨. మూ —అవి యెవ్వియనగా, కర్మ జ్ఞాన భక్తి యోగములు, అవతారరహస్యజ్ఞానము, పురుషోత్తమవిద్య, దివ్యదేశవాసము,

---

భగవద్గీత 2వ అధ్యాయములో

శ్లో॥ యా మిమాం పుష్పితాం వాచం ప్రవద న్త్యవిపశ్చితః ।
వేదవాదరతాః పార్థ నాన్య దస్తీతి వాదినః ॥

శ్లో॥ కామాత్మాన స్స్వర్గపరాః జన్మకర్మఫలప్రదాః ।
క్రియావిశేషబహుళాం భోగైశ్వర్యగతింప్రతి ॥

శ్లో॥ భోగైశ్వర్యప్రసక్తానా న్తయాపహృతచేతసామ్ ।
వ్యవసాయాత్మికాబుద్ధిః సమాధౌ నవిధీయతే॥

---

౧౧. అవతారిక—బహువచనార్థము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, ఆమోక్షఫలసాధనములు ఉపబృంహ్యోపబృంహణములుగ నుండు శ్రుతిస్మృతులచేత విహితములై అనేకవిధములుగ ఉండుటచేత 'ధర్మాన్' అని బహువచన ప్రయోగము చేయుట.

---

౧౨. అవతారిక—వాని వివరించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, క్రింద బహుప్రకారములుగ చెప్పబడినవి యేవనగా, (కర్మణైవహి) అని స్వతంత్రసాధనముగ చెప్పబడిన కర్మయోగమును, (సర్వంకర్మాఖిలమ్) (జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి) అని చెప్పబడిన కర్మసాధ్యమైన జ్ఞానయోగము, (భక్త్యాత్వనన్యయాశక్యః) (మన్మనాభవ మద్భక్తః) ఇత్యాదులచేత చెప్పబడినకర్మజ్ఞానసహకృతమైన భక్తియోగము అగుఇవియు, (జన్మకర్మచమేదివ్యం) అని విరోధినివృత్తిపూర్వకమైన భగవత్ ప్రాప్తికి సాధనముగ చెప్పబడిన అవతారరహస్యజ్ఞానము, (ఏతత్ బుద్ధ్వా బుద్ధిమాన్)అని అభిమతఫలలాభముచేత కృతకృత్యునిచేయు పురుషోత్తమవిద్య, (దేశోఽయం సర్వకామధుక్) అని సర్వకామఫలప్రదముగ చెప్పబడిన పుణ్యక్షేత్రవాసము, (సర్వపాప విశుద్ధాత్మా) అని సర్వపాపవిమోచనపూర్వకముగా భగవత్ ప్రాప్తిని ఫలముగ చెప్పినట్టి తిరునామసంకీర్తనము, (ఘృతేనవా)అని పాపనివృత్తిపూర్వకమైన భగవత్ ప్రాప్తికి సాధనముగ చెప్పబడిన తిరువిళక్కుఉంచు

తిరునామసంకీర్తనము, తిరువిళకు ఉంచుట, పుష్పకైంకర్యము మొదలైన ఉపాయబుద్ధ్యా చేయబడునవి.

ట, అటుల, విరోధినివృత్తి పూర్వక భగవత్ ప్రాప్తి సాధనముగ చెప్పిన పుష్పకైంకర్యము, మొదలైన సాధన బుద్ధిగ చేయబడునవియు అనుట.

శ్రీ భగవద్గీతలో 4 అధ్యా

శ్లో॥ యథైధాంసి సమిద్ధోగ్ని ర్భస్మసాత్కురుతేఽర్జున ।
జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా ॥

శ్రీ భగవద్గీతలో 11 అధ్యా

శ్లో॥ భక్త్యా త్వనన్యయాశక్య అహ మేవంవిధోఽర్జున ।
జ్ఞాతుంద్రష్టుంచ తత్వేన ప్రవేష్టుంచ పరన్తప ॥

శ్రీ భగవద్గీతలో 9 అధ్యా

శ్లో॥ మన్మనాభవ మద్భక్తో మద్యాజీ మాన్నమస్కురు ।
మామేవైష్యసి యుక్త్వైవ మాత్మానంమత్పరాయణః ॥

శ్రీ భగవద్గీతలో 4 అధ్యా

శ్లో॥ ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయం ।
వివస్వా న్మనవే ప్రాహ మను రిక్ష్వాకవేఽబ్రవీత్ ॥

ఏవం పరమ్పరా ప్రాప్త మిమం రాజర్షయో విదుః । సకాలే నేహమహతా యోగో నష్టః పరన్తప॥ అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః । కథ మేత ద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవా నితి॥ అజోపిస న్నవ్యయాత్మా భూతానా మీశ్వరోపిసన్ । ప్రకృతిం స్వా మధిష్టాయ సమ్భవా మ్యాత్మమాయయా ॥ యదాయదాహి ధర్మస్య గ్లాని ర్భవతి భారత । అభ్యుత్థాన మధర్మస్య త దాత్మానం సృజా మ్యహమ్ ॥ పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతామ్ । ధర్మసంస్థాపనార్థాయ సమ్భవామి యుగే యుగే ॥ జన్మకర్మచ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః । త్యక్త్వాదేహం పునర్జన్మ నైతిమా మేతి సోఽర్జున॥

పురుషోత్తమ విద్యలో

శ్లో॥ ద్వా విమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవచ ।
క్షర స్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే ॥

ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః । యోలోకత్రయ మావిశ్య బిభ ర్త్యవ్యయ ఈశ్వరః ॥ యస్మాత్ క్షర మతీతోహ మక్షరాదపి చోత్తమః। అతో స్మిలోకే వేదేచ ప్రథితః పురుషోత్తమః॥ యోమా మేవ మసమ్మూఢో జానాతి పురుషో

౧౩. మూ—(సర్వ) శబ్దముచేత ఆయాసాధనవిశేషములను అనుష్ఠించునపుడు వానికి యోగ్యతాపాదకములైన నిత్యకర్మములు చెప్పబడుచున్నవి.

౧౪. మూ—ఏతావతాప్రబంధేన, శ్రుతిస్మృతిచోదితములైనిత్యనైమిత్తికాది రూపములైన కర్మయోగాద్యుపాయములు అనుట.

త్తమమ్। ససర్వవి ద్భజతి మాం సర్వభావేన భారత॥ ఏత ద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్కృతకృత్యశ్చ భారత॥

శ్లో॥ భద్రం భద్రప్రదం పుణ్యం తీర్థానా ముత్తమం విదుః।
పవిత్రం పరమం పుణ్యం దేశోఽయం సర్వకామధుక్॥

భారతము, ఆనుశాసనికపర్వములో

శ్లో॥ వాసుదే వాశ్రయో మర్త్యో వాసుదేవపరాయణః।
సర్వపాప విశుద్ధాత్మా యాతి బ్రహ్మ సనాతనమ్॥

నారసింహపురాణములో

శ్లో॥ ఘృతేనవాథ తైలేన దీపం యో జ్వాలయే న్నరః।
విష్ణవే విధివ ద్భక్త్యా తస్యపుణ్య ఫలం శ్రుణు।
విహాయ సకలం పాపం సహస్రాదిత్యసన్నిభః।
జ్యోతిష్మతా విమానేన విష్ణులోకే మహీయతే॥

---

౧౩. అవతారిక—సర్వ శబ్దార్థమును అనతిచ్చుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ధర్మవిశేషణమైన సర్వ శబ్దముచేత బహువచనోక్తమైన ఆయాసాధన విశేషములను అనుష్ఠించునపుడు 'సంధ్యాహీనో శుచి ర్నిత్య మనర్హ స్సర్వ కర్మసు' అనునటుల అయోగ్యుడు కాకుండ తన్ను అనుష్ఠించుటచేత వానిని యోగ్యుడగునటుల చేయునట్టి సంధ్యావందన పంచమహాయజ్ఞాదులైన నిత్యకర్మములు చెప్పబడుచున్నవి.

వ్యాసస్మృతిలో

శ్లో॥ సన్ధ్యాహీనో శుచి ర్నిత్య మనర్హ స్సర్వకర్మసు।
యదన్య త్కురుతే కర్మ నతస్య ఫలభా గ్భవేత్॥

---

౧౪. వ్యాఖ్యానము—అనగా, ఇంతవరకు చెప్పిన విషయమువల్ల 'చోదనాలక్షణో ర్థో ధర్మః' అని చోదనమైన విధివాక్యమును ప్రమాణముగా కలిగిన అర్థము ధర్మము

౧౫. మూ—దీనిని ధర్మమనుట భ్రమించియుండు అర్జునుని అభిప్రాయము చేత.

౧౬. మూ—పరిత్యజ్య.

౧౭. మూ—త్యాగమనుట ఉపాయములను అనుసంధించి శుక్తిలో రజితబుద్ధి చేయువారివలెను, విపరీత దిశాగమనము చేయువారివలెను, అనుపాయములలో ఉపాయబుద్ధి చేసితిమి అను బుద్ధివిశేషముతో త్యజించుట.

అనుటచేత, శ్రుతిస్మృతులైన ప్రమాణములచేత విధించబడినవిగ నిత్యనైమిత్తికములు మొదలైనవియు స్వరూపముగ గలిగిన కర్మయోగము మొదలైన ఉపాయములను అనుట.

౧౫. అవతారిక—స్వరూపవిరుద్ధమైన దీనిని ధర్మశబ్దముచేత వ్యవహరించుటకు కారణము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, భగవదత్యంత పారతంత్ర్యమైన ఉద్దేశమునకు విరోధియగుటచేత అధర్మశబ్దవాచ్యములుగ ఉండునట్టి వీని ధర్మమని చెప్పుట స్వధర్మమైన యుద్ధమును అధర్మమనియు దీనిని ధర్మమనియు భ్రమించిన అర్జునునియొక్క అభిప్రాయముచేత అనుట. ఇంతవరకు 'సర్వధర్మాన్' అను ప్రథమపదార్థము చెప్పబడినది.

౧౬. అవతారిక—పిదప రెండవపదమునకు అర్థము చెప్పుచున్నారు.

౧౭. అవతారిక—త్యాగ ప్రకారము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, ఇచట చెప్పబడిన త్యాగమైనది కేవలము విడుచుట కాదు. క్రింద చెప్పబడిన ఉపాయస్వరూపమును అనుసంధించి రజితముకాని శుక్తిలో రజితమున్నదని తలచినవారివలెను, స్వకార్యసిద్ధికి సాధనమైన ఒకదిక్కులో పోవుటకు కోరి దానికి వ్యతిరిక్తమైన దిక్కును దానిగ తలంచి పోవువారివలెను, భగవత్ప్రాప్తి ఉపాయాపేక్షగల మనము ఉపాయము కానివానివిషయములో ఉపాయబుద్ధి చేసితిమి అను బుద్ధివిశేషముతో విడుచుట అనుట.

౧౮. మూ—(పరి) అను ఉపసర్గచేత పాతకాదులను విడుచుటవలె రుచివాసనలతోడ, లజ్జతోడకూడ, మరియు దానిలో సంబంధము కలుగనటుల, విడువవలయును అనుట.

౧౯. మూ—ల్యప్ చే స్నాత్వా భుంజీత అనునటుల ఉపాయాంతరములను విడిచే పొందవలయును అనుట.

౨౦. మూ—చచాల చాపంచ ముమోచ వీరః అనినటుల యివి అనుపాయములుగ నుండుటెకాక పాదబంధకముగ అగుచున్నవి అని చెప్పబడుచున్నది.

---

౧౮. అవతారిక—ఉపసర్గ అర్థమును తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, పరి సాకల్యే అని సాకల్యపరముగా చెప్పునపుడు అది సర్వశబ్దములో ఉక్తమగుటచేత అపేక్షలేనందున మిక్కిలి అను అర్థముగల పరి అను యీయుపసర్గచేత (బ్రహ్మహత్య సురాపానం స్వర్ణస్తేయాం గుర్వంగనాగమః) అను పాతకములు మొదలగువాని విడుచునపుడు వానిలో పునరన్వయమునకు తగిన రుచివాసనలతోడ మనము యీకార్యముచేసితిమే యని లజ్జగలవారమై విడుచునటుల (అథ పాతక భీతస్త్వం) అని ధర్మదేవత పాతకముగ చెప్పిన ఉపాయాంతరములను విడిచినపుడు బుద్ధిపూర్వకముగ వానిలో ప్రవర్తించుటకు యోగ్యమైన రుచిని అబుద్ధిపూర్వకముగ విముఖుడగుటకు యోగ్యమైన వాసనయును, వీనితోడ భగవదేకసాధనత్వైకవేషమైన స్వరూపమునకు అత్యంత విరుద్ధమైన వీనిని మనము చేసితిమే అని లజ్జాసహితులై మరియు వానిలో సంబంధము రాకుండునటుల విడువవలెను అని చెప్పుచున్నదనుట.

---

౧౯. అవతారిక—ల్యప్ ప్రత్యయముయొక్క అర్థమును విశదపరచుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, త్యజ్య అను ల్యప్ చేత (భుక్త్వా చాంద్రాయణం చరేత్) అనునటులకాక (స్నాత్వా భుంజీత) అను విధి భుజించునపుడు స్నానముచేసియే భుజించవలయునను నేమనమును చెప్పునటుల సిద్ధోపాయమును పరిగ్రహించునపుడు త్యాజ్యమైన ఉపాయాంతరములను త్యజించియే పరిగ్రహించవలయును అను నేమనము చెప్పబడుచున్నది అనుట.

---

౨౦. అవతారిక—ఇటుల విడిచియే పొందవలయును అను దీని తాత్పర్యము చెప్పుచున్నారు.

౨౧. మూ—చక్రవర్తివలె పోగొట్టుకొనుటకు యోగ్యమైనది.

౨౨. మూ—సర్వధర్మములను విడిచి అని చెప్పుటచేత అధర్మములు సంభవించును అని కొందరు అనెదరు.

వ్యాఖ్యానము—అనగా,

శ్లో॥ యోవజ్రపాతాశని సన్నిపాతా న్న చుక్షుభేనాపి చచాల రాజా ।
సరామబాణాభిహతో భృశార్త శ్చచాల చాపంచ ముమోచ వీరః ॥

అను శ్లోకములో రావణుడు రామశరములచేత మిక్కిలి దుఃఖపడి తన స్థితి మారిపోవుటకు యత్నించినపుడు చేతిలో ధనుసు ఉండునంతవరకు పెరుమాళు పోనీయ నందున, పిమ్మట క్రిందవేసిన ధనుసు చేతిలో నుండునపుడు ప్రతిపక్షజయమునకు సాధనము కాకుండుటే కాక, (గచ్ఛానుజానామి) అని పిమ్మట చేసిన అనుమతి అపుడు పెరుమాళు చేయనందున, పారిపోవుటను సాధ్యముకానటుల పాదబంధముగ యేర్పడినటుల, ఉపాయాంతరములైన వీనిలోయీషదన్వయము ఉండినను యిది ఫలమునకు సాధనము కాకుండుటే కాక ప్రతిబంధకముగా యేర్పడును అనుట.

---

౨౧. అవతారిక—ఇటుల విడుచుటకు కారణమును సదృష్టాంతముగ చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, పూర్వమే వరప్రదానముచేసి యిపుడు తప్పరాదని ఆభాసమైన సత్యధర్మములో నిలిచి (రామో విగ్రహవాన్ ధర్మః) అను పెరుమాళుతో కూడి ఉండునట్టి మహాఫలమును పోగొట్టుకొనిన దశరథచక్రవర్తివలె ఆభాసములైన ఉపాయాంతరములలో అన్వయించి యుండుట. (కృష్ణం ధర్మం సనాతనమ్) అను సనాతన ధర్మమైన భగవద్విషయముతో కూడి సుఖపడుట అనునట్టి ఫలమును పోగొట్టుకొనుటకు మార్గ మగును.

---

౨౨. అవతారిక—సర్వధర్మ పరిత్యాగముయొక్క తాత్పర్యము తెలియనివారు తెలుపు ఆక్షేపణను పరిహరించుటకొరకు ఆపక్షమును విశదపరచుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, త్యాజ్యమైన ధర్మము ‘ఇదం కురు’ ‘ఇదం మాకార్షీః’ అని విధినిషేధాత్మకముగ ఉండుటచేత, సర్వధర్మములను విడిచి అనుటచేత విహితానుష్ఠానమువలె నిషిద్ధపరిహారము చేయకపోయినటులైతే మూసిన తలుపును తెరిచిన హీనజంతువులు లోపల పోవునటుల అధర్మములైన నిషిద్ధకార్యములలో ప్రవృత్తి కలుగునని కొందరు చెప్పిరి.

౨౩. మూ—అటుల సంభవించదు. అధర్మములను చేయుము అని చెప్పనందున.

౨౪. మూ—స్వయముగనే చెప్పబడినది కదా అనినచో.

౨౫. మూ—అటుల కాదు. ధర్మశబ్దము అధర్మనివృత్తిని తెలుపనందున.

౨౬. మూ—చూపినను, అదితప్ప తదితరము చెప్పబడినదిగ అగును అనుట.

---

౨౩. అవతారిక—ఈ పూర్వపక్షమునకు పరిహారము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, సర్వధర్మములను విడువవలయునని చెప్పిన దీనిచేత అధర్మములలో ప్రవృత్తి కలుగును అనునది సంభవించదు. ధర్మములను విడువవలయునని చెప్పినమాత్రము కాక, అధర్మములను చేయుము అని చెప్పనందున అనుట.

---

౨౪. వ్యాఖ్యానము—అధర్మనివృత్తియు ధర్మశబ్దవాచ్యమగుటచేత దాని విడువవలయునని చెప్పినటులైతే అధర్మము చేయుము అని చెప్పినటుల కాదా అను ప్రతివాద్యుక్తిని అనువదించుచున్నారు యీసూత్రము చేత.

---

౨౫. అవతారిక—దానికి పరిహారము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ధర్మమును విడువవలయునని చెప్పినందున అధర్మము చేయుము అనే అర్థము స్వయముగనే చెప్పుట కాదు. ధర్మశబ్దము అధర్మ నివృత్త్యాద్యంగసహితమై ప్రధానముగ నుండు విహితానుష్ఠానమును చూపును కనుక సామాన్యముగ అధర్మనివృత్తిమాత్రమును చూపనందున అనుట.

---

౨౬. అవతారిక—అధర్మ నివృత్తికి ధర్మశబ్దవాచ్యత్వము ముఖ్యముగ లేకయే పోయినట్లైనను, ధర్మశబ్ద సామర్థ్యముచేత ధర్మశబ్దము విశేషణ భూతమైన అధర్మ నివృత్తిని చూపునో అను శంకకు పరిహారము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అటుల చూపినను అధర్మనివృత్తి యిచట వివక్షితము కానందున అది తప్ప విహితానుష్ఠానరూప ధర్మములను చెప్పబడు నగును అనుట.

౨౭. మూ—తనను, ఈశ్వరుని, ఫలమును చూడగా అవి ప్రవేశించుటకు మార్గము ఉండదు.

౨౮. మూ—మామ్.

౨౯. మూ—సర్వరక్షకుడనై, చేతిక్రిందిపనివాడనై, నీసమ్మతమును జూచి నీదోషమును భోగ్యముగ స్వీకరించి నీకు గతియునై, నీరుకాల్చునటుల, చేర్చునట్టివారే వేరుపరచిన కాలములోను విడువక రక్షించునట్టి నన్ను.

---

౨౭. అవతారిక—ఇటుల చెప్పుటకు కారణము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అధర్మానుష్ఠానము శేషికి అనిష్టమగుటచేత అతనికి అతిశయకరుడుగ ఉండవలయునేకాని అనిష్టకరుడగుట సంభవించనట్టి స్వరూపముగల (తనను) చూచినను, సహాయాంతర సంసర్గ అసహతచేత యీచేతనుని విషయములో స్వయత్ననివృత్తికాక ప్రవృత్తి అంశములో ఒకటియు సహించని ఉపాయభూతుడైన (ఈశ్వరుని) చూచినను, చేతనునియొక్క ప్రవృత్తికి ఫలము అతనియొక్క ప్రీతియగుటచేత, అట్టి (ఫలమును) చూచినను, యీ మాటికిని విరుద్ధములైన అధర్మములు ప్రవేశించుటకు మార్గము ఉండదు అనుట. కనుక, ధర్మశబ్దము అధర్మనివృత్తిని చూపినను ఆదికాక తదితరవిషయములను చెప్పినటుల భావించవలయునని తాత్పర్యము. ఏతావతా ప్రబంధేన, ద్వితీయపదమగు (పరిత్యజ్య) అను పదార్థము చెప్పి ముగించబడినది.

---

౨౮. అవతారిక—తృతీయపదార్థ గ్రహణము చేయుచున్నారు (మామ్) అని.

---

౨౯. అవతారిక—తృతీయపదమునకు అర్థము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, మనలను యితడు రక్షించునో రక్షించడో అను సంశయము లేనటుల అందరియొక్క రక్షణలో దీక్షకలవాడై తనగొప్పతనమును, మనఅల్పత్వమును జూచి మనతో చేరడో అని సంశయించునటుల (సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ) అని ప్రేరేపించి తనకార్యము చేసికొనునట్టి నీకు చేతిక్రింది పనివాడనై, నిన్ను రక్షించుటలో కలిగిన ఆశచేత (రక్ష్యాపేక్ష్యాం ప్రతీక్షతే) అనునటుల, రక్ష్యభూతుడైన నీసమ్మతమును జూచి, మనదోషమును జూచి అసహ్యపడునో అని భయపడునట్టి (అస్థా

౩౦. మూ—దీనిచేత పరవ్యూహములను దేవతాంతర్యామిత్వత్వము ను ఆటంకపరచుచున్నది.

౩౧. మూ—ధర్మ సంస్థాపనము చేయుటకు అవతరించినవాడే సర్వధ ర్మములను విడిచి నన్ను పొందుము అనుటచేత సాక్షాత్ ధర్మము తానే యనుట.

౩౨. మూ—దీనిచేత విడిచిన సాధనములకంటె గౌరవము చెప్పబడినది.

నస్నేహకారుణ్య ధర్మాధర్మ ధియాకులుడైన) నీదోషములను భోగ్యముగ గ్రహించి, అశరణ్య శరణ్యుడనుటచేత నీవును యితరులును నీకు రక్షకము కానిచోఁ దాగుటకు తగిన గతియై, శైత్యమే స్వభావమైనజలము కాల్చునటుల, అపరాధక్షమాపణముచేసి చేర్చునట్టి పురుషకారభూతయైన పిరాట్టికూడ చేతనుని అపరాధమును తెలిపి వేరుపరచుకాలములోను వినుచుటను సైచక (నాభక్తులు అటుల చేయరు) అనిఆమెవాదమును ఖండించి రక్షించునట్టి నన్ను, అనుట.

---

౩౦. వ్యాఖ్యానము—అనగా, నన్ను అని అవధారణచేసి నేత్రములకు విషయమై యెదురుగ నిలిచియుండు తన్ను శరణీయుడుగ చెప్పినందువల్ల, దేశవిప్రకృష్టతచేత చూచుటకు సమీపించుటకు సాధ్యపడక ఉండు పరవ్యూహములను, అసాధారణ విగ్రహయుక్తముకాక ఉపాయాంతర నిష్ఠులకు ఉద్దేశ్యముగ నుండు అగ్ని ఇంద్రాది దేవతాంతర్యామిత్వత్వమును ఖండించుచున్నది, అనుట.

---

౩౧. అవతారిక—ధర్మముల నన్నిటిని విడిచి తన్ను పొందవలయునని చెప్పినందున ఫలితమైన అర్థవిశేషము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, (ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి) అనినటుల స్వప్రాప్తికి అనుకూలమైన ధర్మమును స్థాపించుటకు అవతరించిన తానే (సర్వధర్మాన్ పరిత్యజ్య) అని మోక్షసాధనములుగా శాస్త్రసిద్ధములైన సర్వధర్మములను విడిచి నన్ను పొందుము అని చెప్పుటచేత అవి సాక్షాత్ ధర్మములు కావు, స్థాపనీయమైన సాక్షాత్ ధర్మము (కృష్ణం ధర్మం సనాతనమ్) అని సనాతన ధర్మము తానే యని చెప్పబడినది.

---

౩౨. వ్యాఖ్యానము—అనగా, ఇటుల చెప్పినందున క్రిందచెప్పిన సాధనములకంటె యీసాధనమునకు గల గౌరవము చెప్పబడిన దనుట.

33. మూ—అదేమనగా, సిద్ధమై పరమచేతనమై సర్వశక్తియై నిరపాయమై ప్రాప్తమై సహాయాంతరనిరపేక్షమై యుండుట.

3౪. మూ—తదితర ఉపాయములు సాధ్యములగుటచేత స్వరూపసిద్ధిలో చేతనుని అపేక్షించి ఉండును. అచేతనములై అశక్తములై ఉండుటచేత కార్యసిద్ధిలో ఈశ్వరుని అపేక్షించి ఉండును. ఈ ఉపాయము వానికంటె విలక్షణమై ఉండుటచేత యితర నిరపేక్షముగ నుండును.

---

33. అవతారిక—ఆగౌరవము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, దీనిచేత క్రింద విడిచిన సాధనములకంటె దీనికి గౌరవమేమనగా, చేతన ప్రవృత్తిచేత తన స్వరూపసిద్ధి అగుటకాక, సనాతన ధర్మమగుటచేత (సిద్ధమై), (య స్సర్వజ్ఞ స్సర్వవిత్) యిత్యాదులలో చెప్పిన సర్వజ్ఞ విషయమగుటచేత (పరమచేతనమై), ‘‘పరాస్యశక్తి ర్వివిధైవ శ్రూయతే’’ అనునటుల (సర్వశక్తియై), చేతనసాధ్యమై మధ్యఅపాయములు కలుగుటకు అవకాశములేనట్టి సిద్ధవస్తువుగనుండుటచేత (నిరపాయమై), పరతంత్రుడైన యీచేతనునియొక్క స్వరూపమునకు అప్రాప్తముకాక (ప్రాప్తమై), క్రిందచెప్పిన పరమచేతనత్వాదులచేత (సహాయాంతరనిరపేక్షము) గనుండుట అనుట.

---

3౪. అవతారిక—ఈసహాయాంతర నిరపేక్షత్వమును సహేతుకముగ స్థాపించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, తదితర ఉపాయములు చేతనప్రవృత్తిచేత సాధింపబడునవిగ ఉండుటచేత తనస్వరూపసిద్ధిలో ప్రవృత్తికరుడైన చేతనుని అపేక్షించియుండును. ఈచేతనునికి చేయవలసిన కార్యము తెలిసికొనుటకును, దానిచేసి ముగించుటకును, యోగ్యతలేనట్టి అచేతనములై అశక్తములుగనుండుటచేత చేతనునియొక్క యిష్టానిష్టప్రాప్తిపరిహారమైన కార్యముయొక్క సిద్ధియందు (ఫలమత ఉపపత్తేః) అనునటుల ఫలప్రదత్వోపయోగియైన సర్వశక్తిత్వాది ఉపపత్తిగల ఈశ్వరుని అపేక్షించి ఉండును. ఈ యుపాయము సిద్ధత్వ పరమచేతనత్వ సర్వశక్తిత్వములచేత వానికంటె విలక్షణమగుటచేత అన్యనిరపేక్షముగ నుండును అనుట.

౩౭. మూ—దీనిలో వాత్సల్యము, స్వామిత్వము, సౌశీల్యము, సౌలభ్యములను గుణవిశేషములు స్వయముగ ప్రకాశించుచున్నవి.

౩౮. మూ—హస్తము, గుఱ్ఱములను తోలునట్టి కొరడా, చేతితో పట్టుకొనియుండు గుఱ్ఱముల కళ్ళెముదారము, సేనాధూళితో కప్పబడిన కేశపాశము, రథముక్రింద జారవిడిచిన తిరువడిగళుగా, నిలిచియుండు సారథ్యవేషమును (మాం) అని చూపించుచున్నాడు.

---

౩౭. అవతారిక—ఈపదములో ఆశ్రయణ సౌకర్యాపాదకములైన విశేషములు ప్రకాశించుచున్నవని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అధర్మబుద్ధిచేత ధర్మములోనుండియు, నివృత్తుడైన అర్జునునికి దోషము చూడక అపేక్షితార్థములను కృపచేయుటచేత (వాత్సల్యము), తనయొక్క పరత్వమును అనేకప్రకారములుగ చెప్పకొనక అర్జునుడు ప్రత్యక్షముగ జూచునటుల చేసినందున (స్వామిత్వము), హేకృష్ణ హేయాదవ అని అర్జునుడు స్వయముగ పిలుచునటుల వీనితోడ కలసిమెలసియుండుటచేత (సౌశీల్యము), అప్రాకృతమైన తనదివ్యమంగళ విగ్రహమును ప్రాకృతనేత్రములకు విషయముగ చేయుటచేత (సౌలభ్యము), ప్రకాశించుచున్నవి అనుట. గుణవిశేషములు అని చెప్పినందున ఆశ్రయణమునకు అపేక్షితములైనవి అని తెలియపరచుటకొరకై స్వయముగను స్ఫుటముగను ప్రకాశించుచున్నవి అనుట.

శ్రీభగవద్గీత విశ్వరూప అధ్యాయములో

శ్లో॥ సఖేతి మత్వా ప్రసభం యదుక్తం హేకృష్ణ హేయాదవ హేసఖేతి।
అజానతా మహిమానం తవేదం మయా ప్రమాదాత్ప్రణయేనవాపి॥

---

౩౮. అవతారిక—ఈగుణములలో అన్నిటికంటె మిక్కిలి అపేక్షితము సౌలభ్యగుణముగుటచేత, అవతారముచేతనే సూచించిన సౌలభ్యముకాక, సారథివేషముగనుండు సౌలభ్యాదులను తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, గుఱ్ఱములను ప్రేరేపించినప్పుడుకై తిరుహస్తములో ధరించిన (కొరడా), అశ్వములను పడిరొమ్మునకు ప్రక్కలలో త్రిప్పుటకును, నిలుపవలసిన చోట నిలుపుటకును చేతితో పట్టుకొనిన (కళ్ళెముదారము), శిరస్సులో ఆచ్ఛాదనములే

3౭. మూ—ఏకం.

3౮. మూ—ఈ ఏక శబ్దము స్థానప్రమాణముచేత అవధారణార్థమును జూపించుచున్నది.

3౯. మూ—మామేవ యేప్రపద్యంతే, తమేవచాద్యం, త్వమేవో పాయభూతోమేభవ, నాకు ఉపాయము నీపాదమే రక్షక ముగ యిచ్చితివి అని చెప్పినటుల.

కుండుటచేత సేనాధూళితో కప్పబడిన (కేశపాశము), రథమును నడపుచుండు పెరుమాళ్లయొక్క వీరకంఠామణిఅనునటుల ధరించిన చిన్నగజ్జలుతోకూడిన, రథమునకు క్రింద జారవిడిచిన (తిరువడిగళు) గనిలిచియుండు సారథ్యవేషమును (మాం) అని చూపించుచున్నాడనుట. ఏతావతాప్రబంధేన తృతీయపదమగు (మాం) శబ్దార్థము వివరింపబడినది.

—

3౭. అవతారిక—నాల్గన పదమును వివరించుటకు ఉపాదానము చేయుచున్నారు (ఏకం) అని.

—

3౮. అవతారిక—ఈపదమునకు అర్థము అనతిచ్చుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈ యుపాయవిశేషమును తెలుపు అనేక ఘట్టములలో అవధారణ ప్రయోగము ఉండుటచేత ఉకారమువలె యీ ఏకశబ్దము స్థానప్రమాణముచేత అవధారణమైన అర్థమును చూపించుచున్నది అనుట.

—

3౯. అవతారిక—ఈ యుపాయమును నిర్దేశించిన పిదప అవధారణ ప్రయోగము చేసిన అనేక వచనములను ఉదాహరించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, (మామేవయేప్రపద్యంతే) అని నన్నేయెవరోకొందరు ప్రపత్తిచేయుచున్నారనియు, (తమేవచాద్యం పురుషం ప్రపద్యే) అని ఆద్యుడైన అపురుషునే ప్రపత్తి చేయుచున్నాను అనియు, (త్వమేవోపాయభూతోమే భవ) అనినీవే నాకు ఉపాయముగ ఉండవలయును, నాకు (నీపాదమే) ఉపాయముగ యిచ్చితివి అనియు, చెప్పునట్టి యిచట (మామేవ), (తమేవ), (త్వమేవ,) (నీపాదమే,) అని స్వీకార్యవస్తువు నిర్దేశానంతరం అవధారణమును చెప్పునట్టి ప్రకారములో అనుట.

౪౦. మూ—దీనిచేత వ్రజ అనే స్వీకారములో ఉపాయభావము పోగొట్టుచున్నది.

౪౧. మూ—స్వీకారము సహా అతనివల్లనే వచ్చినది.

౪౨. మూ—సృష్టి అవతారాదులద్వారా చేసిన కృషి ఫలము.

శ్రీ భగవద్గీత 7వ అధ్యాయములో

శ్లో॥ దైవీ హ్యేషా గుణమయీ మమమాయా దురత్యయా ।
మామేవ యే ప్రపద్యన్తే మాయా మేతాం తరన్తి తే ॥

శ్లో॥ తతః పరస్తత్పరిమార్గితవ్యం యస్మిన్ గతా ననివృత్తన్తి భూయః ।
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ ॥

---

౪౦. అవతారిక—ఈ యవధారణార్థముచేత వ్యావర్తింపబడిన అర్థము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఉపాయాంతరములను విడిచిపెట్టునపుడు పౌనరుక్త్యము వచ్చుటవల్లను, దేవతాంతరములను విడిచిపెట్టునపుడు (మాం) అని అసాధారణాకార్యమును చెప్పుటచేత క్రిందనే సిద్ధమగుటచేతను యీ అవధారణముచేత (వ్రజ) అని పైనచెప్పుచున్న స్వీకారములో ఉపాయత్వమును పోగొట్టుచున్న దనుట. ఈస్వీకారము అన్వయవ్యతిరేకముచేత సాధనముగ తలచుటకు యోగ్యముగ నుండుటచేత దీనిలో సాధనత్వము అవశ్యముగ పోగొట్టవలయును కదా.

---

౪౧. అవతారిక—ఈ స్వీకారానంతరము తప్ప ఉపాయము కార్యకారికానందున, ఫలమునకు యిది ఆవశ్యము కావలసియుండగా దీనిలో ఉపాయత్వమును పోగొట్టుట యెటుల అనుటకు సమాధానము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, స్వీకారానంతరము చేతనునికి అనిష్టనివృత్తి యిష్టప్రాప్తి కలిగించునట్టి యిది వానిచేతనే అగుటవల్ల తత్పూర్వభావియైన స్వీకారముకూడ వానిచేతనే కలిగినది అనుట. దీనిచేత, స్వీకారమునకు ఉపాయకార్యత్వము తప్ప ఉపాయత్వము లేదు అనుట.

---

౪౨. అవతారిక—సర్వేశ్వరునిద్వారా యీస్వీకారము వచ్చినది యెటుల అనుటకు సమాధానము చెప్పుచున్నారు.

౪౩. మూ—అదియు వానియొక్క శ్లాఘ్యమైన కృపయే.

౪౪. మూ—ఇదిలేకపోయినను తానే కార్యము చేయునని తలచ వలయును.

౪౫. మూ—అటుల కాకపోయినచో ఉపాయనైరపేక్షము జీవించదు.

వ్యాఖ్యానము—అనగా, కరణకళేబరములు లేనివాడై, భోగమోక్షశూన్యుడై, అచిత్తుతో సముడై, పడియుండు దశలో, కరణకళేబరములతో కూడిజ్ఞానవికాసములతో కూడినవాడుగ అగునటుల సృష్టించి, యీచేతనుని అంగీకరించుటకొరకై అనేక అవతారములు చేసి, అవతరించినపుడు ఆశ్రయణ రుచివిశ్వాసజనకమైన తద్గుణ చేష్టితాదులను ప్రకాశింపచేసి యీరీతిగ సర్వేశ్వరుడు చేసిన కృషిచేత ఫలించినది యీ స్వీకారము.

---

౪౩. అవతారిక—ఈయర్థమునకు ప్రమాణము చూపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, మిగుల బుద్ధికలిగియుండు నిత్యసూరులయొక్క సత్తాదులకు నిర్వాహకుడైన అద్వితీయుడైన సర్వేశ్వరునియొక్క కృపచేత లభించుటకొరకై నాయొక్క అపేక్షారూపజ్ఞానములను లోపలఉంచుకొంటిని అని, తనయొక్క స్వీకారమును చెప్పిన పిమ్మట ఆదియు వానియొక్క శ్లాఘ్యమైన కృపయే యని, ఆస్వీకారముకూడ వానియొక్క నిర్హేతుక కృపచేత పుట్టినదని ఆళ్వారు చెప్పుటచేత, స్వీకారము వానియొక్క కృషిఫలమనియే చెప్పవలయును అనుట.

---

౪౪. వ్యాఖ్యానము—అనగా, ఈస్వీకారమునకు తానే కృషిచేయువాడు అగుటచేత దీనికొరకుకాను అతడు మనకు ఉపకారము చేయుట. (ఇది లేకపోయినను) ఈ యాత్మోజ్జీవనకరుడైన తానే మనయొక్క యిష్టానిష్టప్రాప్తిపరిహారరూపమైనకార్యములను చేయును అని ప్రతిపత్తి చేయువలయును అనుట.

---

౪౫. అవతారిక—ఇటుల తలచక పోయినందున కలుగుదోషమును తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఇది లేకపోయినను కార్యముచేయును అని తలంచక, అతడు కార్యము చేయుటకు యిదియు కావలసినదేను అని తలంచునపుడు ఉపాయముయొక్క సహాయాంతరనైరపేక్షము జీవించదు అనుట.

౪౬. మూ—ఇది సర్వముక్తి ప్రసంగ పరిహారార్థమ్, బుద్ధిసమాధానార్థమ్, చైతన్యకార్యమ్, రాగప్రాప్తమ్, స్వరూపానిష్టమ్, అప్రతిషేధ ద్యోతకమ్.

౪౭. మూ—క్రింద తాను తదితరములు అను స్థితిని పోగొట్టెను. ఇచ్చట, తాను వీడుగ నుండు స్థితిని పోగొట్టుచున్నాడు.

౪౮. మూ—వాని వీడు పొందుట అహంకారగర్భము, అవద్యకరము.

---

౪౬. అవతారిక—అయిన, ఈస్వీకారము యెందుకు అనుట విశదపరచుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈస్వీకారము చేతనునివద్ద యేమియులేకపోయినను ఈశ్వరుడు తానే రక్షించునపుడు అందరును ముక్తులు కావలయును కదా అను సర్వముక్తి ప్రసంగ పరిహారమునకు యోగ్యము ఇది ఇంతకాలము మనలను రక్షించునని సర్వేశ్వరుడు యిప్పుడు మనలను రక్షించును అని ఉండుట దేనిని పట్టియని చేతనుడు చింతించక, బుద్ధిసమాధానముకలిగి ఉండుటకు యోగ్యము. వీడు అచేతనుడుకాక చేతనుడగుట చేత వాడే ఉపాయము అను అధ్యవసాయము వీని చైతన్యముయొక్క కార్యము. విధి ప్రయుక్తము కాక దీనిలో రసజ్ఞుడైన వీనియొక్క రాగముచేత ప్రాప్తమైన యీస్వీకారము స్వరూపాతిరేకికాక, తదేకరక్షత్వరూపమైన స్వరూపములోనుండును. అనాదికాలము స్వరక్షణాదులచేత సర్వేశ్వరుడు చేయురక్షణమును వలదని ఉండు వీనియొక్క సమ్మతమును వ్యక్తపరచుచున్నది అనుట.

---

౪౭ అవతారిక—ఇక, (మామ్) అనుపదమునకు ముందరను ఇచటను ఈశ్వరుని వ్యాపారము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, (సర్వధర్మాన్ పరిత్యజ్య) అనుటలో సకల ఉపాయములను విడువుము అని చెప్పుటచేత, ఫలప్రదుడైన తాను ఉపాయాంతరములుగ కూడియుండు స్థితిని పోగొట్టెను. (ఏకమ్) అనుటలో స్వీకారములో ఉపాయభావమును పోగొట్టుటచేత ఉపాయభూతుడైన తాను తన స్వీకారములో ఉపాయబుద్ధిచేసి యుండు యీచేతనుడు అయిన స్థితిని పోగొట్టుచున్నాడు.

---

౪౮ అవతారిక—ఇక సాధనాబుద్ధ్యా చేతనుడు చేయు స్వీకారములోగల దోషమును చెప్పుచున్నారు.

౪౯. మూ—వానియొక్క స్వీకారమే రక్షకము.

౫౦. మూ—తదితర ఉపాయములకు నివృత్తిదోషము, దీనికి ప్రవృత్తి దోషము.

౫౧. మూ—విస్తారము అనవసరము.

౫౨. మూ—నివృత్తి క్రింద చెప్పబడినది.

వ్యాఖ్యానము—అనగా, నిరుపాధికరక్షకుడైన వాని తద్రక్షభూతుడైన వీడు తన రక్షణమునకు యోగ్యముగ స్వీకరించు స్వీకారము స్వకర్తృత్వరూప అహంకారగర్భమై, తండ్రిపెద్ద పుత్రుడు తనరక్షకవిషయమై పత్రము వ్రాసి పుచ్చుకొనినటుల, అవద్యకరము (హానికరముగ) గ నుండును.

———

౪౯. వ్యాఖ్యానము—అనగా, యీ ఆత్మయొక్క రక్షణమునకు ప్రాప్తుడైన సర్వేశ్వరుడు వీనిరక్షించెదను అని అభిమానించుట అగు స్వీకారమే వీనికి రక్షకముగ అగును అనుట.

———

౫౦. అవతారిక—ఉపాయాంతరములకును యీయుపాయమునకును గల విశేషమును తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, సిద్ధోపాయమైన యిదితప్ప యితర ఉపాయములకు చేతనప్రవృత్తిచేత స్వరూపసిద్ధి కావలసియుండుటచేత, వీనియొక్క స్వయత్ననివృత్తి దోషముగనుండును. ఈయుపాయమునకు సహాయాంతరసంసర్గము అసహ్యమగుటచేత యీ చేతనునియొక్క ప్రవృత్తి అనుట ఒకటె దోషముగ నుండును అనుట.

———

౫౧. అవతారిక—చేతనవ్యాపారము ఒకటియు అనవసరమనుటకు ఆప్తవచనము ప్రమాణముగ చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఆప్తతములైన నమ్మాళ్వారు సిద్ధోపాయస్వీకారము తెలుపు పాశురములో విస్తారముగ వ్యాపారమేమియు వలదు అని చెప్పుటచేత యీ సిద్ధోపాయ స్వీకారము చేయువానికి తదితర ప్రయత్నములు అనవసరమని విశదమైనది.

———

౫౨. వ్యాఖ్యానము—అనగా, (సర్వధర్మాన్ పరిత్యజ్య) అని సకల ప్రవృత్తియొక్క నివృత్తియే చేతనునికి కావలసినది అని క్రిందనె చెప్పబడినది అనుట.

———

౫౩. మూ—ఉపకారస్మృతి చైతన్యముచేత వచ్చినది. ఉపాయములో చేరదు.

౫౪. మూ—శరణమ్.

౫౫. మూ—ఉపాయముగా.

౫౬. మూ—ఈ శరణశబ్దము రక్షించువాని, గృహమును, ఉపాయమును, సూచించినను యిచ్చట ఉపాయమునే తెలుపుచున్నది. క్రింద తెలిపిన విషయముతో అన్వయించుటకై.

---

౫౩. అవతారిక—అయితే, ఉపకారస్మృతి అవశ్యమే అది ఉపాయములో చేరదా యనుటకు సమాధానము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, యీయుపాయ విషయములో చేతనుని ఉపకారస్మృతియు వీని చైతన్యప్రయుక్తమై వచ్చినదేను. ఈ ఉపకారస్మృతి ఉండుటచేత నేకదా ఈశ్వరుడు రక్షించుట అని ఉపాయములో చేరదు అనుట. ఏతావతాప్రబంధేన. (ఏకం) అను చతుర్థ పదముయొక్క అర్థము చెప్పబడినది.

---

౫౪. అవతారిక—పంచమ పదమును వివరించుటకు ఆరంభించుచున్నారు. (శరణమ్) అని.

---

౫౫. అవతారిక—ఈపదమునకు అర్థము చెప్పుచున్నారు (ఉపాయముగా) అని.

---

౫౬. అవతారిక—శరణ శబ్దమునకు అనేక అర్థములు ఉండగా ఉపాయము అను అర్థము వచ్చినందుకు యుక్తి చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, (ఉపాయే గృహ రక్షిత్రోః శబ్దశ్శరణ మిత్యయం వర్తతే) అనునటుల శరణ శబ్దమైన యిది రక్షించువానిని, గృహమును, ఉపాయమును సూచించినను, (సాంప్రతం త్వేష ఉపాయార్థైకవాచకః) అనునటుల యీస్థలములో ఉపాయమునే సూచించుచున్నది. సర్వధర్మములను విడిచి తన్ను ఆశ్రయించవలసినది అని చెప్పు ప్రకరణమగుటచేతను, క్రింద చెప్పబడిన అభిప్రాయముతో చేరవలసినదిగ ఉండుటచేతను, అనుట.

౫౭. మూ—వ్రజ

౫౮. మూ—బుద్ధిచేయుము.

౫౯. మూ—గత్యర్థమైనది బుద్ధ్యర్థమై అధ్యవసీ అని చెప్పినటుల.

క్రిందచెప్పిన సాధనాంతర పరిత్యాగమే స్వీకారవస్తువుయొక్క ఉపాయత్వము ను చూపించుచుండగా, శరణ శబ్దప్రయోగము కావలయునా అనగా, ప్రాపక సమయమువలె ప్రాప్యసమయములోను, నదినిదాటినపిదప నావను పరిత్యజించినటుల, సాధనాంతరపరిత్యాగము సమానమగుటచేత తద్విశిష్టముగనుండినను స్వీకారమును మాత్రము చెప్పనంనున కావలసినదేను.

అటుల చెప్పనచ్చునా, ఈయుపాయాంతరత్యాగము స్వీకారమునకు అంగముగ విధింపబడినందున, స్వీకారముయొక్క ఉపాయత్వమును తెలుపుటచేత శరణ శబ్దప్రయోగమునకు ప్రయోజనము లేదే అనిన అటుల చెప్పకూడదు. అర్థముగ వచ్చుటకంటె శాబ్దముగ చెప్పుట యుక్తమగుటచేత. (ఆక్షేపతః ప్రాప్తాదాభిధానికస్యైవ గ్రాహ్యత్వాత్) అనికదా భాష్యకారులుచెప్పినది ఏతావతా ప్రబంధేన - ఉపాయనాచియైన యీ (శరణ) శబ్దముచేత ప్రాప్యతయా స్వీకార్యత్వము ప్రాపకతయా స్వీకార్యత్వమును ఉండుటచేత యీరెంటిలో ప్రాప్యతయా స్వీకారము చెప్పబడినది.

---

౫౭. అవతారిక—అరవపదమును ఉపాదానము చేయుచున్నారు (వ్రజ) అని.

---

౫౮. అవతారిక—(వ్రజ) శబ్దమునకు అర్థము చెప్పుచున్నారు బుద్ధిచేయుము అని.

---

౫౯. అవతారిక—దాని విశదపరచుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, వ్రజ గతౌ అను ధాతువులో గత్యర్థమై, గత్యర్థా బుద్ధ్యర్థాః అను న్యాయముచేత గత్యర్థమైనది బుద్ధ్యర్థమై అధ్యవసీ అని చెప్పినటుల అనుట. ఈ బుద్ధి త్యాజ్యకోటిలో ఉత్తీర్ణమై, ఉపాయకోటిలో అననుప్రవిష్టమై, ప్రాపకాంతర పరిత్యాగ పూర్వకమై, భగవద్రక్షకత్వానురూపమై, చైతన్యకార్యమై, ప్రార్థనాగర్భమై, భగవన్ముఖవికాస హేతువై, స్వరూపానురూపమై, వ్యభిచారవిళంబవిధురమై, ఉండు ఒక అధ్యవసాయాత్మక జ్ఞాన విశేషము. 'అని పరందపడి అను గ్రంథములో వీరు సాధించిన విషయము యిచట అనుసంధేయము.

౬౦. మూ—వాచిక కాయికములును దీనికి అపేక్షితములుగ ఉండినను జ్ఞానార్ మోక్షమగుటచేత మానసమైన అనుష్ఠానమును చెప్పుచున్నది.

౬౧. మూ—ఏతావతా ప్రబంధేన, త్యాజ్యమును చెప్పి, త్యాగప్రకారమును చెప్పి, పొందవలసిన ఉపాయమును చెప్పి, ఉపాయనైరపేక్షమును చెప్పి, ఉపాయత్వమును చెప్పి, ఉపాయస్వీకారము యింకను చెప్పబడినది.

౬౨. మూ—అహమ్.

---

౬౦. అవతారిక—మానస వాచిక కాయిక రూపమైన గతి త్రయమునున్న చెప్పు యీ వ్రజ శబ్దమును మానసమైన అధ్యవసాయమాత్రములో చెప్పుటకు కారణము పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, మనసుచేతను వాక్కుచేతను కృత్యముచేతను అనునటుల కరణత్రయముచేత కలిగియుండు స్వీకారము అధికారపూర్తికి యోగ్యమగుటచేత శరణోక్తిరూపమైన వాచికమును, అంజల్యాది రూపమైన కాయికమును, యీస్వీకారమునకు అపేక్షితములుగ ఉండినను జ్ఞానాన్ మోక్ష మగుటచేత అవి రెండుతప్ప మానసమైన అనుష్ఠానమాత్రమును చెప్పుచున్నది అనుట. ఏతావతా ప్రబంధేన, ఈ చరమశ్లోకము పూర్వార్థములో ఒక్కొక్క పదమునకు, అర్థము తెలుపబడినది.

---

౬౧. అవతారిక—ఇక, పూర్వార్థముచేత చెప్పబడిన అర్థమును అనువదించి ముగించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఏతావతా ప్రబంధేన, పూర్వార్థముచేత (సర్వధర్మాన్) అని త్యాజ్యమును చెప్పి, (పరిత్యజ్య) అని త్యాగప్రకారమును చెప్పి, (మాం) అని పొందవలసిన ఉపాయమును చెప్పి, (ఏకం) అని ఉపాయనైరపేక్షమును చెప్పి, (శరణమ్) అని ఉపాయత్వమును చెప్పి, (వ్రజ) అని ఉపాయస్వీకారము చెప్పబడినది అనుట.

---

౬౨. అవతారిక—ఉత్తరార్థమునకు అర్థము చెప్పుటకు ప్రారంభించి దానిలో ప్రథమ పదమగు (అహమ్) అను పదమును ఉపాదానము చేయుచున్నారు.

౬౩. మూ—స్వకృత్యమును అనతిచ్చుచున్నారు.

౬౪. మూ—సర్వజ్ఞుడనై, సర్వశక్తినై, ప్రాప్తుడనైన నేను.

౬౫. మూ—వీడు క్రింద నిలిచియుండుస్థితిని, పైకి పోవలసిన మార్గమును తెలిసికొనునటుల, చేసి ముగించుటకు యేకాంతమైన గుణవిశేషములను తన ప్రయోజనముగ చేసి ముగించుటకు యోగ్యమైన బంధవిశేషమును చూపుచున్నది.

---

౬౩. అవతారిక—ఈ ఉత్తరార్థములో ఈశ్వరుడు చేయునట్టి అంశము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అధికారికృత్యము కదా యీశ్లోకము పూర్వార్థములో చెప్పబడినది. ఉపాయభూతుడైన తనయొక్క కృత్యమును చెప్పుట యీ యుత్తరార్థములో కదా.

---

౬౪. అవతారిక—(అహమ్) పదమునకు అర్థము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, (య స్సర్వజ్ఞ స్సర్వవిత్) అనునటుల సర్వమును తెలిసికొనువాడై, (పరాస్యశక్తి ర్వివిధైవ శ్రూయతే) అనునటుల సకలవిధ సామర్థ్యము కలవాడై, శేషియగుటచేత ప్రాప్తుడనగు నేను అనుట.

---

౬౫. అవతారిక—సర్వేశ్వరునికి అనేకగుణములు ఉండగా ఈపైగుణవిశేషములను (అహమ్) శబ్దము తెలుపుటకు ప్రయోజనము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈచేతనునికి అనిష్టనివృత్తి యిష్టప్రాప్తులను చేయునపుడు వీడు పూర్వము ఉండినస్థితిని, పైనపోవుటకు యోగ్యమైన మార్గమును తెలిసికొనుటకును, తెలిసికొనినటుల వాని చేసి ముగించుటకును, యోగ్యమైన సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వములైన గుణవిశేషణములను, వీడు కార్యముచేయునపుడు వీనికికాక తనప్రయోజనమునకై చేసి ముగించుటకు యోగ్యమైన శేషిత్వరూపమైన బంధవిశేషమును ప్రకాశింపచేయుచున్నది అనుట.

(మామ్) అనునపుడు ఆశ్రయణమునకు యేకాంతమైన గుణవిశేషములను ప్రకాశింపచేసినటుల, (అహమ్) అనునపుడు కార్యకరత్వమునకు యేకాంతములైన గుణవిశేషణములను ప్రకాశింపచేయును కదా. వాత్సల్యాదులు లేనపుడు ఆశ్రయణమే యేర్పడన

౬౬. మూ—తనకొరకై వేసికొనిన సారథ్యవేషమును, వానినిపట్టి చూడక, తననుపట్టిచూచి, భయపడిన ఆభయమును తీర్చుటకు తనదైన స్వభావమును (అహమ్) అని తెలుపుచున్నాడు.

౬౭. మూ—క్రింద తెలిపిన పారతంత్ర్యము, యీ స్వాతంత్ర్యముయొక్క సీమాభూమి కదా.

౬౮. మూ—త్వా.

టుల, జ్ఞానశక్త్యాదులు లేనపుడు కార్యకరత్వము ఘటించనందున, యిచట జ్ఞానశక్తులు ప్రాప్తి చెప్పిన యిది పూర్తికి ఉపలక్షణము.

---

౬౬. అవతారిక—ఈపదములో, (మామ్) అనునపుడు సారథియై నిలిచిన పారతంత్ర్యమునకు యెదిరియైన తనస్వాతంత్ర్యమును ప్రకాశింపచేసిన విధమును తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, (మామ్) అని సారథ్యవేషముతో నిలిచియుండు తనను పొందవలయునని చెప్పినపుడు, అర్జునుడు తనయొక్క రక్షణార్థముగ పైనవేసికొనిన సారథ్యవేషమును, సర్వాధికుడైనవాడు యిటుల తగ్గి నిలిచినది తనగుణముచేతకదా అని వానిని పట్టిచూడక, మనకు నీచమైన పనిచేసి సారథియై నిలిచి ఉండువాడుకదా యని తననుపట్టి చూచి సర్వధర్మములను విడిచి నన్ను పొందుము అని చెప్పెను. ఇది యెటులగునో అని భయపడిన అర్జునుని భయము తీరునటుల స్వాధీన త్రివిధచేతనాచేతన స్వరూపస్థితి ప్రవృత్తికుడై, నిరంకుశ స్వతంత్రుడై ఉండు తనయొక్క యథావస్థిత వేషమును (అహమ్) అని చూపుచున్నాడనుట.

---

౬౭. అవతారిక—ఇట్టి సర్వేశ్వరుడు పరతంత్రుడైనది తనకు స్వరూపమని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, క్రింద సారథిగనిలిచిన పారతంత్ర్యమును తలంచిన కార్యముచేయునపుడు తనకు ఒక నివారకుడులేనట్టి యీస్వాతంత్ర్యముయొక్క సీమాభూమికదా అనుట.

---

౬౮. అవతారిక—ఉత్తరార్థములో ద్వితీయపదము ఉపాదానము చేయుచున్నారు (త్వా) యని.

౧౯. మూ—అజ్ఞుడవై, అశక్తుడవై, అప్రాప్తుడవై, నన్నే ఉపాయముగ పొందియుండు నిన్ను.

౨౦. మూ—సర్వపాపేభ్యః

౨౧. మూ—మత్ప్రాప్తి ప్రతిబంధకములు అని యేయే కొన్ని పాపములను గురించి భయపడుచున్నావో ఆపాపముల అన్నిటిలో నుండి.

౨౨. మూ—అసత్యమైన జ్ఞానము, దుష్టమైన అనుష్ఠానము, ఆభాసమైన శరీరము, అనుసటుల అవిద్యాకర్మవాసనారుచి ప్రకృతిసంబంధములను చెప్పుచున్నది.

---

౧౯. అవతారిక—(త్వా) శబ్దమునకు అర్థము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, నీకార్యమును తెలిసికొనుటకు యోగ్యమైన జ్ఞానము లేనివాడవై, అటుల తెలిసికొనినను చేసి ముగించుటకు శక్తిలేనివాడవై, అట్టిశక్తి ఉండినను నీరక్షణములో నీకు ప్రాప్తిలేనివాడవై ఉండుటచేత సర్వధర్మములను విడిచి నన్నే నిరపేక్షోపాయముగ పరిగ్రహించి ఉండు నిన్ను అనుట.

---

౨౦. అవతారిక—తృతీయ పదోపాదానము చేయుచున్నారు (సర్వపాపేభ్యః) అని.

---

౨౧. అవతారిక—ఈశబ్దము పాపమును, బహువచనమును, సర్వశబ్దమై త్రివిధముగ ఉండుటచేత యీమాటని గ్రహించి యీపదమునకు అర్థము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, పాపమనునది యిష్టవిరోధిగను, అనిష్టహేతువుగను ఉండును కనుక మోక్ష ప్రకరణమగుటచేత యిచట యిష్టవిరోధులు భగవల్లాభ విరోధులగుటచేతను, దానిలో జ్ఞానవిరోధియును రుచివిరోధియును ఉపాయవిరోధియును పూర్వమే తొలగియుండుటచేత, యిపుడు ఉండునది ప్రాప్తివిరోధి అగుటచేత నీవు నన్ను పొందుటకు ప్రతిబంధకములు అని యేయే కొన్నిపాపములను ఉద్దేశించి నీవు భయపడుచున్నావో ఆపాపము లన్నిటినుండి అనుట.

---

౨౨. అవతారిక—ఈ మూటిలో బహువచన వివక్షితములను చెప్పుచున్నారు.

౨౩. మూ—తృణచ్ఛేద కండూయనాదులనువలె, ప్రకృతివాసన చేత అనువర్తించుచున్నవియు, లోకాపవాదభీతిచేతను కరుణ చేతను చాంచల్యముచేతను చేయునవియును అన్నిటిని చెప్పుచున్నది.

౨౪. మూ—ఉన్మత్తునికి గ్రామప్రాప్తివలె త్యజించిన ఉపాయములలో యివి చేరునో అని తలంచవలదు.

వ్యాఖ్యానము—అనగా, ఉత్పత్తి వినాశాది యోగముచేత అసత్యశబ్దవాచ్యమైన అచేతన విషయములలో ఆత్మజ్ఞానమును, ఆదేహాత్మాభిమానకారణమైన సాంసారిక దుష్కర్మప్రవృత్తియును, ఆకర్మమూలమైవచ్చిన మాంసాసృగాది మలరూప దేహసంబంధమును అని చెప్పినటుల అవిద్యయు, కర్మమును, వాసనయును, రుచియును ప్రకృతిసంబంధమైన దీనిని చెప్పుచున్నది అనుట. దీనిలో (1) అవిద్య అనగా, జ్ఞానానుదయ రూపముగను, అన్యథా జ్ఞాన రూపముగను, విపరీత జ్ఞాన రూపముగను మూడు విధములుగ ఉండు అజ్ఞానము, (2) కర్మము అనగా పుణ్యపాపము. మోక్షమునుగురించి పాపమువలె పుణ్యముసహా విరోధి. పుణ్యపాపే విధూయ అని చెప్పబడినది కదా. (3) వాసన అనగా, అజ్ఞానవాసన, కర్మవాసన, ప్రకృతిసంబంధవాసన. (4) రుచి విషయభేదముచేత బహుప్రకారములుగ నుండును. (5) ప్రకృతిసంబంధ మనగా స్థూలసూక్ష్మరూపముగనుండు అచిత్ సంబంధము.

---

౨౩. అవతారిక—(సర్వ)శబ్ద వివక్షితమును చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, తృణములను ఖండించుట, జిలరెత్తినచోట గీరుకొనుట, మొదలగువానివలె అబుద్ధిపూర్వకముగ ప్రకృతివాసనచేత అనువర్తించునట్టి ఉత్తరాఘములు, చేయునపుడు లోకములో అపవాదముకలుగునను భీతిచేత మనలను జూచి లౌకికులు విడిచిపెట్టినటులైతే వారికి వినాశమగునే, అయ్యో, అని కృపచేత చేయునిత్యనైమిత్తికకర్మలు, రజస్తమస్సులచేత చంచలించి త్యక్తోపాయములలో అన్వయించుట, పునః ప్రవృత్తిచేయుట అన్నిటిని చెప్పుచున్నది అనుట.

---

౨౪. అవతారిక—సాధనబుద్ధ్యా చేయదగినవియు, వస్తుగత్యా సాధనకోటిలో అన్వయించునను అనుటను శంకాపూర్వకముగ చెప్పుచున్నారు.

౨౫. మూ—చంచలించి ఉపాయబుద్ధ్యా చేయు ప్రపత్తియు పాతకముతో సమానమగును.

౨౬. మూ—మోక్షయిష్యామి.

౨౭. మూ—ముక్తుడగునటుల చేయుటకు బాధ్యపడియున్నాను.

౨౮. మూ—శిచ్ చేత నేను వలదు, నీవు వలను, అవి స్వయముగనే విడిచిపోవును అని చెప్పుచున్నాడు.

వ్యాఖ్యానము—అనగా, ఉన్మాదస్చిత్తవిభ్రమః అనునటుల చిత్తభ్రమము కలిగిన వాడు ఒకగ్రామమునకు పోవునటుల తలంచక ఒకమార్గమును పట్టుకొని పోయినను ఆమార్గమునకు ఒకగ్రామముతో సంబంధము ఉండుటచేత, వాడాగ్రామము చేరునటుల, సాధనబుద్ధిరహితముగ, లోకాపవాదభీత్యాదులచేత, చేయబడుచున్న, యివి విడిచిన ఉపాయములో చేరునో అని తలంచరాదు. అవి చేరనేచేరును అనుట. అన్యశేంస్య ప్రధానులై అనుష్ఠించినను పైకి విసరివేసిన రాయి ఆకాశములో నిలువక క్రిందపడునటుల అవియు ఒకఫలముతో చేర్చును. అగుటచేత, అవియు పాపశబ్దవాచ్యమగు ననికదా వీరు తనిశ్లోకములో తెలిపినది.

---

౨౫. అవతారిక—పునః ప్రవృత్తికి దోషము యేది యను శంకకు సమాధానము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, సకృదనుష్ఠానముతప్ప పునరనుష్ఠానమును సహించని ప్రపత్తి స్వభావమును తెలిసికొనక చంచలించి అనిష్టనివృత్తికిగాను, లేదా, యిష్టప్రాప్తికిగాను ఉపాయబుద్ధ్యా మరియుచేయుప్రపత్తియు, (అథ పాతక భీత స్త్వమ్) అని ఉపాయాంతరమువలె పాతకముతో సమమగును అనుట.

---

౨౬. అవతారిక—చతుర్థపద ఉపాదానము చేయుచున్నారు (మోక్షయిష్యామి) అని.

---

౨౭. అవతారిక—దీనికి అర్థము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, దీనిలోనుండి విడువబడినవాడ వగునటుల చేయుటకు బాధ్యపడి ఉన్నాను అనుట.

---

౨౮. అవతారిక—శిచ్ అర్థమును చెప్పుచున్నారు.

౭౯. మూ—నాయొక్క నిగ్రహఫలముగా వచ్చినవి నేను కృపచేసిన పిదప ఉండునా.

౮౦. మూ—అనాదికాలము పాపములను జూచి నీవు పడిన పాటును, ఇక అవి పడునటుల చేసెదను.

వ్యాఖ్యానము—అనగా, ఇష్యామి అను ణిచ్ చేత స్వయంకర్తకాక తానుప్రయోజకకర్తయై విడిపించతగినవాడు అనుటచేత నేనుసహా దీని కొరకు ప్రయత్నము చేయవలసినది లేదు. నీవును దీనికి ప్రార్థించవలసినదియు లేదు. నీవు నన్ను ఆశ్రయించిన రాజకులమాహాత్మ్యముచేత నిన్ను చూచి తానే భయపడి, పోయినమార్గము తెలియక స్వయముగనే ఆపాపములు నిన్ను విడిచి పోవును అని చెప్పుచున్నాడు అనుట.

---

౭౯. అవతారిక—ఇటుల పాపములు పోవుటకు కారణము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, పాపములు అనగా వెంటపోరుమీద మొలచిన ఆముదము చెట్టువలె లేచి పామువలె కంఠమును పట్టునట్టివి కదా. చేతనుడు చేసిన కర్మములు క్షణములో నశించునవి అగుటచేత అప్పుడే రూపు తెలియక పోవును. కర్తయైనచేతనుడు అజ్ఞుడగుటచేత మరచిపోగా స్వతస్సర్వజ్ఞుడై ఒకటితప్పక తలచి ఉండి ప్రాప్తకాలములలోతప్పక అనుభవించునటుల చేయు నాయొక్క నిగ్రహరూపమగుటచేత అనిగ్రహఫలముగా వచ్చినవి. నిగ్రహమునకు ప్రతికోటియైన అనుగ్రహమును నేను చేసినపుడు ఆవిషయములో మరియు ఆపాపములు ఉండవు అనుట దీని తాత్పర్యము.

---

౮౦. అవతారిక—అవి స్వయముగనే పోవును అనుటలో అభిప్రాయము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, అనాదియైన కాలములో దుఃఖావహమైన పాపములు వచ్చి ఆక్రమించినపుడు వాటిని జూచి నీవు భయపడిన భయమంతయు, మదాశ్రయణ రాజకుల మాహాత్మ్యముగల నిన్ను జూచి అవి మిగుల భయపడి పోవునటుల చేసెదను అనుట. అవి స్వయముగనే విడిచి పోవునటుల చేయుట అనగా, యీపాపములు మనకు ముందరఉండి పోయినవి అని తోచకుండ పోగొట్టుట. అదేమనగా, యిది స్మృతి విషయమైనను తనయొక్క స్వాభావిక వేషమును జూచి కలకనినవారివలె యివి వచ్చి పోయినవి అని ఉండుట, స్మృతిచేత దుఃఖము అనుసరించక ఉండుటయు అని తని శ్లోకములో పీగ సాధించినది [illegible] అని సంక్షేపము.

౮౧. మూ—ఇక నీ నిచేతిలోను నిన్ను విడిచిపెట్టను. నా దేహముయొక్క మలమును నేనే పోగొట్టుకొననా.

౮౨. మూ—మాశుచః

౮౩. మూ—నీవు నీకార్యములో అధికరించక ఉండుటచేతను, నేను నీకార్యములో అధికరించి ఉండుటచేతను, నీకు శోకనిమిత్తము లేదు అని వానియొక్క శోకనివృత్తి చేయుచున్నాడు.

---

౮౧. అవతారిక—(మోక్షయిష్యామి) అను ఉత్తమపురుష ప్రయోగములో తేలిన ఒక అర్థవిశేషమును చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఇంతకాలము మనకార్యమునకు మనమే అని నీవు తిరుగుచుండుటచేత, తనకార్యము తానే చేసికొనును అని ఉండుటకాక, నాకు నీవు శరీరతయా శేషమని ఉండిన నావిషయములో న్యస్తభరుడవైన పిమ్మట నీయొక్క పాపవిమోచనార్థమైన యత్నము నీవు చేసికొనుము అని నీచేతిలో నిన్ను విడిచి పెట్టను. నాకు శరీరభూతుడవైన నీయొక్క అవిద్యారూప మాలిన్యమును శరీరియైన నేనే పోగొట్టుకొననా. నాదేహములోనుండు మాలిన్యమును నేనే పోగొట్టుకొననా అనుట యత్నఫలిత్వములు రెండును తనవియని తోచుటకొరకే అగుటచేత, నీకువిరోధముచేయున దేదియు లేదు. విరోధి నివృత్తి, అభిమతప్రాప్తియు రెండును ఫలముగ ఉండగా, ఒకదాని చెప్పుట యెందుకు అనగా, ఒకదానిచెప్పిన మరియొకటి స్వయముగనే వచ్చును అనుటచేత చెప్పలేదు. (మామేవైష్యసి) అని క్రింద ఉపాయమునకు చెప్పిన ఫలముతప్ప యీయుపాయమునకు వేరఫలము లేనందున చెప్పలేదు అనియు అభిప్రాయము. విరోధినివృత్తిని మాత్రము చెప్పుట యెందుకనగా, అది బలీయమగుటచేత చెప్పబడినది. విరోధినివృత్తి కలిగినపుడు ఫలము స్వతస్సిద్ధముగ నుండుటచేత, వేరుపరచి చెప్పుట అనవసరముకదా. అని సంగ్రహముగ శ్రియఃపతి పడిరహస్యములోను, విస్తరేణ పరంవపడి, తని శ్లోకములోను ఆనతిచ్చిన శంకాపరిహారములు యిచట అనుసంధేయము.

---

౮౨. అవతారిక—చరమపదమును ఉపాదానము చేయుచున్నారు (మాశుచః)అని.

---

౮౩. అవతారిక—చరమపదమునకు అర్థము చెప్పుచున్నారు.

౮౮. మూ—నివర్తకస్వరూపము చెప్పి, నివర్త్యములు నిన్ను వచ్చి ఆక్రమించవు అని చెప్పి, నీకు శోకనిమిత్తము లేదని చెప్పుచున్నాడు.

౮౯. మూ—ఎందుచేత దుఃఖసాగరములో పడియున్నావు దీనమైన మనసా అనుచున్నాడు.

వ్యాఖ్యానము—అనగా, నీవే నీకార్యమునకు ప్రయత్నము చేసినపుడు యేమిచేయవలయును అని దుఃఖము కలుగును. నేను నీకార్యములో అధికరించి ఉండకపోయినచో మనకార్యములో యితడు ఉదాసీనుడుగ నున్నాడు, మన మెటుల ఉజ్జీవించవచ్చును అని దుఃఖపడ వలసి యుండును. ఇటుల కాక, యత్నఫలిత్వములు రెండును నీకు లేనటుల, స్వరూపపారతంత్ర్యమును తలచి నీయొక్క రక్షణకార్యములో అధికరించక ఉండుటచేతను, నీయొక్క రక్షణములో యత్నఫలిత్వములు రెండును నావే అనినటుల నేను నీరక్షణకార్యములో నిరర్గళముగ అధికరించి ఉండుటచేత నీవు శోకించుటకు నిమిత్తము లేదు అని శోకావిష్టుడై నిలిచిన అర్జునునియొక్క శోకనివృత్తిచేయుచున్నా డనుట. దీనిచేత (అహం త్వా) అను పదములచేత చెప్పబడిన రక్షక రక్ష్యభూతులైన యిద్దరియొక్క స్వభావమును అనువదించి శోకాపనోదనము చేసిన రీతిని చెప్పి ముగించబడినది.

---

౮౮. అనవతారిక—ఇకమీదను నివర్తకుడైన తనయొక్కయు, నివర్త్యములైన పాపములయొక్కయు స్వభావములను తెలిపి, శోకాపనోదనము చేసిన ప్రకారము అనతిచ్చుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, (అహం) అని సర్వజ్ఞత్వాది గుణవిశిష్టుడై విరోధి నివర్తకుడై ఉండు తనస్వరూపమును చెప్పి, (త్వాసర్వపాపేభ్యో మోక్షయిష్యామి) అనుటచేత నివర్త్యములైన పాపములు నిన్ను చూచి స్వయముగనే భయపడి పారిపోవునే కాక, నన్నే ఉపాయముగ స్వీకరించి ఉండు నిన్ను ఆక్రమించవు అనుట చెప్పి, అనంతరము (మాశుచః) అనుటచేత యిటుల జరిగిన పిదప నీకు శోకించుటకు కారణము లేదు అనుచున్నాడు అనుట.

---

౯౦. అనవతారిక—చేతనుని విరోధిని తొలగించుటకు సర్వేశ్వరుడు శ్రద్ధకలిగి ఉండు క్రమమును తెలిపి, యితని శోకమును పోగొట్టు రీతిని పెద్దలమాటను నిదర్శనముగ ఉంచుకొని చెప్పుచున్నారు.

౨౬. మూ—పాపములను సైచుకొని, అవి పుణ్యములని నేను తలచి ఉండగా నీవు శోకించతగునా.

వ్యాఖ్యానము—అనగా, తిరుమళిశై ఆళ్వారు తన మనసును జూచి సర్వేశ్వరుడు మనవిరోధులను పోగొట్టి కైంకర్యమును అంగీకరించుటకు బాధ్యపడి ఐచ్చియుండుక్రమమును చెప్పి, ఎందుకుగాను నీవు దుఃఖసాగరములో పడియున్నావు అనునటుల, ఈశ్వరుడు యిపుడు నీమీద ఉండు సకలపాపములను పోగొట్టుటకు స్వయముగనే బాధ్యపడియుండు క్రమమును తెలిపి యిక యెందుకు శోకించుచున్నావు అని వీనిగురించి చెప్పుచున్నాడు అనుట.

---

౨౬. అవతారిక—ఇక ఈచేతనునియొక్క శోకము పోవుటకు తగునట్టి భగవదభిప్రాయ విశేషమును చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, నీవుచేసిన పాపములను నేను ముందరనే క్షమించి, అంతమాత్రమేకాక మరియు నీమీద నాకుగల వాత్సల్యముచేత పాపములు చేసినను మంచి కార్యము చేసినటుల తలంచి నేను ఉండగా నీవు శోకించుట అనవసరమే యనుట. ఏతావతాప్రబంధేన. ఈయుత్తరార్థములోనుండు అయిదు పదములచేత నివర్తకస్వరూపమును, నివర్తిఆశ్రయమును, నివర్త్యములైన పాపములను, వానియొక్క నివృత్తిప్రకారమును, తత్కార్యమైన శోకనివృత్తిని చెప్పి ముగించబడినది.

ఇక ఈ శ్లోకార్థములో రుచికలుగుట మిగుల శ్రమమనుటను, ఈ శ్లోకమునకు దీనిలో అభిప్రాయము అనుటను, దీనిలో విశ్వాసోత్పత్తి దుర్లభత్వమును, ఈశ్వరుడు మొదటనే దీని ఉపదేశించకుండుటకు హేతువును, వేదపురుషుడు ఉపాయాంతరములను విధించుటకు కారణమును, ఉపాయాంతరములను, స్వరూపేణ త్యజించినపుడు దోషము లేదనుటను, అవి ముఖాంతరేణ అన్వితమగుటచేత స్వరూపేణ త్యక్తములు కావు అనుటను, ఫలమునకు సాధనము యిది అనుటయు, ఫలసిద్ధికి చేతనునికి కావలసిన అంశమును, ఈశ్వరునికి చేతనుని సుకృతముఅనిష్టమనుటయు, ఈయర్థములో ఆస్తిక్యాదులు కలిగి ఉజ్జీవించుట, లేక, నశించుట అనుటయు వ్యవసాయహీనునికి దీనిలోఅన్వయము వినాశహేతువనుటయు, దీనికి అధికారులు యిట్టివారె యనుటయు, క్రమముగ తెలిపి ముగించుచున్నారు.

౮౭. మూ—ఉయ్యక్కొండారుల విషయముగ ఉడయవరులు కృపచేసినవాక్యమును స్మరించవలయును.

౮౮. మూ—దీనికి యీశ్వర స్వాతంత్ర్యములో గురి.

౮౯. మూ—ఇది అనువాదకోటిలో అని వంగీపురత్తునంబి వార్త.

౯౦. మూ—అర్జునుడు కృష్ణునియొక్క గొప్ప వ్యాపారముచేతను, ఋషుల వాక్యములచేతను, కృష్ణుడు తనకార్యములో అధికరించుకొని పోవుటచేతను, యితడే తనకుగతి యని తీర్మానించినపిదప తన్ను పొందుము అని చెప్పుటచేత.

---

౮౭. అవతారిక—క్రిందచెప్పిన విషయములలో నొకటి దీనిలో రుచికలుగుటలో గల దుర్లభత్వమును తెలుపుటకొరకై ఒక ఐతిహ్యమును తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, తత్వనిర్ణయముచేసిన ఉయ్యక్కొండారులు భక్తినిష్ఠులై ఉండుటచేత వారిని ప్రపత్తినిష్ఠులుగ చేయవలయునని వారికి యీశ్లోకార్థమును కృపచేసినపుడు అర్థస్థితి బాగుగనే ఉండినను దీనిలో పొందదగిన రుచి తనకులేదు అని వారు చెప్పగా, విద్వాంసుడవగుటచేత అర్థమునకు సమ్మతించితివి. భగవత్ ప్రసాదము లేనందున రుచికలుగలేదు అని ఉడయవర్ కృపచేసిన వార్త సంస్మరణీయము అనుట.

---

౮౮. అవతారిక—ఈ శ్లోకమునకు దీనిలో గురి అనుటను చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అదేమనగా, శాస్త్రములన్నియు ఒకయెత్తుగను తాను ఒకయెత్తుగనునుండు యీశ్లోకమునకు శాస్త్రవిహితములైన సకలధర్మములను సవాసనగ విడిపించి యీచేతనునికి తానే నిరపేక్షసాధనమై, ప్రాప్తి ప్రతిబంధక సకల పాపములను తొలగించి, స్వప్రాప్తిని కలుగచేయు స్వాధీన సకల ప్రవృత్తి నివర్తకుడైన సర్వేశ్వరునియొక్క స్వాతంత్ర్యములో తాత్పర్య మనుట.

---

౮౯. అవతారిక—దీనిలో విశ్వాసోత్పత్తి దుర్లభమును తెలుపుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఈశ్లోకము అనువాదముయొక్క కోటిలో అని ఆప్తతములైన వంగీ పురత్తునంబి కృపచేసిన వార్త అనుట.

---

౯౦. అవతారిక—ఇది అనువాదమనుటకు కారణము చెప్పుచున్నారు.

౯౧. మూ—ఇదికాక, తదితర ఉపాయములన్నియు వీనియొక్క మనస్సును శోధించుటకొఱకేను.

వ్యాఖ్యానము—అనగా, దీనికి అధికారియైన అర్జునుడు బాల్యము మొదలు కృష్ణునియొక్క అఘటితఘటనాసామర్థ్యప్రకాశకమైన అమానుష చేష్టితములను,

శ్లో॥ ఏష నారాయణ శ్శ్రీమాన్ క్షీరార్ణవనికేతనః ।
నాగపర్యఙ్క ముత్సృజ్య హ్యాగతో మధురాపురీం ॥
పుణ్యా ద్వారవతీ తత్ర యత్రాస్తే మధుసూదనః ।
సాక్షాద్దేవః పురాణోఽసౌ సహి ధర్మ స్సనాతనః ॥
యత్ర నారాయణో దేవః పరమాత్మా సనాతనః ।
తత్ర కృత్స్నంజగత్పార్థ తీర్థా న్యాయతనానిచ ॥
యేచ వేదవిదోవిప్రా యేచాధ్యాత్మవిదోజనాః ।
తే వదంతి మహాత్మానం కృష్ణం ధర్మం సనాతనమ్ ॥
పవిత్రాణాం హి గోవిన్దః పవిత్రమ్ పరముచ్యతే ।
పుణ్యానామపిపుణ్యోఽసౌ మంగళానాంచ మంగళమ్ ॥
కృష్ణ ఏవహి లోకానా ముత్పత్తిరపిచాప్యయః ।
కృష్ణస్యహి కృతే భూత మిదం విశ్వం చరాచరమ్ ॥

ఇత్యాది పరావరతత్వ యాథాత్మ్య విత్తులైన ఋషుల వాక్యములచేతను, బాల్యము మొదలు పురవాసదశలోను వనవాసదశలోను వ్యత్యాసములేక కృష్ణుడు తనకార్యమునకు బాధ్యపడి ఉండుటచేతను, యితడు చెప్పిన ఉపాయములన్నియు తనకు రక్షకము కాదు, ఇతడే తనకు రక్షకమని విశ్వసించిన పిదప, అటులైన నన్ను పొందుము అని చెప్పుటచేత అనుట.

---

౯౧. అవతారిక—దీని మొదటనే చెప్పనందుకు కారణము చెప్పబడుచున్నది.

వ్యాఖ్యానము—అనగా,

శ్లో॥ య చ్ఛ్రేయస్స్యా న్నిశ్చితం బ్రూహి తన్మే ।
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్ ॥

అని ప్రార్థించిన యీ అర్జునునికి ఉపాయోపదేశము చేయుటకు ప్రారంభించినపుడు మొదటనే దీని ఉపదేశించక ఉపాయాంతరములను విస్తారముగ ఉపదేశించినదంతయు అంతటనే ముగిసిపోవునా. వానియొక్క దోషదర్శనముచేత యీ యుపాయోపదేశమునకు అధికారియగునా అని వాని హృదయమును శోధించుటకే యనుట.

౯౨. మూ—వేదపురుషుడు ఉపాయాంతరములను విధించుట, దొంగ గొడ్డుకు మెడలో కొయ్యను కట్టి విడుచుటవలె, అహంకారమమకారములచేత వచ్చిన గర్వముపోయి, స్వరూపజ్ఞానము కలిగించుటకే.

౯౩. మూ—సన్యాసి ముందుండినవాని విడుచునటుల యింతకలిగినవాడు వీని విడిచినటులైతే దోషమురాదు.

౯౪. మూ—వీడు వీనిని సాక్షాత్తుగ విడిచినవాఁడు కాఁడు.

---

౯౨. అవతారిక—సర్వేశ్వరుడొకడే హృదయశోధనకై ఉపాయాంతరములను ఉపదేశించినాడు. వేదపురుషుడు యీరీతిగనే ఉపాయాంతరములను తెలిపినందుకు కారణము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా ఆప్తతముడైన వేదపురుషుడు, 'విజ్ఞాయప్రజ్ఞాంకుర్వీత' 'ఓమిత్యాత్మానన్ధ్యాయథ' 'ఆత్మానమేవలోక ముపాసీత' 'ఆత్మావాఅరేద్రష్టవ్యశ్రోతవ్యో మన్తవ్యోనిధిధ్యాసితవ్యః' ఇత్యాదులచేత ఉపాయాంతరములను మోక్షసాధనముగ విధించుట, దొంగగొడ్డు వశమగుటకు గుదికొయ్య కట్టినటుల, అహంకార మమకారవశ్యుడై గర్వించి సంచరించుచుండు వీనికి (జన్మాంతర సహస్రేషు తపోజ్ఞాన సమాధిభిః) అనునటుల క్లేశరూపమైన కర్మానుష్ఠానము యింద్రియజయము మొదలైనవానిచేత మనసు ఉడిగి భగవత్ పారతంత్ర్యమైన స్వరూపజ్ఞానము కలిగించుటకేను అనుట.

---

౯౩. అవతారిక—ఇట్లుల స్వరూపజ్ఞానోదయ హేతువై ఉపాయాంతరములను విడిచినచో దోషములేదా అనుటకు సమాధానము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, చరమాశ్రమములో అన్వితుడైనవాడు పూర్వాశ్రమధర్మములను విడిచినటుల, అన్యోపాయములయొక్క స్వరూపవిరోధిత్వాదులచేత సిద్ధోపాయములో పొందునట్టి యింతటి జ్ఞానపాకము కలిగినవాడు యీ ఉపాయాంతరములను విడిచినను దోషములేదు.

---

౯౪. అవతారిక—ఉపాయాంతరములు ఆకారాంతరముచేత అన్వితముగుటచేత వీనికి స్వరూపత్యాగము లేదని చెప్పుచున్నారు.

౯౫. మూ—కర్మము కైంకర్యములో చేరును. జ్ఞానము స్వరూపప్రకాశములో చేరును. భక్తి ప్రాప్యరుచిలో చేరును. ప్రపత్తి స్వరూపయాథాత్మ్యజ్ఞానములో చేరును.

౯౬. మూ—ఒకఫలమునకు దుర్లభమైన మార్గమును, సులభమైన మార్గమును, ఉపదేశించుటచేత యివిరెండుతప్ప భగవత్ప్రసాదమే ఉపాయముగ అగుచున్నది.

వ్యాఖ్యానము—అనగా, సాధనాంతర పరిత్యాగపూర్వకముగా సిద్ధసాధన సంగ్రహముచేసిన యీ యధికారి కర్మజ్ఞానాదులైన యీ యుపాయాంతరములను స్వరూపేణ విడిచినవాడుకాడు అనుట.

---

౯౫. అవతారిక—ఈవిషయమును వివరించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, స్వవర్ణాశ్రమోచితమై వీడు అనుష్ఠించుచున్న విహిత కర్మము సాధానబుద్ధ్యాకాక ఆనృశంస్యము (దయ)చేత పరార్థముగ అనష్ఠించుటచేత యీశ్వరునికి మిగుల సంతోషమగుటచేత తత్ప్రీతి హేతువుగ చేయునట్టి కైంకర్యములో అంతర్భవించును. స్వరూపజ్ఞాన పూర్వకముగ పరస్వరూపమును సాక్షాత్కరించుటకు యోగ్యమైన సూక్ష్మజ్ఞానము సాధనబుద్ధి పోయినపుడె స్వరూపముయొక్క ప్రకాశములో అంతర్భవించును. (భక్త్యాత్వనన్యయా లభ్యః) అనునటుల భగవత్ప్రాప్తికి సాధనమైన భక్తి, సాధనబుద్ధి పోయినతోడనే, భోజనమునకు క్షుత్తువలె, ప్రాప్యమైన కైంకర్యమునకు పూర్వక్షణములో అనువర్తించుటకు తగినరుచిలో అంతర్భవించును. సిద్ధోపాయ వరణరూపమైన ప్రపత్తి ఏకపదములో చెప్పినటుల సాధనభావము పోయినపుడే అత్యంత పరతంత్రతయా అనన్య శరణముగనుండు స్వరూపముయొక్క యాథాత్మ్యజ్ఞానములో అంతర్భవించును అనుట.

---

౯౬. అవతారిక—భక్తి ప్రపత్తులు రెంటిని విడిచిన యీచేతనునికి సర్వేశ్వరుని యొక్క అనుగ్రహమే ఫలసాధనమని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, భగవత్ప్రాప్తియైన ఒకఫలమునకు,

శ్లో॥ జన్మాంతరసహస్రేషు తపోజ్ఞానసమాధిభిః ।
నరాణాం క్షీణపాపానాం కృష్ణేభక్తి ప్రజాయతే ॥

౯౨. మూ—ఫలమునకు కావలసినది ఆటంకపరచక ఉండుట. యాచించుట.

౯౩. మూ—చక్రవర్తి తిరుమఘునారు పాపముతోడ వచ్చినను చాలును అని చెప్పిరి. ఇతడు పుణ్యమును పోగొట్టుకొని రావలయునని చెప్పిరి.

అనువటుల అనేకజన్మములలో కర్మజ్ఞానాదులైన అంగములచేత సాధించవలసినదియగుటచేత దుర్లభముగనుండు భక్తిమార్గమును (సర్వధర్మాన్ పరిత్యజ్య) అని సకలప్రవృత్తి నివృత్తి పూర్వకమై సకృదనుష్ఠేయమగుటచేత సులభముగనుండు ప్రపత్తిమార్గమును ఉపదేశించుటచేత సాధనగౌరవ లాఘవములలో తాత్పర్యములేక తద్వ్యాజేన ఫలప్రదుడగు సర్వేశ్వరునియొక్క అనుగ్రహమే ప్రధానమగుటచేత భక్తిప్రపత్తులగుయివి రెండు తప్ప భగవంతునియొక్క ప్రసాదము ఉపాయముగ ఆగుచున్నది అనుట.

---

౯౨. అవతారిక—ఫలమునకు చేతనునికి కావలసిన అంశము చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, ఫలసిద్ధికి చేతనునికి కావలసినది స్వయత్నముచేత వాడు చేయు రక్షణమును ఆటంకపరచక ఉండుటయు, అది పురుషార్థము అగుటకు తగిన యాచన అనుట.

---

౯౩. అవతారిక—ఇటులకాక యీ చేతనునివద్ద కొన్ని సుకృతములు ఉండరాదా అనిన అది ఉపాయభూతుడైన సర్వేశ్వరునికి అనిష్టమని చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, (రామో విగ్రహవాన్ ధర్మః) అని చక్రవర్తి తిరుమఘునార్ (యదివారావణ స్స్వయమ్) అని పాపియైన రావణునిసహా పిలుచుకొని రావచ్చును అనుటచేత, పాపము ఫలమునకు హేతువుగ తలంచుటకు తగనందున, పాపముతో వచ్చినను రావచ్చునని చెప్పిరి. (కృష్ణమ్ ధర్మం సనాతనమ్) అను శ్రీకృష్ణభగవాన్ (సర్వధర్మాన్ పరిత్యజ్య) అనుటచేత ఫలమునకు హేతువుగతలంచుటకు తగిన పుణ్యమును పోగొట్టుకొని రావలసినదని చెప్పిరి అనుట.

అందుచేత సహాయాంతర సంసర్గమును సైచనట్టి ఉపాయభూతుడైన సర్వేశ్వరునికి యీ చేతనునివద్ద ఉండు సుకృతము అనిష్టమని తాత్పర్యము.

౯౯. మూ—ఆస్తికుడై యీయర్థములో రుచి విశ్వాసములు గలవాడై ఉజ్జీవించుట, నాస్తికుడై నశించుట, తప్ప మధ్యస్థితి లేదు అని భట్టరుకు ఎంబారు కృపచేసిన వార్త.

౧౦౦. మూ—వ్యవసాయహీనునికి దీనిలో అన్వయము అజీర్తిలో భుజించుట వలె.

౧౦౧. మూ—విష్ణుచిత్తులు (పెరియాళ్వారు) వినిఉందురు అనునటుల అధికారులు నియతులు.

---

౯౯. అవతారిక—ఈ యర్థములో ప్రవేశించినవానికి ఆస్తికుడై ఉజ్జీవించుట, నాస్తికుడై నశించుటతప్ప మధ్యస్థితి లేదు అనుటకు పూర్వాచార్యవచనమును ప్రమాణముగ చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—ఈయర్థములో అన్వితుడైనవాడు భగవత్ ప్రభావముచేత యిది సత్యమని ఆస్తికుడై దీనిలో రుచి, యిదితప్పదు అని విశ్వాసము గలవాడై ఉజ్జీవించుట, శాస్త్రములన్నియు ఒకయెత్తు యిది ఒకయెత్తుగ ఉండునా యని శంకించి నాస్తికుడై దీని అనాదరించి నశించుట తప్ప మధ్యస్థితి లేదని సకలశాస్త్రవిదులైనభట్టరుకు ఆప్తతములైన ఎంబారు కృపచేసినవార్త అనుట.

---

౧౦౦. అవతారిక—దీనిలో వ్యవసాయ హీనునికి అన్వయము వినాశహేతువగు ననుట సదృష్టాంతముగ చెప్పుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, దీనిలో (ఈశ్లోకములో) చెప్పబడిన త్యాగ స్వీకార అంగములకు యోగ్యమైన వ్యవసాయములేనివానికి దీనిలో ఉండు సంబంధము అజీర్ణదశలో చేసిన భోజనము మరణహేతు వగునటుల వినాశ హేతువై పరిణమించు ననుట.

---

౧౦౧. అవతారిక—దీనికి అధికారి నిర్దేశము చేయుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, కరణత్రయముచేత ముముక్షుప్రవర్తకుడై, దానిని క్రియలోను వ్యక్తపరచుచు శ్రీరంగములో వసించియుండువారై అర్జునుని నెపముగ నుంచుకొని నిలిచి కృపచేసిన యథార్థమై, గౌరవముగలదై, సులభము అయిన (మామేకం శరణం వ్రజ) అను మాటలను పెరియాళ్వారు విని తన్నిష్ఠులుగ ఉందురు అనునటుల యీయర్థమునకు అధికారులు దీని విని వినినటులనే ప్రవర్తించువారే అనుట.

౧౦౨. మూ—(వాౖరైయటిపవర్) అనుపాశురము, (అత్తోనాకి) అను పాశురము దీనికి అర్థముగ అనుసంధేయము.

౧౦౨. అవతారిక — దీనికి అర్థముగనుండు యీ అర్థనిష్ఠులైన ఆళ్వారుల దివ్యసూక్తులను చెప్పి యీప్రకరణమును ముగించుచున్నారు.

వ్యాఖ్యానము—అనగా, (౧) మాటల స్వారస్యమును గ్రహించగలవారు ఆక్రమించుకొనియుండు జన్మముతో వ్యాధి ముసలితనము పునర్జన్మము వీని పోగొట్టుకొని గొప్ప దుఃఖమును వేరుతో పోగొట్టి తన తిరువడిమీద చేర్చి వాడుచేయు ఉపకారమును తలచి మంచిజ్ఞానమును పొంది ఆశ్చర్యమైన కల్యాణగుణములుగల ఆసర్వేశ్వరునికి కైంకర్యము చేయుటతప్ప ఇంకొకరికి చేయుదురా అను (మామేకం శరణం వ్రజ) (సర్వపాపేభ్యో మోక్షయిష్యామి) అను మంచి వార్తను తెలిసికొనినవారు యీ ఆత్మను బాగుగ చుట్టుకొనియుండు జన్మముతోను, ఆజన్మము వచ్చినపుడే దాని అనుసరించియుండు వ్యాధిలోను, ఉండినను కొన్నిదినములు గడుపుటకు సాధ్యములేనట్టి పిడుగుపడినటుల వచ్చునట్టి ముసలితనముతోను, అటుల ఉండినను కొంతకాలము జీవించి ఉండుటకు వీలుపడక వీనికి అభిమతమైన మరణము వినాశమును అగు వీని ఉపాయజ్ఞులు మెత్తయినగోడను పడగొట్టినటుల త్రోసిపుచ్చుకొని అవితొలగగా వచ్చుటకు యోగ్యమైన కైవల్యమను మహాదుఃఖమును సవాసనతో పోగొట్టి పాదరేఖవలె తన తిరువడిక్రింద చేరునటులచేసి పునరావృత్తిలేనట్టి వాడు చేయు రక్షను అనుసంధించి వివశితుడై, తమకు ఆశ్రయణీయుడై విరోధినివర్తకుడైన ఆశ్చర్యభూతునికితప్ప యింకొకరికి కైంకర్యము చేయుదురా అని నమ్మాళ్వారు కృపచేసిన (వాౖరైయటిపవర్) అను పాశురమును, (౨) సంసారమువాసన సంపూర్ణముగ లేని ముక్తిప్రదుడైన సర్వేశ్వరుడు సమమై, భిన్నమై ఉండు అనేకములైన జన్మములను పోగొట్టి మనలను దాసభూతులుగ చేసికొనుటకై తండ్రియై, తల్లియై, రక్షకుడై ప్రవేశించి మన హృదయములో ఉన్నారు. దీనమైన మనసా, యెందుకు నీవు దుఃఖసాగరములో పడియున్నావు అను [illegible] సంసారగంధములేనివారై ముక్తిభూమిప్రదులై, ఉండు సర్వేశ్వరుడు [illegible] ఆత్మలు జ్ఞానైకాకారతయా సమముగను దేవాది భేదముచేత భిన్నములగను ఉండు అనేకప్రకారములగు జన్మములను పోగొట్టి నిత్యసంసారులై పోయిన మనలను [illegible] కైంకర్యమును అంగీకరించుటకొరకై హితము [illegible] తల్లియై, కైంకర్యము అంగీకరించుటకు యోగ్యమైన మన స్వామియై యిటుల సర్వవిధ బంధువై మన

యొక్క నీచత్వమును తనయొక్క గౌరవమును చూడక మనయొక్క సర్వభరమును తానే వహించుకొని మనకార్యము చేయుటకొరకు మిగుల హేయమైన మనహృదయములో ప్రవేశించి మనతోడ నీరునీరులో చేరినటుల చేరిపోయిరి. జ్ఞానములేని మనసా! మనయొక్క హితము తెలిసికొనుటకు మనము జ్ఞానము కలిగినందుననా అతడు జ్ఞానిలేనివాడైనందుననా హితముచేయుటకు మనము శక్తికలిగినవారైనందుననా అతడు అశక్తుడుగ ఉండినందుననా కార్యము చేయుటకు మనకు ప్రాప్తి ఉండినందుననా అతడు అప్రాప్తుడుగ ఉండినందుననా తనగౌరవమును చూడక తగ్గులోనిలిచి ఉపకరించునట్టివాడుగ ఉండగా, ఎందుచేత నీవు దుఃఖసాగరములో పడియున్నావు అను తిరుమళిశై ఆళ్వారు కృపచేసిన (అత్తనాకి) అను పాశురమును యీశ్లోకమునకు అర్థముగ అనుసంధేయము.

ఏతావతా ప్రబంధేన—(సర్వధర్మాన్) అను పదముచేత స్వీకారాంగతయా త్యాజ్యమైన ధర్మవిశేషములను, (పరిత్యజ్య) అనుపదముచేత ఆధర్మములయొక్క త్యాగప్రకారమును, (మాం) అను పదముచేత అధర్మత్యాగపూర్వకముగ పొందిన విషయముయొక్క సౌలభ్యాదిగుణయోగమును, (ఏకం) అను పదముచేత అట్టి గుణవిశిష్ట వస్తువుయొక్క సహాయాసహత్వ లక్షణమైన నైరపేక్షమును, (శరణం) అనుపదముచేత నిరపేక్షవస్తువుయొక్క ఉపాయభావమును, (వ్రజ) అను పదముచేత దాని ఉపాయత్వేన స్వీకరించుటయు, (అహం) అను పదముచేత స్వీకృతమైన ఉపాయముయొక్క జ్ఞానశక్త్యాది గుణయోగమును, (త్వా) అనుపదముచేత అట్టి గుణవిశిష్టవస్తువులో న్యస్తభరుడైన అధికారిని, (సర్వపాపేభ్యః) అనుపదముచేత అట్టి అధికారికి విరోధియైన పాపసమూహమును, (మోక్షఇష్యామి) అనుపదముచేత ఆపాపవిమోచనప్రకారమును, (మాశుచః) అనుపదముచేత అట్టి పాపవిమోచనుడైన సర్వేశ్వరుని పొందిన అధికారియొక్క నైర్భర్యమును చెప్పి యీప్రకరణము ముగించబడినది.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

శ్లో॥ అష్టాక్షర మహావిద్యా తాత్పర్య మఖిలం క్రమాత్ ।
సూనునా కృష్ణమిశ్రాణామ్ లోకాచార్యేణ దర్శితమ్ ॥

ముముక్షుప్పడి రహస్యత్రయము చరమశ్లోకప్రకరణము ముగిసినది.

మిగుల మేలయిన సంగీత గ్రంథములు.

గొప్ప విద్వాంసులగు మెసర్సు టి. శింగరాచార్యులు బ్రదర్సుచే వ్రాయబడినవి.

1. స్వరమంజరి=ఇందు స్వరావళి మొదలు గీతములు, స్వరజతులు, తాన రు. అ. పై.
ములు మొదలగు నంశములు గలవు. 0 4 0

2. గాయకపారిజాతము=ఇందు విశేషస్వరావళులు, హెచ్చుస్థాయి వరుస
లు, జంటవరుసలు, 35 అలంకారములు గీతములు తాళపథకమునం దమ
ర్పబడిన 27 వర్ణములు, ఆయా విద్వాంసులచే చెప్పబడిన 80 కృతులు,
రాగమాలికయును గలవు. 1 0 0

3. సంగీతకళానిధి—ఇందు సంగీతశాస్త్రలక్షణాంశములు, మేళకర్తలు, 400
జన్యరాగముల ఆరోహణావరోహణ క్రమములు గల రాగప్రకరణము
రసకౌముది, అభినయదీపిక, దీక్షిత త్యాగరాజ ప్రకృతులచే జెప్పబడిన
143 కృతులు, జావళ్లు, పదములు, ఇత్యాది అంశములు గలవు. 1 4 0

4. గాయకలోచనము=ఇందు స్వరప్రస్తార, రాగప్రస్తార, తాళప్రస్తార
ములు, వేయిరాగములకు లక్షణము, అనేక పెద్దలు రచించిన 330 కృ
తులు ఇంక ననేక గొప్పయంశములు కలదై యున్నది. 5 0 0

5. గాయక సిద్ధాంజనము=i ఇందు గొప్ప సంగీతశాస్త్ర విషయములు, అకా
రాది ఛాయా స్వరములతో గూడిన 100 కృతులును గలవు. 2 0 0

6. గాయకసిద్ధాంజనము=ii ఇందు గాయకవిద్వత్కవి జీవితములు గొప్ప
సంగీతశాస్త్రవిషయములు, రాగసంచారక్రమము, ఛాయాస్వరములతో
గూడిన 110 కృతులును హిందుస్థాని, జావళ్లు, తిల్లానలు గలవు. 3 0 0

7. గానేందుశేఖరము—ఇందు 72 మేళకర్తలకును, ఇందలి జన్యరాగము
లకును దాదాపుగా 350 లక్షణగీతములు, తానములు, ఇంగ్లీషుస్వరము
లు, స్వరప్రస్తార విషయముగలవు. మరియు, 35 త్యాగయ్య కృతులు,
పెద్దలు పాడినపల్లవులు, 20 జావళ్ళు, 2 రాగమాలికలు, 5 తిల్లానలు,
12 క్షేత్రియపదములు స్వరపరచి వ్రాయబడినది. 3 8 0

ఈ ధరలలో వి. పి. కర్చులు చేరలేదు. కేటలాగు ఉచితము.

తచ్చూరు. నరసింహాచార్యులు,

కోపు, వెంకటాచలయ్యరు వీధి ఎద్దురుగుండు తంబుసాయకన్ వీధి,

2-వ నెంబరు, (గానోల్లాసినీశాల, శశిలేఖా ఆఫీసు) మద్రాస్.

THE ARYAN WISDOM SERIES.

ఆర్య నీతిమత బోధ గ్రంథములు.

వాల్మీకిరామాయణము ఆరుకాండలు యెడమవైపు పుటలలో శ్లోకములు, కుడివైపు పుటలలో ఆంధ్రతాత్పర్యముగ ముద్రింపబడినవి కనుక, పారాయణమునకు లేదా, కథను చదువుటకు అనుకూలముగ నుండును.

		రు.							
1.	బాలకాండ	1	3	0	10.	రామకృష్ణ పరమహంస జీవితము, 600 ఉపదేశ వాక్యములు	0	10	0
2.	అయోధ్యాకాండ	2	5	0	11.	వాల్మీకిరత్నములు	1	3	0
3.	అరణ్యకాండ	1	3	0	12.	ఆంధ్రమహాభారతరత్నములు లఘుటీక సహా	0	10	0
4.	కిష్కింధకాండ	1	3	0		శిటో 1-వ భాగము	0	5	0
5.	సుందరకాండ	1	4	0		2-వ భాగము	0	5	0
6.	యుద్ధకాండ	2	5	0		3-వ భాగము	0	5	0
7.	రామానుజ భాష్యము ప్రకారము అర్థముగల భగవద్గీత	0	10	0	13.	సుందరకాండప్రవచనము	0	10	0
8.	విరాటపర్వము	1	4	0	14.	అష్మాయెలుక	0	2	0
9.	సభాపర్వము	1	4	0					

శ్రీమాన్ పండిట్ టి. లక్ష్మణాచార్యులవారి ఉపన్యాస సంగ్రహముగల గ్రంథములు.

1. భగవద్గీత—దీనిలో శ్రీఆచార్యులవారు ద్వైతాద్వైత విశిష్టాద్వైతము రీతిగ తెలిపిన విషయములు విశేషముగ కలవు. 1 8 0

2. పైగ్రంథము అరవప్రతి=శ్లోకములు గ్రంథము, అరవము, తెనుగు, లిపులలో ముద్రింపబడినవి. తాత్పర్యము అరవ అక్షరములు, అరవభాష 1 7 0

3. భాగవతసారము=భాగవతములోని 12 స్కంధముల ముఖ్యసారాంశము 40 ఉపన్యాసములుగ తేట తెనుగులో వ్రాయబడినది. 1 3 0

4. ముకుందమాల=ఈ 40 శ్లోకములకు ప్రతిపదార్థము, తాత్పర్యము, శ్రీ పండితులవారి ఉపన్యాస సంగ్రహము కలవు. 0 8 0

ఈ ధరలలో వి. పి. పి. కర్చులు చేరియున్నవి.

...ల్లి - శేషాచార్యులు.

శశిలేఖా పత్రికాధిపతి,

నెం. 2, తంబుచెట్టివీధి, జార్జిటవున్, మదరాసు.

CENTRAL BUILDING RESEARCH INSTITUTE
ROORKEE

